


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## బ్రాండిక్స్‌ను ఆదుకుంటాం

- అవసరమైన చర్యలకు మంత్రి లోకేష్ హామీ
- కేంద్ర ఆర్థికమంత్రితో చర్చిస్తామని భరోసా
- కీలక అంశాలను మంత్రి లోకేష్ దృష్టికి తెచ్చిన బ్రాండిక్స్ ఇండియా భారతీయ భాగస్వామి దొరస్వామి


5



# ముంచుకొస్తున్న 'మొంథా'!

- తీవ్ర తుపానుగా రూపాంతరం
- నేటి రాత్రి మచిలీపట్నం-కాకినాడ మధ్య తీరం దాటే అవకాశం
- గంటకు 90-110 కి.మీ వేగంతో గాలులు
- ఎనిమిది జిల్లాలకు ఆకస్మిక వరదల ముప్పు
- సీఎం చంద్రబాబు వరుస సమీక్షలు
- యంత్రాంగం మొత్తం అప్రమత్తం
- సహాయ చర్యలకు అత్యవసరంగా రూ.19 కోట్లు విడుదల
- మొత్తంగా 2194, 57 తీరప్రాంత మండలాల్లో 219 సహాయ శిబిరాలు
- పాఠశాలలకు సెలవులు, ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్లనుంచి బయటకు రావొద్దని సూచన

6



## సురక్షిత ఆశ్రయం, సత్వర సాయం!

- ❑ తీరప్రాంత ప్రజల్ని పునరావాస కేంద్రాలకు తరలించండి
- ❑ ప్రతీ కేంద్రానికి ఇన్‌చార్జ్... నాణ్యమైన ఆహారం, మెడికల్ క్యాంపులు
- ❑ తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక చర్యలు
- ❑ వాలంటరీగా వచ్చేవారితోనూ సహాయక చర్యలు చేపట్టండి
- ❑ జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు నిర్దేశం

2



## లాజిస్టిక్స్ అభివృద్ధికి..
## రైలు రవాణా కారిడారే కీలకం

- ◆ నూతన పోర్టులకు రైల్వే కనెక్టివిటీ రావాలి
- ◆ ఐకానిక్ రైల్వే స్టేషన్లుగా విజయవాడ, విశాఖ, తిరుపతి
- ◆ రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ◆ అమరావతి, గన్నవరంలో నూతన రైల్వే కోచింగ్ టెర్మినళ్ల నిర్మాణానికి రైల్వే శాఖ ప్రతిపాదన

3

## అనుక్షణం.. అప్రమత్తం

4


### మొంథా తుపానుపై.. ప్రతీ గంటకూ బులిటెన్, రియల్ టైమ్‌లో అప్డేట్స్

- ఆస్తి-ప్రాణ నష్టం నుంచి రక్షించడమే ప్రభుత్వ లక్ష్యం
- నిరంతర సమాచారానికి శాటిలైట్ ఫోన్లు, మొబైల్ టవర్ల ఏర్పాటు
- పునరావాస కేంద్రాల్లోని వారికి రూ. 3000 నగదు, 25 కేజీల బియ్యం, నిత్యావసరాలు పంపిణీ
- సమీక్షలో అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- తుపానుపై ముఖ్యమంత్రితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని నరేంద్రమోదీ
- రాష్ట్రానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ప్రధాని భరోసా
- పీఎంవోతో సమన్వయ బాధ్యతలు మంత్రి లోకేష్‌కు అప్పగించిన సీఎం

2



## ఆందోళన వద్దు... అలెర్ట్‌గా ఉందాం



- ❑ నేటి నుంచి పెరగనున్న తుపాను ప్రభావం
- ❑ 338 మండలాల్లో అధిక వర్షాలకు అవకాశం
- ❑ రియల్ టైంలో ప్రజలకు సమాచారం
- ❑ రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో పబ్లిక్ అనౌన్స్‌మెంట్ సిస్టం ఏర్పాటు
- ❑ ఆర్టీజీ సెంటర్ నుంచి నేరుగా అలెర్ట్ చేసే అవకాశం
- ❑ మంత్రులు, అధికారులతో రాత్రి వరకు సీఎం చంద్రబాబు సమీక్ష

4

## 24 గంటలూ అందుబాటులో..

- ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో ఉండాలి
- కూటమి పార్టీల శ్రేణులు సహాయచర్యల్లో పాల్గొనాలి
- ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి
- మంత్రి లోకేష్ దిశానిర్దేశం

5

చైతన్యరథం

# మొంథా తుపానుపై..
# ప్రతీ గంటకూ బులిటెన్, రియల్ టైమ్‌లో అప్డేట్స్

- అస్తి-ప్రాణ నష్టం నుంచి రక్షించడమే ప్రభుత్వ లక్ష్యం
- నిరంతర సమాచారానికి శాటిలైట్ ఫోన్లు, మొబైల్ టవర్ల ఏర్పాటు
- పునరావాస కేంద్రాల్లోని వారికి రూ. 3000 నగదు, 25 కేజీల బియ్యం, నిత్యావసరాలు
- సమీక్షలో అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- తుపానుపై ముఖ్యమంత్రితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని మోదీ
- రాష్ట్రానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ప్రధాని భరోసా
- పీఎంవోతో సమన్వయ బాధ్యతలు మంత్రి లోకేష్‌కు అప్పగించిన సీఎం



అమరావతి (చైతన్యరథం): మొంథా తుఫాన్ ప్రభావాన్ని, నెలకొన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజెప్పేలా రియల్ టైమ్‌లో సమాచారం అందించాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఇందుకు సంబంధించి మంగళవారం ఉదయం నుంచి ప్రతీ గంటకూ తుఫాన్ బులిటెన్లు విడుదల చేస్తూ, అప్రమత్తం చేయాలని సూచించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో మొంథా తుఫాన్ కారణంగా నెలకొన్న పరిస్థితులు, చేపట్టాల్సిన సహాయక చర్యలపై అధికారులతో సోమవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఎక్కడా సమాచార పంపిణీ వ్యవస్థకు అంతరాయం కలగకుండా చూసుకోవాలని చెప్పారు. కమ్యూనికేషన్ వ్యవస్థను బలోపేతం చేసుకునేందుకు శాటిలైట్ ఫోన్లు వినియోగించాలని, మొబైల్ టవర్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

తుఫాన్ ప్రభావం ఎక్కువ ఉండే 2,707 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. 110 మండలాల్లోని సచివాలయాల్లో 3,211 జెనరేటర్లను పవర్ బ్యాకప్ కోసం వినియోగించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఎక్కడా కమ్యూనికేషన్ వ్యవస్థకు అవాంతరాలు తలెత్తకూడదన్నారు. తుఫాన్ వల్ల ఎవరూ ప్రమాదాలబారిన పడకూడదని, ఒక్క మరణం సంభవించకూడదనేది ప్రభుత్వ లక్ష్యం కావాలన్నారు. సముద్ర తీరంలోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాల్లో ఒక్కో కుటుంబానికి రూ.3,000 చొప్పున నగదు, అలాగే 25 కేజీల బియ్యంతో సహా నిత్యావసరాల అందించాలన్నారు. కరువును ఎదుర్కొనేందుకు ఎలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామో, తుఫాన్లను ఎదుర్కొనేందుకూ పక్కా ప్రణాళికలు రూపొందించి అమలు జరపాలని సీఎం చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రధానికి వివరించగా, కేంద్రం నుంచి సహాయ సహకారాలు అందిస్తామని ప్రధాని భరోసా ఇచ్చారని తెలిపారు. ప్రధాని కార్యాలయంతో సమన్వయం చేసుకునే బాధ్యతను మంత్రి లోకేష్‌కు ముఖ్యమంత్రి అప్పగించారు.

### కృష్ణా జిల్లాలో అతిభారీ వర్షాలకు అవకాశం

కాకినాడకు 500 కి.మీ. దూరంలో ఉన్న మొంథా తుపాను...16 కి.మీ వేగంతో తీరానికి చేరువ అవుతోందని... దీని ప్రభావంతో ఇప్పటికే ఉత్తర, దక్షిణ కోస్తాలో వర్షాలు కురుస్తున్నాయని... మంగళవారం కృష్ణా జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. విద్యాసంస్థలకు ఇప్పటికే సెలవులు ప్రకటించామని తెలిపారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులందరినీ వెనక్కి రప్పించినట్టు వెల్లడించారు. గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు పడొచ్చని తెలిపారు. మంగళవారం రాత్రికి తుపాను తీరానికి చేరే అవకాశం ఉందన్నారు. ఎక్కవ వర్షపాతం కురిసే ప్రాంతాలను గుర్తించి జిల్లా అధికారులు ముందస్తు రక్షణ చర్యలు తీసుకునేలా చూడాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ దళాలు అందుబాటులో ఉండాలని, ఫైర్ సర్వీసెస్ కూడా అలెర్ట్‌గా ఉండాలని చెప్పారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ టీమ్, రహదారులు-భవనాల శాఖ, విద్యుత్ శాఖ పూర్తి అప్రమత్తతో వ్యహరించాలన్నారు. రహదారులు కోతకు గురైనా, విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడినా వెంటనే పునరుద్ధరించేలా మెటీరియల్, మిషనరీ సిద్ధం చేయాలని, కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. తుపాను అనంతరం అంటువ్యాధులు సోకకుండా పారిశుధ్యంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. తుపాను సమయంలో గర్భిణులు, బాలింతలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా 108, 104 వాహనాలను అందుబాటులో ఉంచి వైద్య సౌకర్యాలు కొనసాగేలా చూడాలన్నారు. యాంటీ స్నేక్ వెనోమ్, యాంటి ర్యాబిస్ వ్యాక్సిన్లు కూడా అన్ని పీహెచ్‌సీల్లో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలన్నారు. మరోవైపు పంటనష్టం సంభవించకుండా టార్పాలిన్లు విరివిగా అందుబాటులో ఉంచాలని, పశుసంపద నష్టపోకుండా చూడాలని ముఖ్యమంత్రి చెప్పారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో 851 జేసీబీలు, 757 పవర్ సాలు సిద్ధం చేశామని అధికారులు చెప్పగా, ఏ ప్రాంతంలో అందుబాటులో ఉంచారనేది మ్యాపింగ్ చేయాలని... తుపాను అనంతరం వీటన్నింటి వినియోగంపైనా ఆడిటింగ్ చేస్తామని సీఎం చెప్పారు. వరద నీరు వెళ్లేందుకు వీలుగా డ్రెయిన్లలో అడ్డంకులు లేకుండా పటిష్టం చేయాలని నిర్దేశించారు.

### విధుల్లో అలసత్వం వహించే వారిపై చర్యలు

తుపాను తీరం దాటే సమయంలో ఆస్తి, ప్రాణ నష్టం జరిగేందుకు అవకాశం ఉంటుంది. ఆ సమయంలో ప్రజలు ఎవరూ బయటకు రాకుండా అలర్ట్ చేయాలి. ఎప్పటికప్పుడు సందేశాలు పంపించి అవగాహన పెంచాలి. తిత్లీ, హరికేన్, హుద్‌హుద్ తుపాన్ల సమయంలో సమర్థంగా వ్యవహరించిన అనుభవాన్ని ఇందుకు వినియోగించాలి. రిజర్వాయర్లు, ట్యాంకులు ఎలా నిర్వహించాలనే దానిపై జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయండి. రియల్ టైమ్‌లో నీటి ప్రవాహాలను పర్యవేక్షించాలి. బలమైన గాలులకు కూలిపోయే అవకాశం ఉన్న చెట్ల కొమ్మలను ముందుగానే తొలిగించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే తుపాను రక్షణ విధుల్లో అలసత్వం వహించే వారిపై చర్యలు తప్పవని ముఖ్యమంత్రి హెచ్చరించారు. సమీక్షలో మంత్రులు లోకేష్, అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, వివిధ శాఖలకు చెందిన ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సురక్షిత ఆశ్రయం, సత్వర సాయం!

- తీరప్రాంత ప్రజల్ని పునరావాస కేంద్రాలకు తరలించండి
- ప్రతీ కేంద్రానికి ఇన్‌ఛార్జ్... నాణ్యమైన ఆహారం, మెడికల్ క్యాంపులు
- తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక చర్యలు
- వాలంటరీగా వచ్చేవారితోనూ సహాయక చర్యలు చేపట్టండి
- జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు నిర్దేశం



అమరావతి (చైతన్యరథం): మొంథా తుపాను ముప్పు ఉన్న తీరప్రాంత ప్రజలను తక్షణం పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మంగళవారం నుంచి తుపాను ప్రభావం తీవ్రంగా ఉండనున్నందున ప్రజలను అప్రమత్తం చేయాలని చెప్పారు. పునరావాస కేంద్రాల్లో నాణ్యమైన ఆహారాన్ని అందించడంతో పాటు, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. పునరావాస కేంద్రాలకు ప్రత్యేకంగా ఇన్‌ఛార్జ్‌లను నియమించాలని ఆదేశించారు. సోమవారం ఉదయం సచివాలయంలోని ఆర్టీజీఎస్ నుంచి మొంథా తుపానుపై అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి, మధ్యాహ్నం నుంచి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులతో టెలీకాన్ఫరెన్స్ చేపట్టారు. తాగునీటి సమస్య తలెత్తకుండా, ఎక్కడా కలుషితం కాకుండా చూసుకోవాలని చెప్పిన సీఎం అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. తుపాను ప్రభావిత జిల్లాల్లో విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించాలని స్పష్టం చేశారు. ఎక్కడా ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించకుండా అధికారులు బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు నిర్దేశించారు. జిల్లాల్లో తుపాను రక్షణ చర్యలను పర్యవేక్షించాల్సిన బాధ్యత కలెక్టర్లదేనని, వాలంటరీగా వచ్చేవారిని కూడా తుపాను సహాయక కార్యక్రమాలకు వినియోగించుకోవాలని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగమంతా నిబద్ధతతో పనిచేసి మొంథా తుపానును సమర్థవంతంగా ఎదుర్కోవాలని సీఎం స్పష్టం చేశారు.

### కొండచరియలు జారిపడకుండా జాగ్రత్తలు

మానవ ప్రయత్నంలో ఎటువంటి అలసత్వం కనిపించకూడదని చెప్పిన ముఖ్యమంత్రి... వివిధ జిల్లాల కలెక్టర్లతో అక్కడ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. నెల్లూరు జిల్లాలో ఆదివారం రాత్రి నుంచి వర్షాలు కురుస్తున్నాయని... అన్ని రక్షణ చర్యలు తీసుకున్నామని సీఎంకు ఆ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా వివరించారు. ఆర్టీజీఎస్ నుంచి సమాచారం ఎప్పటికప్పుడు అందుతుందని... ఎక్కడా చెరువులు, కాలువ గట్లు తెగకుండా చూసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. భారీ వర్షాలతో నీరు ఎక్కడా నిలిచిపోకుండా డ్రైనేజీ వ్యవస్థను పర్యవేక్షించాలన్నారు. తుపాను సమయంలో ప్రజలు ఎవరూ బయటకు రాకుండా చూసుకోవాలని చెప్పారు. విజయవాడ, మంగళగిరి,విశాఖవంటి కొండ ప్రాంతాల్లో కొండచరియలు జారిపడి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలుచేపట్టాలని నిర్దేశించారు. మొంథా తుపాను కార్యాచరణ భవిష్యత్‌లో వచ్చే తుపాన్లను ఎదుర్కొనేందుకు ఒక మోడల్ కావాలని చెప్పారు.

# లాజిస్టిక్స్ అభివృద్ధికి..
# రైలు రవాణా కారిడారే కీలకం

- నూతన పోర్టులకు రైల్వే కనెక్టివిటీ రావాలి
- ఐకానిక్ రైల్వే స్టేషన్లుగా విజయవాడ, విశాఖ, తిరుపతి
- రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- అమరావతి, గన్నవరంలో నూతన రైల్వే కోచింగ్ టెర్మినళ్ల నిర్మాణానికి రైల్వే శాఖ ప్రతిపాదన



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో నూతనంగా నిర్మించే పోర్టులను కూడా అనుసంధానించేలా రైల్వే కనెక్టివిటీ వచ్చేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మూలపేట, విశాఖ, కాకినాడ, రామాయపట్నం, తదితర పోర్టులకు కనెక్టివిటీని పెంచేలా లైన్లు వేయాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఏపీలో లాజిస్టిక్స్ రంగాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేసేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని, ఏపీలోని వివిధ ప్రాంతాల నుంచి ఉత్పత్తుల రవాణా కోసం రైల్వే సహకారం అవసరమని సీఎం అన్నారు. ఉత్పత్తుల రవాణా కోసం కేంద్రంతో కలిసి ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ పార్క్‌ను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. నడికుడి-శ్రీకాళహస్తి, గుంటూరు-గుంతకల్, గుణదల-ముస్తాబాద్ బైపాస్, రేణిగుంట, రాయదుర్గ్-తుముకూరు మధ్య రైల్వేలైన్ ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షలో చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రంలో చేపట్టిన రూ.33,630 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిపై అధికారులతో సీఎం సమీక్షించారు. హైదరాబాద్-బెంగళూరు, అమరావతి మీదుగా హైదరాబాద్-చెన్నై మార్గాల్లో హైస్పీడ్ ఎలివేటెడ్ రైల్వే కారిడార్‌కు సంబంధించిన ప్రతిపాదనలపై సీఎం చర్చించారు. అమరావతిలో నిర్మించనున్న అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానించేలా బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు రావాలని ముఖ్యమంత్రి సూచించారు. తిరుపతిని కలుపుతూ చెన్నై-బెంగళూరు హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్ ఉండేలా చూడాలన్నారు. మరోవైపు ఖరగ్‌పూర్ నుంచి చెన్నై వరకూ డెడికేటెడ్ రైలు రవాణా కారిడార్ పైనా సమీక్షలో సీఎం దిశానిర్దేశం చేశారు. 1564 కిలోమీటర్ల కొత్త మార్గాలకు సంబంధించిన పనులపై కూడా సీఎం ఈ సమీక్షలో చర్చించారు. ఏపీని లాజిస్టిక్స్ కారిడార్‌గా మార్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ప్రస్తుతం ఉత్తర-దక్షిణ భారత్‌ల మధ్య కనెక్టివిటీ దిశగా పనులు జరిగాయని.. ఇక తూర్పు నుంచి పశ్చిమ రాష్ట్రాలను అనుసంధానించే ప్రాజెక్టులు కూడా చేపట్టాల్సి ఉందని రైల్వే అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. నడికుడి-శ్రీకాళహస్తి మార్గంలో తదుపరి పనులు చేపట్టేందుకు అవసరమైన రూ.27 కోట్ల నిధుల్ని తక్షణం విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. కోటిపల్లి -నర్సాపూర్ మార్గంలో కాకినాడ- కోటిపల్లి- అమలాపురం మార్గంలో రైలు సర్వీసు నడపాలని సూచించారు. అమరావతి, గన్నవరంలో నూతన రైల్వే కోచింగ్ టెర్మినళ్ల నిర్మాణానికి భూమి కేటాయించాలని రైల్వే శాఖ చేసిన ప్రతిపాదనకు సీఎం అంగీకారం తెలిపారు. వీటితో పాటు విజయవాడ, గుంటూరు నగరాల్లోనూ రైల్వే కోచింగ్ టెర్మినళ్లను విస్తరిస్తున్నట్టు అధికారులు వివరించారు. గుంటూరు- గుంతకల్ డబ్లింగ్ పనులు వేగంగా చేపట్టాలని... కాజీపేట-విజయవాడ మధ్య మూడో లైన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

## రాష్ట్రంలో ఐకానిక్ రైల్వే స్టేషన్లు

రాష్ట్రంలోని విజయవాడ, విశాఖ, తిరుపతిలను ఐకానిక్ రైల్వే స్టేషన్లుగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నూతనంగా నిర్మించనున్న అమరావతి రైల్వే స్టేషన్‌ను కూడా వినూత్నంగా నిర్మాణం చేపట్టాలన్నారు. విజయవాడ రైల్వే స్టేషన్ రీ-డెవలప్మెంట్ పనులు వేగంగా చేపట్టాలని, తిరుపతి రైల్వే స్టేషన్ నుంచి ప్రయాణికుల సౌలభ్యం కోసం స్కైవాక్ నిర్మించాలని సీఎం సూచించారు. విశాఖలో జ్ఞానాపురం వైపు అభివృద్ధి చేస్తే ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉంటాయని సీఎం అన్నారు. ప్రస్తుతం మూడు స్టేషన్లతో పాటు నెల్లూరు, రాజమహేంద్రవరం స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నట్టు ముఖ్యమంత్రికి రైల్వే అధికారులు తెలియచేశారు. రాష్ట్రవ్యాప్తంగా 73 స్టేషన్లను అమృత్ స్టేషన్ల కింద ఆధునీకరిస్తున్నామని వివరించారు. 373 చోట్ల రైల్వే ఓవర్, అండర్ బ్రిడ్జిల నిర్మాణానికి కూడా ప్రతిపాదించామని వెల్లడించారు. ఈ డిసెంబరు నాటికి రైల్వే స్టేషన్ల రూపు రేఖలు మారేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. కొత్తవలస- కిరండోల్, కొత్తవలస -విజయనగరం, దువ్వాడ, సింహాచలం మార్గాల్లో అభివృద్ధి పనులు, కొత్త మార్గాలకు సంబంధించిన సమస్యల్ని పరిష్కరించాలని సీఎం పేర్కొన్నారు. విశాఖలో దక్షిణ కోస్తా రైల్వే జోన్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి కావాలని సీఎం ఆదేశించారు. గోదావరి పుష్కరాల కంటే ముందే రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్లో ప్రతిపాదించిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలన్నారు. రూ.271 కోట్లతో స్టేషన్ అప్‌గ్రేడేషన్ పనులు చేస్తున్నట్టు రైల్వే అధికారులు వివరించారు. పుష్కరాల నాటికి వివిధ ప్రాంతాల నుంచి 1012 ప్రత్యేక రైళ్లు నడిపేలా చర్యలు తీసుకుంటామని సీఎంకు తెలిపారు. ఈ సమీక్షకు రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన శాఖల మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ శ్రీవాస్తవ, తూర్పు కోస్తా రైల్వే జీఎం ఇతర రైల్వే అధికారులు హాజరయ్యారు.



పల్నాడు జిల్లా వెల్దుర్తిలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కుమారుడు గౌతమ్ రెడ్డి వివాహ రిసెప్షన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం హాజరయ్యారు. నూతన వధూవరులు గౌతమ్ రెడ్డి, తేజశ్విని రెడ్డిలను సీఎం చంద్రబాబు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# మీ ప్రశంసలు అమూల్యం

- నీతి ఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్‌కు మంత్రి లోకేష్ ధన్యవాదాలు
- రాష్ట్రం కృషి, కేంద్ర సహకారం వల్లే.. విశాఖకు గూగుల్

అమరావతి (చైతన్యరథం): విశాఖకు గూగుల్ రాకపై నీతిఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్ అభినందనలపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఈ మేరకు ఎక్స్‌లో చేసిన పోస్ట్‌లో అమితాబ్ కాంత్‌కు మంత్రి లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. ఆయన ప్రశంసలు తమకు ఎంతో అమూల్యమన్నారు. గూగుల్ డేటా సెంటర్ వంటి మహత్తర ప్రాజెక్టులు ఏకపక్ష కృషితో సాధ్యం కాలేదు. రాష్ట్ర ప్రభుత్వ బృందం కృషి, కేంద్ర సహకారం వల్లే ఈ మెగా ప్రాజెక్ట్ వాస్తవరూపం దాల్చుతోంది. ఏపీలో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు సాగుతున్నాయి. దూరదృష్టి గల సీఎం చంద్రబాబు నాయకత్వం.. ధైర్యవంతమైన ఆలోచనలను బిలియన్ డాలర్ల వాస్తవాలుగా మారుస్తోందని మంత్రి లోకేష్ ఉద్ఘాటించారు.

అంతకుముందు ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబుపై నీతి ఆయోగ్ అమితాబ్ కాంత్ ప్రశంసల జల్లు కురిపించారు. విశాఖపట్నంలో భారతదేశంలోనే అతిపెద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డేటా సెంటర్ హబ్‌ను ఏర్పాటు చేసేందుకు గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడిని ప్రకటించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. గ్లోబల్ దిగ్గజాలను ఆకర్షించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అద్భుతమైన సామర్థ్యాన్ని ప్రదర్శించారు.

వైజాగ్‌లో గూగుల్ భారీ పెట్టుబడి ఈ విషయాన్ని నిరూపించిందని అమితాబ్ కాంత్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును కాంత్ ఒక 'న్యూ వేవ్'గా అభివర్ణించారు. ఈ పెట్టుబడి.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంస్థలకు అపారమైన కంప్యూటింగ్ శక్తిని, స్టోరేజ్ సామర్థ్యాన్ని అందించే గ్లోబల్ హైపర్ స్కేలర్లను, డేటా సెంటర్లను ఆకర్షించే కొత్త శకానికి ఆరంభం కానుందన్నారు. భారతదేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ భవిష్యత్తు.. అత్యాధునిక సాంకేతికతలు, హై-పెర్ఫార్మింగ్ కంప్యూటింగ్ (సీపీయూలు, జీపీయూలు), హార్డ్‌వేర్, నెట్‌వర్కింగ్ కనెక్టివిటీ వంటి వాటిని ఆకర్షించే సామర్థ్యంపైనే ఆధారపడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ దిశగా ఆంధ్రప్రదేశ్ ముందడుగు వేయడాన్ని ఆయన కొనియాడారు.

చివరిగా, ఐటీ మంత్రి నారా లోకేష్‌ను ఉద్దేశించి "బ్రిలియంట్ వర్క్! అద్భుతమైన కృషి" అంటూ అమితాబ్ కాంత్ అభినందించారు. గూగుల్ ఏఐ హబ్ పెట్టుబడితో విశాఖపట్నం ప్రపంచ టెక్ హబ్‌గా మారడానికి గట్టి పునాది పడినట్లయింది.

చైతన్యరథం



# ఆందోళన వద్దు... అప్రమత్తంగా ఉందాం

- నేటి నుంచి పెరగనున్న తుపాను ప్రభావం
- 338 మండలాల్లో అధిక వర్షాలకు అవకాశం
- రియల్ టైంలో ప్రజలకు సమాచారం
- రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో పబ్లిక్ అనౌన్సెమెంట్ సిస్టం ఏర్పాటు
- ఆర్టీజీ సెంటర్ నుంచి నేరుగా అలెర్ట్ చేసే అవకాశం
- మంత్రులు, అధికారులతో రాత్రి వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

అమరావతి (చైతన్యరథం): మొంథా తుపాను ప్రభావం రాష్ట్రంపై మంగళవారం నుంచి అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. 338 మండలాలు, 3778 గ్రామాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అయితే మొంథా తుపానుపై ఆందోళన వద్దని...అప్రమత్తంగా ఉందామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సోమవారం రాత్రి 10 గంటలకు మరోసారి తుపాను ప్రభావంపై అధికారులతో ఆర్టీజీ సెంటర్ లో సీఎం సమీక్ష చేశారు. మంత్రులు అనిత, నారా లోకేష్‌తో పాటు... రియల్ టైం గవర్నెన్స్ అధికారులు, వాతావరణ శాఖ అధికారులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. మంగళవారం నుంచి తుపాను తీవ్రత పెరగనున్న నేపథ్యంలో రియల్ టైంలో ప్రజలకు సమాచారం అందించాలని సీఎం సూచించారు.

అలాగే ప్రభుత్వ సన్నాహాలు, సేవలపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకుంటూ పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఇప్పటి వరకు తుపాను సన్నద్ధతపై ఐవిఆర్ఎస్ విధానంలో సేకరించిన సమాచారంపైనా సీఎం సమీక్ష చేశారు. అధికారులు ఎన్ని రివ్యూలు నిర్వహించారు అనేది కాదు...క్షేత్రస్థాయిలో ఎంత మేర ప్రభావం చూపిందనేది ముఖ్యమని...దీనికి పబ్లిక్ పర్సెప్షన్‌ను ప్రాతిపదికగా తీసుకోవాలని సీఎం అన్నారు. తుపానుపై ప్రభుత్వ సన్నద్ధత ఎలా ఉందనే అంశంపై సేకరించిన ప్రజాభిప్రాయంలో 83 శాతం సంతృప్తి వ్యక్తం చేశారని అధికారులు వివరించారు. అదే విధంగా తుపానుకు సంబంధించిన జాగ్రత్తలపై మీ మీ.. ప్రాంతాల్లో సమావేశాలు జరిగాయా అని అంశంపై 70 శాతం మంది అవును అని చెప్పారని తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న ముందు జాగ్రత్తలపై 74 శాతం మంది సంతృప్తిగా ఉన్నారని పబ్లిక్ పర్సెప్షన్ నివేదికలు చెపుతున్నాయని అధికారులు తెలిపారు. దీనిపై సీఎం స్పందిస్తూ ఇదే విధానాన్ని కొనసాగించాలని...ప్రజలకు సమాచారం ఇవ్వడంతో పాటు...వారి అవసరాలు, ఇబ్బందులు కూడా రియల్ టైంలో తెలుసుకుని అందుకు అనుగుణంగా ప్రణాళికతో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజలను అప్రమత్తం చేసే క్రమంలో రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో పబ్లిక్ అనౌన్సెమెంట్ సిస్టం ఏర్పాటు చేసినట్లు ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ తెలిపారు. రాష్ట్రంలో 26 జిల్లాల్లో మొట్టమొదటి సారిగా ఈ పబ్లిక్ అడ్రస్ సిస్టంను ఏర్పాటు చేశామని.....రాష్ట్ర స్థాయిలో ఉన్న సమాచారం ఆధారంగా ఆర్టిజీ సెంటర్ నుంచి నేరుగా ఆయా ప్రాంతాల వారిని మైక్‌ల ద్వారా అప్రమత్తం చేసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. 28వ తేదీ రాత్రి  నుంచి 29వ తేదీ ఉదయం లోపు తుపాను తీరం దాటుతుందని తాజా అంచనాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. ముప్పు తప్పే వరకూ ప్రతీ శాఖ, ప్రతీ విభాగం పూర్తి సన్నద్ధంగా ఉండాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.. కుంభవృష్టి కురిసే ప్రాంతాలు, ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే ప్రాంతాల్లో కచ్చితమైన సమాచారాన్ని ప్రజలకు వివిధ రూపాల్లో అందించాలని సూచించారు.



చైతన్యరథం

# 24 గంటలూ అందుబాటులో..

- ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో ఉండాలి
- కూటమి పార్టీల శ్రేణులు సహాయచర్యల్లో పాల్గొనాలి
- ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి
- మంత్రి లోకేష్ దిశానిర్దేశం




అమరావతి: మొంథా తుపాను దృష్ట్యా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. ఎలాంటి పరిస్థితి ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి.. ప్రజలకు ఇబ్బంది రాకుండా చూడాలన్నారు. 'మొంథా' తుపాను కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉన్నందున కాకినాడ ప్రజాప్రతినిధులు, అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. కూటమి పార్టీల కేడర్ కూడా అవసరం మేరకు సహాయక చర్యల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. తీర ప్రాంతాలు, లంకగ్రామాల ప్రజల కోసం సహాయశిబిరాలు ఏర్పాటు చేయాలని, ఆహారం, నీరు సిద్ధంగా ఉంచాలని సూచించారు. అంటువ్యాధులు సోకకుండా ఆరోగ్యశాఖ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టాలని, అత్యవసర సేవలకు అంబులెన్సు, ఔషధాలు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా జాగ్రత్త పడాలని, కమ్యూనికేషన్ సమస్య రాకుండా సెల్ ఫోన్ ఆపరేటర్లు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. చెరువుగట్లు తెగే ప్రమాదం ఉన్నందున ఇసుక బస్తాలను ముందే సిద్ధం చేసుకోవాలని సూచించారు. పంటపొలాల్లో నీరు నిలిచిపోయే అవకాశం ఉన్నందున ఆయిల్ మోటార్లు సిద్ధంగా ఉంచుకోవాలి. మొంథా తుపాను పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. తుపాను బాధితులకు ఎటువంటి సాయం అవసరమైనా వెంటనే స్పందించేందుకు యంత్రాంగం 24 గంటలూ సిద్ధంగా ఉంటుందని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## బ్రాండిక్స్‌ను ఆదుకుంటాం

- అవసరమైన చర్యలకు మంత్రి లోకేష్ హామీ
- కేంద్ర ఆర్థికమంత్రితో చర్చిస్తామని భరోసా
- కీలక అంశాలను మంత్రి లోకేష్ దృష్టికి తెచ్చిన బ్రాండిక్స్ ఇండియా భారతీయ భాగస్వామి దొరస్వామి



అమరావతి (చైతన్యరథం): అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన అదనపు టారిఫ్‌ల కారణంగా తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్న బ్రాండిక్స్ ఇండియా సంస్థను ఆదుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, పరిస్థితిని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో చర్చించి ఉపశమన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. బ్రాండిక్స్ ఇండియా డైరెక్టర్, భారతీయ భాగస్వామి పీసీ దొరస్వామి మంత్రి నారా లోకేష్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడంతో పాటు ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను కూలంకషంగా వివరించారు. దేశవ్యాప్తంగా దుస్తుల తయారీ రంగం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటోందని, ముఖ్యంగా రాష్ట్రానికి తలమానికంగా ఉన్న అతి పెద్ద వస్త్ర తయారీ పరిశ్రమ బ్రాండిక్స్ ఇండియా సంస్థను ఈ టారిఫ్‌లు తీవ్రంగా దెబ్బతీశాయని తెలిపారు. ఎస్ఈజెడ్ పరిధిలోని బ్రాండిక్స్ 80 శాతం అమెరికా ఎగుమతులపైనే ఆధారపడి వున్నదని, వర్క్ ఆర్డర్లు లేకపోవడం మూలంగా ఇప్పటికే కొన్ని సందర్భాల్లో ఉద్యోగులకు సెలవులు ప్రకటిస్తున్న విషయంపై విచారం వ్యక్తం చేస్తూ వారి ఉద్యోగ భద్రతకు ఎటువంటి డోకా ఉండదని భరోసా ఇచ్చారు. బ్రాండిక్స్ ఇండియా సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తలమానికమైన పరిశ్రమ మాత్రమే కాకుండా సామాజిక పరంగా కూడా ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తున్నదన్నారు. ఇప్పటికే లక్ష మంది వరకూ ఉపాధి అవకాశాలు కల్పించి, ప్రస్తుతం 20 వేల మందికి పైగా గ్రామీణ యువతకు, ముఖ్యంగా మహిళలకు ఉద్యోగాల కల్పనలో, గ్రామీణ ఆర్థికాభివృద్ధిలో విశేష ఫలితాలు సాధిస్తున్నదని పేర్కొన్నారు. 50 శాతం వరకు టారిఫ్‌లు విధించటం వల్ల సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. అమెరికా మార్కెట్‌లో పోటీ పడటం దాదాపు అసాధ్యమైందని, దీని ప్రభావం ఉద్యోగులపై పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకువెళ్లిన అంశాలను ప్రస్తావించారు. ప్రభుత్వం తరపున మూడు అంశాల్లో బ్రాండిక్స్ ఇండియా సంస్థకు సహకారం కావాలని మంత్రి లోకేష్ దృష్టికి దొరస్వామి తీసుకువచ్చారు. సంస్థ దిగుమతి చేసిన ముడి పదార్థాలపై మాత్రమే సుంకం విధిస్తూ, ఎస్ఈజెడ్‌ల నుండి దేశీయ విక్రయాలను గరిష్ఠంగా 49% వరకు అనుమతించాలని కోరారు. ఎస్ఈజెడ్ యూనిట్లకు =శీజుబూ ప్రయోజనాలను 5% రేటుతో మళ్లీ అమలు చేయాలని సూచించారు. ఎస్ఈజెడ్ యూనిట్లు దేశీయ మార్కెట్ తయారీదారులకు సబ్‌కాంట్రాక్టింగ్ చేయడానికి అనుమతించాలని, తద్వారా భారత మార్కెట్‌లో ఎస్ఈజెడ్‌ల సమగ్ర అనుసంధానం సులభతరం అవుతుందని వివరించారు.

దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ సంస్థను, ఉద్యోగులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. బ్రాండిక్స్ సంస్థలో ఉపాధి అవకాశాలకు ఎటువంటి నష్టం కలుగకుండా అత్యవసరంగా తీసుకోవాల్సిన చర్యల విషయమై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో చర్చిస్తామని తెలిపారు.

## మొంథాపై అప్రమత్తం




- అధికారులు అందుబాటులో ఉండాలి
- ప్రజలు జాగ్రత్తలు పాటించాలి
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లరాదు, పడవలు, వలలు సురక్షితంగా ఉంచుకోవాలి
- పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక (చైతన్యరథం): మొంథా తుపాను ముప్పు దృష్ట్యా విశాఖ నగరం గాజువాక పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికలను గమనించి జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా తీరప్రాంత ప్రజలు సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

### ఎప్పటికప్పుడు సమీక్షలు

గాజువాక టీడీపీ కార్యాలయం నుంచే తుఫాన్ పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తూ, రెవెన్యూ, పోలీస్, ఎలక్ట్రిసిటీ, పంచాయతీరాజ్, మున్సిపల్, మెడికల్, పశుసంవర్ధక, సివిల్ సప్లైస్ శాఖల అధికారులతో పల్లా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ప్రతి శాఖ సమన్వయంతో 24 గంటలూ పర్యవేక్షణ కొనసాగించాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. రోడ్లపై చెట్లు కూలినా, విద్యుత్ లైన్లు దెబ్బతిన్నా తక్షణమే తొలగించే చర్యలు తీసుకోవాలని సూచించారు. పునరావాస శిబిరాలు, తుఫాన్ కేంద్రాల వివరాలను ప్రజలకు నిరంతరం అందజేయాలని, వాట్సాప్ గ్రూపులు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ ద్వారా సమాచారం చేరవేయాలని సూచించారు. వైద్య సిబ్బంది, మొబైల్ మెడికల్ టీమ్స్, జంతు వైద్య సేవలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. తాగునీరు సరఫరా, విద్యుత్ పునరుద్ధరణ, ఆహార సరఫరా వంటి అంశాల్లో ఏ విఘాతం రాకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు.

### మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లరాదు

తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉండే గంగవరం, యారాడ, దిబ్బపాలెం, మెల్లివాని పాలెం, నెల్లిముక్కు, దయాల్ నగర్ వంటి తీరప్రాంతాల్లో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకూడదని, పడవలు, వలలు సురక్షితంగా ఉంచుకోవాలన్నారు. సముద్ర తీర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని సూచించారు.

### టీడీపీ నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉండాలి

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో నిరంతరం అందుబాటులో ఉండి, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.


### హెల్ప్‌లైన్ నంబర్లు విడుదల

అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు తక్షణం సహాయం పొందేందుకు గాజువాక పరిధిలో హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు చేశారు. సీఆర్పీలుగా జడ్పీహెచ్ఎస్ గాజువాకలో ఆర్. రాధా కుమారి (9491790268), జడ్పీహెచ్ఎస్ మిందిలో జి. సిరిషా (9704591193), జడ్పీహెచ్ఎస్ అగనంపూడిలో జి.దేవరాజు (9502588960), జడ్పీహెచ్ఎస్ కణితిలో కె.సుశ్మిత (7093744086) అందుబాటులో ఉన్నారు. అదనంగా ఎంఈఓలుగా ఎం. సునీత (9494187123), బి. విశ్వనాథం (9492393782) సంప్రదించవచ్చు. అత్యవసర పరిస్థితుల్లోపై అధికారులను తక్షణం సంప్రదించాలని, ప్రతి పాఠశాలలో కనీసం ఒక హెచ్ఎం లేదా సిబ్బంది తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, అలాగే క్లస్టర్ హెచ్ఎంలు కూడా 24 గంటలపాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

చైతన్యరథం

# ముంచుకొస్తున్న 'మొంథా'!

- తీవ్ర తుపానుగా రూపాంతరం
- నేటి రాత్రి మచిలీపట్నం - కాకినాడ మధ్య తీరం దాటే అవకాశం
- గంటకు 90-110 కి.మీ వేగంతో గాలులు
- ఎనిమిది జిల్లాలకు ఆకస్మిక వరదల ముప్పు
- సీఎం చంద్రబాబు వరుస సమీక్షలు
- యంత్రాంగం మొత్తం అప్రమత్తం
- సహాయ చర్యలకు అత్యవసరంగా రూ.19 కోట్లు విడుదల
- మొత్తంగా 2194, 57 తీరప్రాంత మండలాల్లో 219 సహాయ శిబిరాలు



అమరావతి (చైతన్యరథం): తీరం దిశగా దూసుకువస్తోన్న 'మొంథా' తుపాను వణికిస్తోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం బలపడి మొంథా తుపానుగా మారినట్లు వాతావరణ శాఖ సోమవారం తెలిపింది. ఇది తీవ్ర తుపానుగా బలపడి మంగళవారం రాత్రి మచిలీపట్నం-కాకినాడ మధ్య తీరం దాటే అవకాశం ఉంది. మొంథా తుపాను నేపథ్యంలో రాష్ట్ర యంత్రాంగం మొత్తం అప్రమత్తమయింది. ఆస్తి నష్టాన్ని తగ్గించేందుకు, ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోంది. సీఎం చంద్రబాబు వరుసగా సమీక్షలు నిర్వహించారు. అధికారులకు సెలవులు రద్దు చేశారు. సహాయక చర్యల కోసం ప్రభుత్వం అత్యవసరంగా రూ.19 కోట్లు విడుదల చేసింది. వీటితో సహాయ శిబిరాలు, తాగునీరు, ఆహర ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఏపీఎస్డీఎంఏ కేంద్రాలు, 16 శాటిలైట్ ఫోన్లు ఏర్పాటు చేశారు. అనకాపల్లి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పశ్చిమ గోదావరి, ఏలూరు, బాపట్ల, కడపలో విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించారు.

### ఆకస్మిక వరదల ముప్పు

మరోవైపు వచ్చే 24 గంటల్లో 8 జిల్లాలకు ఆకస్మిక వరదల ముప్పు పొంచి ఉన్నట్లు వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఉమ్మడి జిల్లాలు విశాఖపట్నం, విజయనగరం, ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాల్లో ఆకస్మిక వరదలు సంభవించే అవకాశం ఉన్నట్లు తెలిపింది.

తుపాను ప్రభావంతో కోస్తా జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. కాకినాడ సముద్ర తీరంలో మీటరు ఎత్తున కెరటాలు ఎగసిపడుతున్నాయి. తుపాను తీరానికి దగ్గరవుతున్న కొద్దీ ప్రభావం మరింత పెరుగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. నైరుతి, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమమధ్య బంగాళాఖాతంలోని మొంథా తుపాను గంటకు 15 కి.మీ వేగంతో కదులుతోందని ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది సోమవారం రాత్రి ఎనిమిది గంటల సమయానికి చెన్నైకి 420కి.మీ, విశాఖపట్నంకి 450 కి.మీ, కాకినాడకి 500కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉందన్నారు. ఇది ఉత్తర-వాయువ్య దిశగా ప్రయాణిస్తూ మంగళవారం ఉదయానికి తీవ్రతుపానుగా బలపడుతుందని వెల్లడించారు. మంగళవారం సాయంత్రం/రాత్రి సమయంలో మచిలీపట్నం- కాకినాడ మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందన్నారు. తీరం దాటే సమయంలో గంటకు 90-110 కి.మీ. వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయన్నారు. దీని ప్రభావంతో మంగళవారం కొన్నిచోట్ల అత్యంత భారీ వర్షాలు, శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు అతిభారీ వర్షాలు, రాయలసీమలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అకాశం ఉందన్నారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుని ఇంట్లోనే సురక్షితంగా ఉండాలన్నారు.

మొంథా తుపాను 233 మండలాల్లోని 1419 గ్రామాలు, 44 మున్సిపాలిటీల్లో ప్రభావం చూపే అవకాశం ఉందని, ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే 2194 రిలీఫ్ క్యాంపులు సిద్ధంగా ఉన్నాయన్నారు. 57 తీర ప్రాంత మండలాల పరిధిలో 219 తుపాను షెల్టర్లు ఏర్పాటు చేశారు. సముద్రంలోకి వెళ్లిన 62 మెకనైజ్డ్ బోట్లను ఒడ్డుకు రప్పిస్తున్నారు. సముద్ర తీరాల్లో పర్యాటకుల రాకపోకలపై నిషేధం విధించారు. అవసరమైన చోట ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడానికి జిల్లాల యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. సంరక్షణ కోసం 3,465 మంది గర్భిణులు/ బాలింతలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

స్టేట్ కంట్రోల్ రూమ్ (1), జిల్లా కంట్రోల్ రూమ్(19), రెవెన్యూ డివిజన్లలో (54), మండల/గ్రామాల్లో కంట్రోల్ రూమ్లు (484) మొత్తంగా 558 కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేశామన్నారు. ఎటువంటి సహాయం కోసమైనా కంట్రోల్ రూమ్స్ని 24/7 సంప్రదించవచ్చన్నారు. కమ్యూనికేషన్ సిస్టమ్ కోసం 16 శాటిలైట్ ఫోన్లు, 35 డీఎంఆర్ సెట్లు, ఇతర పరికరాలు జిల్లాల్లో అందుబాటులో ఉంచామన్నారు.

ప్రభుత్వ యంత్రాంగం 24 గంటలూ అందుబాటులో ఉంటుందని, ప్రజలు భయాందోళనలకు గురికావొద్దని సూచించారు. సహాయకచర్యలు కోసం 11 ఎన్డీఆర్ఎఫ్, 12 ఎస్డీఆర్ఎఫ్, బృందాలు జిల్లాల్లో ఉన్నాయని, మరికొన్ని బృందాలు హెడ్ క్వార్టర్స్లో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

సోమవారం రాత్రి 8 గంటల వరకు విశాఖ రూరల్ 92.5మిమీ, కాపులుప్పాడలో 85.5మిమీ, మధురవాడలో 83.5మిమీ, సీతమ్మధారలో 81.2మిమీ, 63 ప్రాంతాల్లో 50మిమీకు పైగా వర్షపాతం నమోదైందన్నారు.

### కోనసీమ జిల్లాలో 120 పునరావాస కేంద్రాలు

తాజా పరిస్థితుల నేపథ్యంలో కోనసీమ కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. తుపానును ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. జిల్లా సముద్రతీర ప్రాంతం 30కి.మీ పరిధిలో ఉన్న ప్రజల కోసం 120 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. సోమవారం సాయంత్రం నుంచి పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి భోజన వసతి, చిన్నారులకు పాలు పంపిణీ చేస్తామన్నారు. తుపాను తీరం దాటేవరకు ప్రజలు బయటకు రావొద్దని సూచించారు.

### విశాఖలో భారీ వర్షాలు

మొంథా తుపాను ప్రభావంతో విశాఖ నగరంలో భారీ వర్షం కురుస్తోంది. పలు చోట్ల ఈదురుగాలులు వీస్తున్నాయి. కైలాసపురంలో గాలుల ప్రభావానికి చెట్లు విరిగిపడ్డాయి. పలు చోట్ల రోడ్డుపైకి వరదనీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. చెట్లు, విద్యుత్ స్తంభాల కింద ఉండొద్దని జీవీఎంసీ అధికారులు ప్రజలను సూచించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి తుపాను పరిస్థితిని ప్రత్యేకాధికారి అజయ్ జైన్ పర్యవేక్షిస్తున్నారు. ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులపై ఆయన ఆరా తీశారు. కొండవాలు ప్రాంతాల్లో ప్రజలను స్థానిక అధికారుల ద్వారా అప్రమత్తం చేయాలని సూచించారు.

మరోవైపు అనకాపల్లి జిల్లాలో సోమవారం ఉదయం నుంచి జల్లులతో కూడిన వర్షం కురుస్తోంది. జిల్లాలోని పలు జలాశయాల వద్ద అధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. తాండవ, రైవాడ, కోనాం, పెద్దేరు జలాశయాల వద్ద ఏఈలతో కూడిన బృందం 24 గంటలూ విధుల్లో ఉండేలా ఆదేశాలు జారీ చేశారు. తాండవ జలాశయంలో నీటిమట్టం పెరగడంతో గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. తాండవ పరివాహక ప్రాంతాలైన కోటనందూరు, నాతవరం, పాయకరావుపేట పట్టణ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నీటిపారుదలశాఖ అధికారులు సూచించారు.పాయకరావుపేట నియోజకవర్గంలోని రేవు పోలవరం, బంగారంపేట, బోయపాడు, రాజయ్యపేట, పెంటకోట, సాల్మన్పేట, తదితర చోట్ల మత్స్యకారులను వేటకు వెళ్లకుండా మెరైన్ అధికారులు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. తీర ప్రాంతాలకు పర్యాటకులు రావద్దన్నారు.

### 100 వరకూ రైళ్ల రద్దు

తుపాను దృష్ట్యా రైల్వే అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా దాదాపు 100 రైలు సర్వీసులను రద్దు చేశారు. వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించాల్సిన 43 రైళ్లను తుపాను ప్రభావం వల్ల ఈస్ట్ కోస్ట్ రైల్వే రద్దు చేయగా.. విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో మరో 54 రైళ్లను రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు. అక్టోబర్ 27, 28, 29 తేదీల్లో రద్దుచేసిన ఈ రైళ్ల జాబితాను 'ఎక్స్ 'లో పోస్టు చేశారు. ప్రయాణికులు తమ ప్రయాణానికి ముందు రైలు స్టేటస్ను చెక్ చేసుకోవాలని అధికారులు సూచించారు. రద్దైన రైళ్ల జాబితాలో సోమవారం విశాఖ నుంచి హైదరాబాద్ బయల్దేరాల్సిన గోదావరి ఎక్స్ప్రెస్, సికింద్రాబాద్ వెళ్లాల్సిన గరీబ్ రథ్, ఢిల్లీకి వెళ్లే ఏపీ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్, విశాఖ- తిరుపతి డబుల్డెక్కర్ ఎక్స్ప్రెస్తో పాటు పలు సూపర్ఫాస్ట్, ఎక్స్ప్రెస్, మెము, ప్యాసింజర్ రైళ్లు ఉన్నాయి.

### విజయవాడకు కుంభవృష్టి ముప్పు

తుపాను ప్రభావంతో మంగళవారం విజయవాడలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వెల్లడించింది. 16 సెం.మీలకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపింది. వాతావరణ శాఖ హెచ్చరికలతో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ (వీఎంసీ) అధికారులు అప్రమత్తమయ్యారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని సూచించారు. తీవ్రత ఎక్కువగా ఉంటే దుకాణాలు, వాణిజ్య సంస్థలు మూసివేయాలని విజ్ఞప్తి చేశారు. మెడికల్ షాపులు, కూరగాయలు, పాల విక్రయ దుకాణాలు తెరచుకోవచ్చని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్, వీఎంసీ ప్రధాన కార్యాలయాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారు. కలెక్టరేట్లో 9154970454, వీఎంసీ కార్యాలయంలో 08662424172, 08662422515, 08662427485 నెంబర్లను ఏర్పాటు చేశారు. ఎలాంటి సమస్య ఎదురైనా ఈ నెంబర్లకు ఫోన్ చేసి సాయం పొందొచ్చని తెలిపారు. నదీపరీవాహక ప్రాంతంతోపాటు ముంపు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. వీఎంసీ పరిధిలోని 64 డివిజన్లలో 34 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. అక్కడికి తరలివచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు.

### విమాన సర్వీసులు రద్దు

తుపాను దృష్ట్యా పలు విమాన సర్వీసులు రద్దు చేశారు. విజయవాడ విమానాశ్రయం మీదుగా రాకపోకలు సాగించే విమానాలను రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఢిల్లీ వెళ్లే విమానాలు మినహా.. మిగిలిన ఎయిరిండియా ఎక్స్ప్రెస్ సర్వీసులను రద్దు చేశారు. ఈ మేరకు ఇప్పటికే ప్రయాణికులకు సమాచారం ఇచ్చినట్లు ఎయిరిండియా ప్రకటన విడుదల చేసింది. మరోవైపు విశాఖ నుంచి వెళ్లే ఎయిరిండియా, ఇండిగో విమాన సర్వీసులు కూడా రద్దయ్యాయి.

**రద్దయిన విమానాల వివరాలు:** విశాఖపట్నం- విజయవాడ, విజయవాడ-హైదరాబాద్, విజయవాడ-బెంగళూరు, షార్జా- విజయవాడ, విజయవాడ షార్జా, హైదరాబాద్- విజయవాడ, విజయవాడ- విశాఖపట్నం.



# టీడీపీతో పార్టీ కార్యకర్తలది పేగు బంధం

- కార్యకర్తే అధినేత... ఇదీ టీడీపీ సిద్ధాంతం
- కార్యకర్తల పిల్లలకు విద్య, ఉపాధి కల్పిస్తున్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం
- టీడీపీ కార్యకర్తల సంక్షేమానికి రూ.135 కోట్లు ఖర్చు
- పని చేసిన వారికి పదవులు... జెండా మోసిన వారికి జేజేలు
- టీడీపీ కార్యకర్తల నైతిక స్థైర్యం దెబ్బతీసేలా సోషల్ మీడియాలో సూడో మేధావుల పోస్టింగులు
- వైసీపీ చిమ్మే విషానికి విరుగుడు మంత్రం తామే కనిపెడతామంటోన్న కార్యకర్తలు

అమరావతి (చైతన్యరథం): అధికారంలో ఉండగా నా వెంట్రుక పీకలేరని మేకపోతు గాంభీర్యం ప్రకటించిన జగన్ మోహన్‌రెడ్డి... అధికారం కోల్పోయాక కోడిగుడ్డు మీద ఈకలు పీకే పనిని ఆ పార్టీకి చెందిన పిల్ల సైకోలకు అప్పజెప్పినట్టు కన్పిస్తోంది. ఈ సైకోలు.. ఇంకొందరు సూడో మేధావులతో కలిసి కట్టుకథలు అల్లే ప్రయత్నం చేస్తున్నారు. న్యూట్రల్ ముసుగులో ఉండి అభూత కల్పనలు సృష్టించి... విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో కార్యకర్తల గురించి లేనిపోని కథనాలు పుట్టిస్తున్నారు. కార్యకర్తల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా పోస్టింగులు పెడుతున్నారు. ఇలాంటి సూడో సోషల్ మీడియా మేధావులు అర్థం చేసుకోవాల్సింది ఏంటంటే... టీడీపీ కేడర్ బేస్డ్ పార్టీ. ఒక్క తెలుగుదేశానికి తప్ప దేశంలో మరే ఇతర రాజకీయ పార్టీకి ఇలాంటి పేరు లేదు. తెలుగుదేశం పార్టీ ఇన్నేళ్ల ప్రస్థానంలో ఎన్నో అటుపోట్లు.. సవాళ్లను ఎదుర్కొంది. ఎలాంటి సంక్షోభ స్థితి నుంచైనా తెలుగుదేశం పార్టీని అవలీలగా గట్టెక్కించింది ఆపార్టీ కార్యకర్తలే. ఎన్టీఆర్.. చంద్రబాబు ఇద్దరూ కార్యకర్తల అభీష్టాన్ని.. కార్యకర్తల అభిమతాన్ని పరిగణనలోకి తీసుకుని పార్టీని నడిపారు.. నడుపుతున్నారు. ఇప్పుడు యువనేత లోకేష్ కూడా ఆ దిశగానే కార్యకర్తల సంక్షేమం దిశగా పార్టీని పరుగులు పెట్టిస్తున్నారు. పార్టీకి మూలస్తంభాల్లా నిలిచిన కార్యకర్తలకు పార్టీ అధినాయకత్వం కూడా అంతే ప్రాధాన్యత ఇస్తోంది. అందుకే కార్యకర్తలను టార్గెట్ చేసుకుని కొందరు సోషల్ మీడియా సైకోలు పిచ్చి ప్రయత్నాలు చేస్తున్నారు.

## కార్యకర్తల సంక్షేమం ముఖ్యం

అధికారంలో ఉన్నా.. లేకున్నా... తెలుగుదేశంపార్టీ కార్యకర్తల గురించి ఎప్పుడూ ఆలోచన చేస్తుంది. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం అప్పుడు.. ఇప్పుడు.. ఎప్పుడూ పని చేస్తూనే ఉంది.. ఉంటోంది.. ఇక పైనా ఉంటుంది. కార్యకర్తల సంక్షేమం కోసమే పార్టీ అధినాయకత్వం ఎన్టీఆర్ మోడల్ స్కూళ్లను ఏర్పాటు చేసింది.. పార్టీ కోసం పని చేసే పేద కార్యకర్తల పిల్లలకు చక్కటి విద్యను అందిస్తోంది. కార్యకర్తల సంక్షేమం కోసమే టీడీపీ ఎన్టీఆర్ ట్రస్ట్ స్థాపించింది. ఈ ట్రస్ట్ ద్వారా కార్యకర్తల పిల్లలకు నైపుణ్యంలో శిక్షణ ఇవ్వడం.. వారికి ఉపాధి చూపించడం వంటివి చేస్తోంది. బహుశా ఏ రాజకీయ పార్టీ కూడా ఈ తరహాలో కార్యకర్తల సంక్షేమం గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇక కార్యకర్తల సంక్షేమం కోసం.. వారిని ఆదుకునేందుకు టీడీపీ అధినాయకత్వం బీమా సౌకర్యం కల్పిస్తోంది. ప్రమాదంలో కార్యకర్తలు ఎవరైనా చనిపోతే రూ.5 లక్షల బీమా అందిస్తోంది. కార్యకర్తల సంక్షేమం కోసం ఇప్పటి వరకు రూ.135 కోట్లు ఖర్చు పెట్టిన రాజకీయ పార్టీ ఏదైనా ఉందీ అంటే తెలుగుదేశం పార్టీనేనని ఘంటాపథంగా చెప్పొచ్చు.

## సామాన్య కార్యకర్తకు పెద్ద పీట

ఇది కార్యకర్తల విషయంలో టీడీపీ చేస్తున్న సంక్షేమంలో ఓ కోణం మాత్రమే. ఇక సామాన్య కార్యకర్తకు పెద్ద పీట వేసే విషయంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందు వరుసలోనే ఉంటుంది. జెండా పట్టిన కార్యకర్తకు రాజకీయ ప్రాధాన్యం ఇచ్చేందుకు సంకల్పం తీసుకుంది. పని చేసే కార్యకర్త ఎవరనే అంశాన్ని గమనించేందుకు ప్రత్యేకంగా ఓ వ్యవస్థనే ఏర్పాటు చేసిన తొలి పార్టీ టీడీపీనే. ఆ వ్యవస్థ ఆధారంగా పని చేసిన వారికి పట్టం కట్టడం.. అందలం ఎక్కించడమనేది చూస్తూనే ఉన్నాం. అధికారంలో ఉన్నప్పుడు నామినేటెడ్ పదవుల్లో పార్టీ కార్యకర్తలను అధిష్టింప చేస్తోంది. ఇక పార్టీ పదవుల్లో కూడా పని చేసే వారికే ప్రాధాన్యం ఇస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి నిఖార్సైన కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టుల్లో పదవులు దక్కాయి. ఇప్పటికే మెజార్టీ పోస్టుల భర్తీ కూడా జరిగిపోయింది. పోలింగ్ బూత్‌లలో పార్టీ కోసం ప్రాణాలను పణంగా పెట్టిన వారికి పదవులు దక్కాయి. ప్రతిపక్షంలో ఉండగా తెగించి పోరాడిన వారికి ప్రాధాన్యత దక్కింది. ఇక పార్టీ కోసం జై తెలుగుదేశం అంటూ ప్రాణాలు వదిలిన చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించింది. ఓ విధంగా ఇది చరిత్ర అనే చెప్పాలి. పార్టీ కోసం పని చేసి అక్రమ కేసులు పెట్టించుకున్న వారి కేసులు ఎత్తేశారు. ఇక పార్టీ కార్యకర్తలకు రావాల్సిన నీరు-చెట్టు, నరేగా పనులకు సంబంధించిన బిల్లుల కోసం ప్రతిపక్షంలో ఉండగా న్యాయ పోరాటం చేయడంతోపాటు.. అధికారంలోకి వచ్చాక వాటిని విడుదల చేశారు.

## సొంతిల్లులా పార్టీ కార్యాలయం

సోషల్ మీడియాలో పిచ్చి రాతలు రాసే సూడోగాళ్లు తెలియని విషయమేమింటంటే.. తెలుగుదేశంతో ఆ పార్టీ కార్యకర్తలకు ఉండేది పేగు బంధం. టీడీపీకి కార్యకర్తలు అండగా నిలుస్తారు... కార్యకర్తే అధినేత అనేది టీడీపీ సిద్ధాంతం. ఈ బంధం పెరిగేదే తప్ప... తరిగేది కాదు. ఇక మరో ముఖ్య విషయం వైసీపీ తరహాలో కార్యకర్తలను తప్పుడు పనులు చేయాల్సిందిగా తెలుగుదేశం ఎప్పుడూ ప్రోత్సహించదు. కార్యకర్తలను పురుగుల్లా చూసి పార్టీ కార్యాలయంలోకే అడుగు పెట్టనివ్వని వైసీపీ లాంటి పార్టీలు ఓవైపు కన్పిస్తూనే ఉన్నాయి. పార్టీ కార్యాలయాన్ని తమ సొంతిల్లుగా భావించమని కార్యకర్తలకు చెప్పే పార్టీ తెలుగుదేశం. కార్యకర్తల కోసం ఎప్పుడైనా నా తలుపు తట్టవచ్చని చెప్పే నాయకత్వం టీడీపీకే సొంతం. అందుకే టీడీపీ నాలుగు దశాబ్దాలు దాటినా ఇంత బలంగా ఉంది.

---

## తెలుగుదేశం పార్టీకి..

# నాడు-నేడూ కార్యకర్తే అధినేత

- కార్యకర్తలు, నేతలను సొంత కుటుంబసభ్యుల్లా చూసుకుంటున్న టీడీపీ
- దేశంలోనే ఏ రాజకీయ పార్టీకి లేని కార్యకర్తల సంక్షేమ విభాగం టీడీపీ సొంతం
- కార్యకర్తలకు ఎంపీ, ఎమ్మెల్యే, నామినేటెడ్ పదవులు ఇచ్చి గౌరవించిన పార్టీ
- అనుబంధ సంఘాల బాధ్యతలు చూసేవారికీ నామినేటెడ్ పదవుల్లో అవకాశం
- ప్రమాద బీమాతో వేలాది మంది కార్యకర్తల కుటుంబాలకు సాయం
- రాజకీయ ప్రత్యర్థుల చేతుల్లో హత్యకు గురైన కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచిన టీడీపీ
- వైసీపీ దాడిలో మృతిచెందిన చంద్రయ్య కొడుకుకి ప్రభుత్వ ఉద్యోగం
- విద్య, వైద్య, ఆర్థిక, ఉపాధికి కార్యకర్తలకు తోడుగా నిలుస్తున్న పార్టీ

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీకి కార్యకర్తే అధినేత.. పార్టీయే ఆదుకునే కుటుంబం. ఇది నాడూ - నేడూ తెలుగుదేశం పార్టీ మూల సూత్రం. అన్న ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు, లోకేష్ తొలి ప్రాధాన్యం కష్టపడే కార్యకర్తకే ఇస్తారు. తెలుగుదేశం పార్టీకి కోట్లాది మంది కార్యకర్తలే బలం, బలగం. వారికి కుటుంబపెద్దలా వెన్నుదన్నుగా నిలుస్తూ కాపాడుకుంటూ, అండగా నిలుస్తూ వస్తోంది పార్టీ. అధికారం ఉన్నా, లేకున్నా కార్యకర్తల సంక్షేమం చూసేందుకు దేశంలోనే తొలిసారిగా ఏకంగా సంక్షేమ విభాగాన్నే ప్రారంభించిన ఏకైన పార్టీ తెలుగుదేశం.

## కొన్ని నిదర్శనాలు

**పేరు ఎంఎస్ రావు:** నిరుపేద టీడీపీ కార్యకర్త. గుండెపోటుతో ఆస్పత్రిలో చేరారు. అప్పుడు టీడీపీ ప్రతిపక్షంలో ఉంది. పార్టీ కార్యాలయానికి సమాచారం ఇవ్వగా.. అవసరమైన సాయం అందించి సకాలంలో వైద్య చికిత్స చేయించారు.

**శ్రీను లోకేషిస్ట్:** టీడీపీ సోషల్ మీడియాలో తెలియని వారుండరు. ఆత్మహత్యాయత్నం చేశారు. ఆయనను బతికించుకునేందుకు ఒక టీమును ప్రత్యేకంగా నియమించారు నారా లోకేష్. దురదృష్టవశాత్తూ శ్రీనుని కాపాడుకోలేకపోయారు. వారి కుటుంబానికి అండగా నిలిచారు.

అనంతపురం జిల్లాలో ప్రత్యర్థి రాజకీయ పార్టీల దాడుల్లో చనిపోయిన వారి పిల్లలను మళ్లీ ఫ్యాక్షన్ వైపు వెళ్లకుండా.. ప్రశాంత వాతావరణంలో అన్నీ తామై తెలుగుదేశం పార్టీయే చదివించి ప్రయోజకులుగా తీర్చిదిద్దింది. ఇలాంటి వందలాది మంది పిల్లలు నేడు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా, ఉన్నతోద్యోగాలు చేస్తూ ఉన్నారు. ఇదీ తెలుగుదేశం పార్టీ కుటుంబ పెద్దగా నెరవేర్చిన బాధ్యత.



జై జగన్ అనకపోతే, పీక కోస్తామని గుండెలపై వైసీపీ ముష్కరులు కూర్చుంటే.. జై చంద్రబాబు అని ప్రాణాలొదిలిన సైనికుడిలాంటి తోట చంద్రయ్య లాంటి కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచింది తెలుగుదేశం పార్టీ. చంద్రయ్య కొడుకుకి ప్రభుత్వ ఉద్యోగం కల్పించింది.

నేతలను, పదవులను కార్యకర్తల అభీష్టం మేరకే ఎంపిక చేస్తారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర అధ్యక్షుడి వరకూ పార్టీ పదవులు, ప్రభుత్వంలోకి వస్తే.. అర్హులైన వారికి నామినేటెడ్ పదవుల ఎంపికలోనూ కార్యకర్తల అభీష్టానికే పెద్ద పీట వేస్తుంది తెలుగుదేశం పార్టీ. కష్టపడే కార్యకర్తను ఏకంగా పార్లమెంటు సభ్యుడిని చేసింది తెలుగుదేశం పార్టీ..దీనికి ఉదాహరణ విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు.

కుటుంబసభ్యులకు కష్టమొస్తే క్షణమైనా ఆలస్యం చేస్తారేమో కానీ.. కార్యకర్తకు కష్టమొస్తే.. ఆగమేఘాలపై స్పందించి ఆదుకునే టీముని రంగంలోకి దింపుతారు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్., అధికారంలో వున్నా, లేకున్నా టీడీపీకి కార్యకర్తల సంక్షేమమే ముఖ్యం.

పాల్వాయి గేటు పోలింగ్ బూత్‌లో వైసీపీ ముష్కరులకు ఎదురొడ్డి పోరాడిన నంబూరి శేషగిరిరావు ఇటీవల గుండెపోటుతో చనిపోయారు. వారి కుటుంబాన్ని ఇంటికి పిలిపించుకుని మరీ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు లోకేష్.

దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల సంక్షేమ విభాగంని ఆరంభించి, తానే కన్వీనర్‌గా నారా లోకేష్ కార్యకర్తలను ఆదుకుంటున్నారు. విద్య,వైద్యం, వివాహం, బీమా ద్వారా సాయం.. ఉపాధికి ఆర్థిక ఆసరా అందిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వివిధ సమస్యలతో సాయం కోసం వచ్చిన 4178 మంది కార్యకర్తలకు ఇప్పటివరకూ కార్యకర్తల సంక్షేమ విభాగం రూ.14 కోట్లకుపైగానే ఆర్థికసాయం అందించింది.

తెలుగు రాష్ట్రాల్లో వేర్వేరు చోట్ల ప్రమాదాల్లో మరణించిన 5826 మంది కార్యకర్తల కుటుంబాలకు.. ప్రమాదబీమా కింద 133 కోట్ల 95 లక్షల రూపాయలు సాయం అందజేశారు. ప్రమాదాల్లో గాయపడిన వేలాది మంది కార్యకర్తల వైద్యానికి ఆర్థిక సాయం, కార్యకర్తల పిల్లల విద్యావసరాలకు ఆర్థిక సాయం అందించారు.

# తుపానుపై తప్పుడు కథనాలు వద్దు

- సోషల్ మీడియా బాధ్యతగా వ్యవహరించాలి
- ప్రజలు భయభ్రాంతులకు గురయ్యే అవకాశం
- సహాయక చర్యలకు యంత్రాంగం సిద్ధం ఉంది
- హెూంమంత్రి వంగలపూడి అనిత

అమరావతి (చైతన్యరథం): మొంథా తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని హెూంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఇలాంటి సమ యంలో సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారాలకు ఆస్కారం ఇవ్వొద్దని ఒక ప్రకటనలో కోరారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు.

రాష్ట్రంపై తుఫాను ప్రభావం ఉంటుందని వాతావరణ హెచ్చరిక వచ్చినప్పటి నుంచి సీఎం ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా అలెర్ట్ అయిందని... గత మూడురోజుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు




తీసుకుంటోందని వివరించారు. సీఎం చంద్రబాబుతో పాటు ఐటీ మంత్రి నారా లోకేష్, తాను ఆర్టీజీ సెంటర్ నుంచి సమీక్షలు నిర్వహించి అన్ని విభాగాలను అలెర్ట్ చేశామని.. యం త్రాంగాన్ని సిద్ధం చేశామని చెప్పారు. తుఫాను ప్రభావిత ప్రాంతా ల్లో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు సహ వివిధ శాఖలకు చెందిన ఉద్యో గులందరూ సమన్వయంతో పనిచేయడానికి అవసరమైన ప్రణాళి కను ప్రభుత్వం సిద్ధం చేసిందని తెలిపారు. జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియామకంతో పాటు.. తుఫాను సహాయక చర్యల కు అవసరమైన నిధులను విడుదల చేశారని వివరించారు. అలాగే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు సమాచారం చేం´వేస్తోందని పేర్కొన్నారు. తుఫాన్‌పై సోషల్ మీడియా సంయమనం పాటించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తప్పుడు ప్రచారాలు చేస్తున్నట్లు ప్రభుత్వ పరిశీలనలో తేలిందని చెప్పారు. ఈ క్రమంలో కొన్ని యూట్యూబ్ చానళ్లు, డిజిటల్ మీడియా సంస్థలు పెట్టే థంబ్ నెయిల్స్ ప్రజలను భయపెట్టేలా ఉంటున్నా యని అన్నారు. ఈ మేరకు ఆర్టీజీ సెంటర్ నుంచి తమకు సమాచారం వచ్చిందని తెలిపారు. సంచలనాల కోసం ఇలా చేస్తే ప్రజల్లో తీవ్ర గందరగోళం నెలకొనే అవకాశం ఉందని చెప్పారు. ప్రజలకు సమాచారం చేరవేడంలో అత్యంత కీలకమైన పత్రికలు, టీవీ ఛానళ్లు, సోషల్ మీడియా బాధ్యతగా ప్రజలకు వాస్తవ సమాచారం చేరవేయాలని తెలిపారు.

## సర్వసన్నద్ధంగా ఉండాలి

- మున్సిపల్ కమిషనర్లకు మంత్రి నారాయణ ఆదేశం



అమరావతి (చైతన్యరథం): మొంథా తుపాను ముంచుకొస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని మున్సిపల్ కమిషనర్లతో పురపాలక, పట్టణాభివృద్ధిశాఖల మంత్రి నారాయణ సోమవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. తుపానుపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలి. అన్ని మున్సిపాలిటీల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలి. ప్రజలకు ఎప్పటికప్పుడు ముందస్తు సమాచారం అందేలా చూడాలి. రోడ్లపై చెట్లు కూలితే వెంటనే తొలగించేలా ఏర్పాట్లు చేయాలి. పునరావాస శిబిరాల సమాచారం ఎప్పటికప్పుడు ప్రజలకు అందించాలి. తాగునీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని మంత్రి నారాయణ ఆదేశించారు.

## స్త్రీనిధిలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూ వాయిదా

- డిసెంబరు 1 నుంచి నిర్వహణ
- యథావిధిగా నవంబర్ షెడ్యూల్
- మేనేజింగ్ డైరెక్టర్ హరిప్రసాద్

విజయవాడ(చైతన్యరథం): స్త్రీనిధిలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన అసిస్టెంట్ మేనేజర్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల ఇంటర్వ్యూలను తుఫాను కారణంగా వాయిదా వేసినట్లు స్త్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ జి.వి.బి.డి.హరిప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సైక్లోన్ మొంథా నేపథ్యంలో వాతావరణ శాఖ హెచ్చరికల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఎలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో స్త్రీనిధి ఏ.పీ లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన అసిస్టెంట్ మేనేజర్ హెూదా ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 28 నుంచి 31 వరకు నిర్వహించాల్సిన ఇంటర్వ్యూలను వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 28, 29, 30, 31 తేదీల్లో నిర్వహించాల్సిన ఇంటర్వ్యూలను డిసెంబరు 1, 2, 3, 4 తేదీలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అయితే నవంబర్ 1 నుంచి 29 వరకు నిర్వహించే ఇంటర్వ్యూ షెడ్యూల్స్‌లో ఎలాంటి మార్పు లేకుండా యదావిధిగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంటర్వ్యూకు ఎంపిక అయిన అభ్యర్థులకు ఇప్పటికే కాల్ లెటర్స్ పంపడం జరిగిందని, రిజిస్టర్ నెంబర్ ఆధారంగా కాల్ లెటర్స్ ఏపీ ఆన్‌లైన్ వెబ్‌సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాల్సి ఉంటుందని ఆ ప్రకటనలో తెలిపారు.

## ఆసుపత్రులకు 787 మంది గర్భిణుల తరలింపు

- పునరావాస కేంద్రాల్లో వైద్యశిబిరాలు
- వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



అమరావతి (చైతన్యరథం): మొంథా తుఫాన్ ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యల్లో భాగంగా ప్రసవ తేదీకి వారంరోజుల వ్యవధి కలిగిన సుమారు 787 మంది గర్భిణులను సమీప ఆసుపత్రులకు తరలించినట్లు వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఏఎన్ఎంల నుంచి సేకరిం చిన సమాచారం ప్రకారం.. ప్రసవ సమయానికి దగ్గర్లో ఉన్న గర్భిణులను సామాజిక, ప్రాంతీయ, జిల్లా ఆసుపత్రులకు స్థానిక అధికారులు పంపిస్తున్నారని చెప్పారు. హైరిస్కులో ఉన్న వారి విషయంలో వైద్యులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు. కృష్ణా జిల్లాలో 240, ఏలూరు జిల్లాలో 171, కోన సీమ జిల్లాలో 150, తూర్పుగోదావరి జిల్లాలో 142 మంది మందిని ఇప్పటివరకు తరలించినట్లు తెలిపారు. అలాగే ఇతర జిల్లాల్లో కూడా ఇదేవిధంగా తరలించేందుకు చర్యలు తీసు కుంటున్నామని చెప్పారు. తుఫాన్ ప్రభావిత 17 జిల్లాల్లో ఈ చర్యలు కొనసాగుతున్నాయని సోమవారం సాయంత్రం విడు దల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

**పీహెచ్‌సీ వైద్యుల నేతృత్వంలో వైద్యశిబిరాలు**

తుపాను ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని 17 జిల్లాల్లో ప్రభు త్వం ఏర్పాటు చేసిన షెల్టర్ల (పునరావాస కేంద్రాలు)లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతి వైద్య శిబిరంలో ఓ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్, ఏఎన్ఎం, ఆశా వర్కర్‌ను నియమించినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు 551 షెల్టర్లను ప్రభుత్వం ఏర్పాటుచేసిందని చెప్పారు. ఉప ఆరోగ్య కేంద్రాల్లో సీహెచ్ఓలు అందుబాటులో ఉన్నారని తెలిపారు.

**నిశితంగా హాజరు పరిశీలన**

తుఫాన్ సహాయక విధుల్లో పాల్గొనే వారి హాజరును నిశితం గా పరిశీలిస్తున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ స్పష్టంచేశారు. జిల్లాలకు పంపిన ప్రామాణిక విధి విధానాల (స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్స్)కు అనుగుణంగా అధికారులు, వైద్యులు, సిబ్బంది వ్యవహరించాలని స్పష్టంచేశారు. సోమవా రం సాయంత్రం అన్ని ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, జిల్లా అధికారులు, కార్యదర్శితో పాటు ఇన్‌చార్జి ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ నీలకంఠారెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

## మంత్రి సత్యకుమార్‌కు కేంద్ర మంత్రి జేపీ నడ్డా ఫోన్

- 'మొంథా' తుపాను ప్రభావం, సన్నద్ధతపై ఆరా

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో 'మొంథా' తుపాను ప్రభావంపై కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి జేపీ నడ్డా సోమవారం రాత్రి రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మొంథా ప్రభావం 17 జిల్లాలపై కనిపించే అవకాశముందని చెప్పారు. తుపాను ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. వైద్యారోగ్య శాఖ కూడా ముందస్తు జాగ్రత్తతో అవసరమైన చోట్ల ప్రజలకు సేవలందించేలా కార్యాచరణ సిద్ధం చేసిందని నడ్డాకు మంత్రి సత్యకుమార్ వివరించారు. అనంతర కేంద్ర మంత్రి జేపీ నడ్డా మాట్లాడుతూ... తుపాను సహాయక చర్యల్లో పాల్గొనేలా పార్టీ శ్రేణులకు పిలుపు ఇవ్వాలని సూచించారు.

## ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు

- పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ఆదేశం
- మొంథా తుపానుపై అధికారులకు సూచనలు

నిడదవోలు/రాజమండ్రి (చైతన్యరథం): 'మొంథా' తుఫాన్ ప్రభావంతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముం దస్తు చర్యలు చేపట్టాలని పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ఆదే శించారు. నిడదవోలు తహశీల్దార్ కార్యాలయంలో



సోమవారం అధికారులతో సమీక్ష నిర్వహించి సూచనలు చేశారు. ప్రజ ల భద్రతను ప్రాధాన్యంగా తీసుకుని అధికారులు పూర్తిస్థాయిలో అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. తాగునీటి సరఫరా, విద్యుత్, రవాణా, వైద్యసేవలు వంటి అత్యవసర సేవలకు ఎటువంటి అం తరాయం కలగకుండా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు సమయానుకూలంగా చేపట్టాలని, అవసరమైతే నిత్యావసర సరఫ రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ ప్రభుత్వం "మొంథా" తుఫాన్‌ను ఎదుర్కొనేం దుకు అన్ని విధాలా సిద్ధంగా ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ప్రకాశం, విశాఖ కలెక్టర్లతో మంత్రి డోలా సమీక్ష

- ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి
- పునరావాస కేంద్రాల్లో ఏర్పాట్లను పర్యవేక్షించాలి
- తుఫాన్ తగ్గే వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం

ప్రకాశం(చైతన్యరథం): తుఫాన్ తగ్గే వరకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సాంఘిక సంక్షేమ శాఖ, విశాఖ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సూచించారు. సోమవారం నాడు మొంథా తుఫానుపై ప్రకాశం, విశాఖ జిల్లాల కలెక్టర్లతో మంత్రి స్వామి సమీక్షించారు. కలెక్టర్లతో మంత్రి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి తుఫాన్ ప్రభావాన్ని, అధికార యంత్రాంగం ఏర్పాట్లు మంత్రి అడిగి తెలుసుకున్నారు. సీఎం చంద్రబాబు తుఫాన్‌పై నిరంత రం సమీక్షిస్తున్నారు. తుఫాన్ తగ్గేవరకు అధికా రులంతా అప్రమత్తంగా ఉండాలి. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి. అంటువ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యశాఖ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పునరావాస కేంద్రాల్లో ప్రజలకు నీరు, ఆహారం, పాలు అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచాలి. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# ప్రాణనష్టం లేకుండా చర్యలు తీసుకోవాలి

- పంట, ఆస్తినష్టం జరగకుండా చూడాలి
- మంత్రి పొంగూరు నారాయణ సూచనలు
- కాకినాడ కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష
- మొంథా తుపాను సన్నద్ధతపై ఆదేశాలు



కాకినాడ (చైతన్యరథం): మొంథా తుఫాను కారణంగా జిల్లాలో ఒక్క ప్రాణనష్టం కూడా జరగకుండా పటిష్ట రక్షణ చర్యలు చేపట్టి అన్ని శాఖల సమన్వయంతో పంట, ఆస్తి నష్టాలను కనిష్ఠ స్థాయికి నియంత్రించాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్ వివేకానందా హాలులో మొంథా తుఫాను విపత్తు నియంత్రణకు జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలను, సంసిద్ధతను సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు.కాకినాడ సమీపంలో తీరం దాటనుందని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరిక నేపథ్యంలో సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా తుఫాను ప్రత్యేకాధికారి, పంచాయతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి కృష్ణతేజ, రాజ్యసభ సభ్యులు సానా సతీష్, ఎంపీలు తంగెళ్ల ఉదయ్ శ్రీని వాస్, గంటి హరీష్ మాధూర్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ,, పేరా బత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, వన మాడి కొండబాబు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, సివిల్ సప్లయి స్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ పాల్గొన్నారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జి.బిందు మాధవ్ పాల్గొన్నారు. మొంథా తుఫాను సమర్థవం తంగా ఎదుర్కొనేందుకు చేపట్టిన కార్యాచరణలను మంత్రికి అధికారులు వివరించారు. అలాగే మొంథా తుఫాను ఉధృతి 1996లో వచ్చిన తుఫాను స్థాయిలో ఉండే అవకాశం ఉన్నందున నాటి అనుభవాలను దృష్టిలో ఉంచు కుని ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులు కోరారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ తుఫాను పరిస్థితిపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎప్పటి కప్పుడు సమీక్షించి ఆదేశాలు జారీ చేస్తున్నారని, తుఫాను కారణం గా కాకినాడ జిల్లాలో ఒక్క ప్రాణానికి కూడా నష్టం కలుగకుండా అధికారులు పటిష్టమైన రక్షణ, సహాయ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే తుఫాను కారణంగా పంటలకు, ఆస్తులకు జరిగే నష్టాలను కనిష్ఠ సాయికి ఉండేలా నియంత్రించాలని కోరారు. అనంతరం మీడియాతో సమావేశం నిర్వహించి మొంథా తుఫాన్‌పై జిల్లాలో చేపట్టిన చర్యలను వివరించారు. మొంథా తుఫాను" వేగంగా కాకినాడ తీరం సమీపంలో ఈనెల 28న సాయంత్రం నుంచి 29న తెల్లవారు లోపు తీరాన్ని దాటే అవకాశం ఉంది. ప్రాణ, పంట, ఆస్తి నష్టాలను కనిష్ట స్థాయికి నియం త్రించేందుకు ప్రభుత్వం తరపున అన్ని జాగ్రత్తలు, చర్యలు తీసుకున్నాం. అన్ని శాఖల సమన్వయంతో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి పటిష్టంగా అమలు చేస్తున్నామని వివరిం చారు. తీర ప్రాంత మండలాలైన ఉప్పాడ కొత్తపల్లి, తాళ్లరేవు, తొండంగి, కాకినాడ రూరల్ అర్బన్, సరిహద్దు మండలాల్లో మండల/గ్రామ సిబ్బందిని అప్రమత్తంగా ఉంచినట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం 269 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ఇన్ చార్జులను నియమించాం. 7 రోజులకు సరిపడా నిత్యావసరాలు, మందుల నిల్వలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉప్పాడ, మూల పేట, కోనపాపపేటలలో కుకింగ్ సెంటర్ల ఏర్పాటుతో బాటు, అన్నవరం దేవస్థానం, అక్షయ, అల్లూరి సీతారామరాజు ఫౌండేషన్ల ద్వారా 10 వేలు చొప్పున ఆహార ప్యాకెట్లు సరఫరా చేయనున్నాం. హోప్ ఐలాండ్‌లో నివశిస్తున్న ప్రజలను ఇప్పటికే పునరావాస కేంద్రాలకు తరలించామని చెప్పారు. 50 మందితో ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు, 30 మందితో ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను అందుబా టులో సంసిద్ధంగా ఉంచాం.

### ముంపు ప్రాంతాలు అప్రమత్తం

ముంపు ప్రాంతాలకు గురయ్యే ప్రజలను సురక్షిత ప్రాంతాలలో చేరవేసేందుకు 40 బోట్లను, 100 మంది సిబ్బందిని, 140 గజ ఈతగాళ్లను అత్యవసర అవసరాల కోసం అందుబాటులో ఉంచామని వివరించారు. అన్ని పాఠశాలలకు ఈనెల 27 నుంచి 29 వరకు సెలవులు ప్రకటించాం. 101 వసతిగృహాలు, గురుకు ల విద్యాలయంలో ఉన్న 14,499 విద్యార్థులను వారి వారి సొంత ఇళ్లకు తరలించినట్లు తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా నిషేధం అమలు చేయడం జరిగింది. ఇప్పటికే సముద్రం వేటలో ఉన్న 600 పడవలను తీరానికి సురక్షితంగా వెనకకు రప్పించే చర్యలు తీసుకోవడం జరిగింది. ఎలాంటి మత్స్యకార పడవలు సముద్రంలో ఉండకుండా, హార్బర్ అధికారులు ద్వారా నిరంతర పర్యవేక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఏలేరు ప్రాజెక్టు నుంచి నీరు విడుదల ఎక్కువ అయ్యే అవకా శం ఉన్నందున, ప్రజలను అప్రమత్తం చేస్తున్నాము. ఏలేరు, పంపా సాగునీటి వ్యవస్థలలో బలహీనంగా ఉన్న చెరువులు, కుంటలు, గట్టులను గుర్తించి, వాటికి అవసరమైన రక్షణ, పటిష్టీకరణ కోసం ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ప్రతి 2, 3 గంట లకు జిల్లాలో ఉన్న ముఖ్య జలాశయాలు నీటి స్థాయిని రికార్డు చేసి ప్రమాదాల ప్రభావానికి గురయ్యే మండలాలను గమనించి సమగ్ర నివేదికను సమర్పించే విధంగా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ముంపు నీరు గ్రామాల్లోకి ప్రవహిం చకుండా పొలాల్లోకి మళ్లించే అవసరమైన చర్యలు తీసు కుంటున్నట్లు తెలిపారు.

### విద్యుత్ పునరుద్ధరణకు సిబ్బంది

కాలువలు, డ్రైన్లు మూసుకుపోకుండా క్లియర్ చేయించుట కోసం ఇద్దరు తహసీల్దార్‌లను నియమించి అధికంగా ప్రవహించు నీటిని సముద్రంలోకి పంపే విధంగా తగు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. విద్యుత్ వ్యవస్థకు నష్టం కలిగితే యుద్ధప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ కోసం రాయలసీమ జిల్లాల నుంచి 100 మంది విద్యుత్ సిబ్బందిని తీసుకురావడం జరిగింది. కూలిన విద్యుత్ స్థంబాలను పునరుద్ధరించేందుకు 3 వేల పోల్స్ సిద్ధంగా ఉంచాం. అలాగే శిక్షణ పొందిన 300 మంది ఫైర్ సిబ్బంది, 35 మంది అధికారులను అత్యవసర సేవల కోసం సిద్ధంగా ఉంచాం. రోడ్లపై పెరిగిన చెట్ల కొమ్మ ల ను తొలగించి ట్రాఫిక్ రద్దీ లేని విధంగా పునరుద్దరణకు చర్యలు తీసుకోవడం జరుగు తుంది. తుపాను ప్రభావిత ప్రాంతాలకు బస్సు సర్వీసులు రద్దు చేసినట్లు తెలిపారు.

# ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- తుపాను ప్రభావిత జిల్లాల్లో నిరంతరం పర్యవేక్షించాలి
- సెలవుల్లో ఉన్న అధికారులు వెంటనే విధుల్లో చేరాలి
- చెరువులు, కాల్వ గట్లకు మరమ్మతులు చేయించాలి
- బుడమేరు డైవర్షన్ ఛానెల్‌పై నిరంతర నిఘా ఉండాలి
- జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



అమరావతి (చైతన్యరథం): మొంథా తుపాను ప్రభావిత జిల్లాల్లో ఇరిగేషన్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, సీఈ స్థాయి నుంచి కింది స్థాయిలోని లష్కర్ వరకు క్షేత్రస్థాయిలో పర్యటించాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. సోమవారం అమరావతి సచివాలయంలో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికా రులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో కడా స్పెషల్ కమిషనర్ ప్రశాంతి, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్‌సీ నరసింహమూర్తి, సీఈలు, ఎస్‌ఈలు, ఈఈలు, ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు అందరూ తమకు కేటాయించిన హెడ్ క్వార్టర్స్‌లో అందు బాటులో ఉండాలని, అధికారులు తమ సెలవులు రద్దు చేసుకుని తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని ఆదేశించారు. చెరువులు, కాల్వ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేయాలని, ఇందుకోసం ఇసుక బస్తాలు, మోటార్లు, బోట్లువంటి అత్యవసర సామగ్రి సిద్ధంగా ఉంచుకోవడంతో పాటు, గేట్లు, సూయజ్‌లు, సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. తుఫాన్ కారణంగా వాగులు, రిజర్వాయర్ల నుంచి దిగువకు నీరు విడుదల చేసేముందు, సమీప ప్రవాహ ప్రాంత ప్రజలకు ముందస్తు హెచ్చరికలు చేయాలన్నారు. ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు, పంటలకు నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్టీఆర్ జిల్లాలో వర్షపాతాన్ని దృష్టిలో పెట్టుకుని, బుడమేరు డైవర్షన్ ఛానల్‌పై నిరంతర నిఘా ఉండాలని, వెలగలేరు రెగ్యులేటర్ నుంచి ఎనికేపాడు యూటీ వరకు విజయవాడ నగర పరిధిలో ఓల్డ్ బుడమేరు అంతా, ప్రవాహానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా తొలగించాలని తెలిపారు. ఎర్ర కాలువ, యనమదురు డ్రైన్, బురద కాలువ, సుద్ద వాగు, ఏలేరు రిజర్వాయర్, రైవాడ కాలువ వంటి వాటిపై నిరంతర నిఘా పెట్టాలని, జిల్లా కలెక్టర్, రెవెన్యూ, డిజాస్టర్ మేనేజ్మెంట్, పోలీస్, విద్యుత్, మున్సిపల్, ఆర్‌డబ్ల్యూఎస్, శాఖలతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని సూచించారు.

# తుపానుపై మంత్రి అనగాని సమీక్ష



అమరావతి (చైతన్యరథం): మొంథా తుఫాన్ తీరం దాటనున్న నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచించారు. ఆర్టీజీఎస్‌లో చంద్ర బాబు, లోకేష్ ఉదయం నుంచి కూర్చుని సూచనలు చేస్తున్నా రు. గత రెండురోజుల నుంచి అధికారులందరినీ అలెర్ట్ చేశాం. సముద్రంలో ఉన్న మత్స్యకారులను వెనక్కి పిలిపించాం. 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. సోమవారం రాత్రి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలందరినీ సురక్షిత స్థానాలకు తరలించినట్లు తెలిపారు. ప్రభుత్వం తుఫాన్‌పై ముందు జాగ్రత్తలకు అన్ని రకాలుగా సిద్ధంగా ఉందని తెలిపారు.

# పునరావాస కేంద్రాల్లో ఏర్పాట్లు పరిశీలించిన కృష్ణా జిల్లా కలెక్టర్

- అన్ని వసతులు కల్పించాలని ఆదేశం

మచిలీపట్నం (చైతన్యరథం): మొంథా తుఫాను ప్రభావం వల్ల ఏ ఒక్కరికీ ప్రాణహాని జరగరాదని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ పెడన, గుడివాడ నియోజకవర్గాలలో పర్యటన అనంత రం పామర్రు నియోజకవర్గం పామర్రు మండల కేంద్రంలోని కంచర్ల విజయలక్ష్మి భవనం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం అధికారులతో సమావేశమై తుఫాను ముందస్తు ఏర్పా ట్లపై సమీక్షించారు. మండలంలోని పూరిల్లు, పాత ఇల్లు, పడి పోయే ఇళ్లపై దృష్టి కేంద్రీకరించి అందులో నివసించే వారందరినీ పునరావాస కేంద్రంలోకి సురక్షితంగా తరలించాలన్నారు. అన్ని తాగునీటి జలాశయాలను నీటితో ముందుగానే నింపుకోవాలని తాగునీటి కొరత రాకుండా చూడాలని అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. విద్యుత్ స్తంభాలు కూలితే వెంటనే తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. విద్యుత్ రంపాలు, క్రేన్లు వంటి యంత్ర పరికరాలన్నీ కూడా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పునరావాస కేంద్రంలో మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలని, వంట వాళ్లను ముందుగా మాట్లాడుకుని సిద్ధంగా ఉంచుకోవాల న్నారు. కలెక్టర్ వెంట ఉయ్యూరు ఆర్డీవో బిఎస్ హేలా షారోన్, డీఎల్‌డీవో రాజేష్, గృహ నిర్మాణ సంస్థ ఈఈ వెంకటరావు, తహసీల్దారు రవికాంత్, ఎంపీడీవో జ్యోతి, విద్యుత్ డీఈ కె.సుంద రరావు పాల్గొన్నారు.

# ఉద్యోగ నియామకాలకు స్కిల్ టెస్ట్ వాయిదా

- వచ్చే నెల 5, 6 తేదీల్లో నిర్వహణ
- ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ రిజిస్ట్రార్ రాధికారెడ్డి

విజయవాడ(చైతన్యరథం): ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఈనెల 29, 30 తేదీలలో నిర్వహించాల్సిన సిస్టం అడ్మినిస్ట్రేటర్, కంప్యూటర్ ఆపరేటర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగ నియామకాల స్కిల్ టెస్ట్ నవంబరు 5, 6 తేదీలలో నిర్వహించటం జరుగుతుందని యూనివర్సిటీ రిజిస్టార్ వి.రాధికారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా తుపాన్ హెచ్చరికల నేప థ్యంలో చేసిన మార్పును అభ్యర్థులు గమనించాలని సూచించారు.

# నేడు, రేపు ప్రజావినతుల కార్యక్రమం రద్దు




మంగళగిరి (చైతన్యరథం): మొంథా తుఫాన్ నేపథ్యంలో టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళ, బుధవారాల్లో జరగాల్సిన ప్రజా వేదిక కార్యక్రమం రద్దు చేశారు. ఈ రెండురోజులు ఎన్టీఆర్ భవన్‌లో ఎటువంటి వినతుల స్వీకరణ ఉండదు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కార్యాలయ కార్యదర్శి పరుచూరి అశోక్‌బాబు సూచించారు.

# బస్సు ప్రమాదంపై వైసీపీ, సాక్షి దుష్ప్రచారం

- శవ రాజకీయాలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు
- విషాదాలను అందుకు వాడుకోవడం సిగ్గుచేటు
- ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ధ్వజం

మంగళగిరి (చైతన్యరథం): జగన్‌రెడ్డి నీచ శవ రాజకీయాలు పరాకాష్టకు చేరాయని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ధ్వజ మెత్తారు. ప్రభుత్వ విధానాలను విమర్శించొచ్చు..రాజకీయంగా విమర్శలు చేస్తే తప్పు లేదు.. కానీ దుర్ఘటనలు, మరణాలపై రాజకీయం చేయడం దారుణమని మండిపడ్డారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్నూల్ బస్సు యాక్సిడెంట్..అందరినీ కలిచి వేసిందన్నారు. ప్రమాదంలో మృతిచెందిన వారికి సంతాపం తెలియజేశారు. ప్రమాదం జరిగిన వెంటనే ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకుందన్నవారు. దుబాయ్‌లో ఉన్న సీఎం చంద్రబా బు వెంటనే స్పందించి మంత్రులు ఘటన స్థలానికి వెళ్లి... సహాయక చర్యలు జరిగేలా చూశారు. బాధితులకు ధైర్యం చెప్పా రు. ప్రభుత్వపరంగా అన్ని సహాయక చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. కులం, మతం, ప్రాంతం, రాజకీయ పార్టీలు అని తేడా లేకుండా స్పందించాల్సిన సమయంలో వైసీపీ మాత్రం నీచ రాజకీయాలను ఎంచుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శవ రాజకీయాలు చేయడమే వైసీపీ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కర్నూలు బస్సు ప్రమాద విషయంలో వైసీపీ, సాక్షి మీడియా అనేక తప్పుడు కథనాలు సృష్టిస్తోందని మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు కథనాలు రాస్తున్న మీడియా ఛానెల్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



### బైకర్ బెల్టు షాపులో మద్యం కొనలేదు

రాష్ట్రంలో అర్ధరాత్రి బెల్టు షాపులు నడుస్తున్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇది పూర్తిగా అవాస్తవం. చనిపోయిన బైకర్, మద్యన్ని బెల్ట్ షాప్‌లో కాదు, ప్రభుత్వ అనుమతి పొందిన లైసెన్స్‌డ్ దుకాణం నుంచే కొనుగోలు చేసినట్టు సీసీటీవీ ఫుటేజీలో ఉందన్నారు. అది కూడా రాత్రి 8 గంటలు ఆ సమ యంలో కొనుగోలు చేసినట్టు తెలుస్తోందన్నారు. నిందితుడు కొనుగోలు చేసిన షాపు రోడ్డుకు చాలా దూరంలో ఉందన్నారు. నిబంధనలు ప్రకారమే రాష్ట్రంలో మద్యం షాపులు నడుస్తు న్నాయని తెలిపారు.

### బస్సుకు పర్మిట్ లేదన్నారు

బస్సు ప్రమాదంలాంటి కష్ట కాలంలో సాయం చేయాల్సింది పోయి... అసత్య ప్రచారాలు చేయడం బాధాకరం. బస్సుకు పర్మిట్, లైసెన్స్, ఇన్సూరెన్స్ సరైనా పత్రాలు లేవని తప్పుడు కథనాలు రాస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ హయంలో కల్తీ మద్యంతో చాలామంది చనిపోయారని ఆరోపించారు. మద్యం కుంభకోణంలో వైసీపీ పార్టీ నాయకులు జైలుకు వెళ్లారని.. మద్యం కుంభకోణాలు, కల్తీ మద్యం అంశం పక్కదోవ పట్టించ డానికి కర్నూలు బస్సు ప్రమాదం ఎంచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పోలవరం కాపర్ డ్యామ్, అమరావ తిపై కూడా ఇలానే తప్పుడు ప్రచారాలు చేశారన్నారు. ఉద్యో గులకు డీఏ ఇవ్వలేదని ప్రచారం చేశారన్నారు. ప్రభుత్వ ధనం ఎలా దోచుకోవాలో వైసీపీ వాళ్లకే తెలిసిన విద్య అని.. పార్టీ కార్యకర్తను కారుతో తొక్కించిన చరిత్ర వైసీపీ పార్టీదని తీవ్రంగా విమర్శించారు. తప్పుడు ప్రచారాలు చేస్తోన్న మీడియాలపై పోలీ సులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# త్వరలో గిరిజనులకు 89,845 దోమ తెరలు

- ఎంపిక చేసిన జిల్లాల్లో పంపిణీకి చర్యలు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఎంపికచేసిన గిరిజనుల కుటుంబాల వారికి 89,845 దోమ తెరలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. దోమల ద్వారా వచ్చే మలేరియా జ్వరాల వ్యాప్తిని అరికట్టే చర్యల్లో భాగంగా దోమ తెరలను ఎంపిక చేసిన గిరిజనుల కుటుంబాలకు ఇస్తామని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. గడిచిన మూడు సంవత్సరాల్లో అధికంగా నమోదైన మలేరియా జ్వరాల కేసుల ప్రాతిపదికన అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో కలిపి ఎంపిక చేసిన 743 గ్రామాల్లోని గిరిజనులకు వీటిని అందచేస్తామని తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లాకు 26,338, అల్లూరి సీతారామరాజు జిల్లాకు 63,507 దోమ తెరలను పంపిణీ చేస్తామని తెలిపారు. వీటి ద్వారా ఎంపిక చేసిన సదరు కుటుంబాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది గిరిజనులు ప్రయోజనం పొందుతారని వెల్లడించారు. 89,845 దోమతెరల కొనుగోలుకు రూ.2.30 కోట్లు వరకు వ్యయం కావొచ్చునని అంచనా నెల రోజుల్లో గిరిజనులకు వీటిని అందచేయనున్నారు. క్రిమి సంహారక మందును వినియోగించి తయారుచేసిన ఈ దోమ తెరలు దోమలను సంహరిస్తాయి. నిదురపోయే సమయంలో సాధారణ దోమ తెరలు మాదిరిగానే వీటినీ ఉపయోగిస్తారు. వినియోగతీరును అనుసరించి ఈ దోమ తెరలు మూడేళ్ల నుంచి నాలుగేళ్ల వరకు పనిచేస్తాయని తెలిపారు.



# వైసీపీ నాయకుల భూ కబ్జాపై ఫిర్యాదు

- రీ సర్వేలో హద్దులు మార్చి ఆక్రమణ
- వీఆర్వో దందా..భూమి అక్రమ రిజిస్ట్రేషన్
- ప్రజావినతుల కార్యక్రమానికి అర్జీలు

మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమ వారం ప్రజావినతుల కార్యక్రమంలో ఏపీ కుమ్మరి శాలివాహన వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పేరేపి ఈశ్వర్, ఏపీ నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ఎరు బోతు రామనారాయణ అర్జీలు స్వీకరించారు. అనంతపురం జిల్లా బుక్కరాయ సముద్రం మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన మల్లికార్జునరెడ్డి తన సమస్యను వివరిస్తూ తమ గ్రామంలో సర్వే నెం.186-1లో 15.34 సెంట్లు భూమి ఉంది. ఈ స్థలంలో 12 సెంట్లు ప్రభుత్వం ఉంది. ఆ స్థలాన్ని వైసీపీ నాయకులు గువ్వల పెద్ద వెంకటరెడ్డి ఆయన సోదరుడు వేణుగోపాల్‌రెడ్డి కలిసి ఆక్ర మించారు. సర్వే నెం.183-3 లెటర్ కనబరిచి వెంకటరెడ్డి భార్య వెంకటలక్ష్మి పేరు మీద తప్పుడు రిజిస్ట్రేషన్ చేశారు. ఈ విషయా న్ని స్థానిక తహసీల్దార్ దృష్టికి తీసుకెళితే 186-1,186-2 లెటర్లు మాత్రమే గ్రామ కంఠంలో ఉన్నాయని చెబుతున్నారు. దీనిపై కలెక్టర్, ఆర్డీవోకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. దీంతో పాటు గ్రామ ప్రజల కోసం వేసిన తాగునీటి బోరును కూడా ఆక్రమించి గ్రామస్థులను ఇబ్బంది పెడుతున్నాడు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

కర్నూలు జిల్లా కోడుమూరు మండలం వర్కూరు గ్రామానికి చెందిన చెన్నరాయుడు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.91/3, 941లో య.3 భూమి ఉంది. గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు రీసర్వేలో తనకు రావలసిన ఎకరం 28 సెంట్ల భూమి కేటాయించకుండా తన హద్దులను మార్చి వారి పొలంలో కలుపుకున్నారు. దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యా దు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం ఎస్.లింగందిన్నె గ్రామానికి చెందిన రామచంద్రుడు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో య.1.65 సెంట్లు భూమి ఉంది. కొను గోలు చేసి తమ ఆధీనంలో ఉంచుకున్నాను. కానీ తమ అన్న అయ్యన్న ఈ భూమిని దౌర్జన్యంగా ఆక్రమించి తమ కొడుకు పేరున రిజిస్ట్రేషన్ చేశాడు. తమను పొలానికి రానివ్వకుండా అడ్డు కుంటున్నారు. దీనిపై స్థానిక



పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా ఆయనకే మద్దతు పలుకుతున్నారు. వారిపై చర్యలు తీసుకుని తన భూమిని తమకు ఇప్పించాలని కోరాడు.

పల్నాడు జిల్లా కారెంపూడికి చెందిన రామ కోటేశ్వరరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలోని సర్వే నెం. 234/1, 234/3, 234/4, 234/5లలో మొత్తం సుమారు య. 1.47 సెంట్ల భూమి తమ తండ్రి నుంచి వారసత్వంగా సక్రమిం చింది. గతంలో తమ గ్రామంలో వీఆర్వోగా పనిచేసిన పలిశెట్టి వెంకటేశ్వర్లు అలియాస్ కొండ తన అధికారం దుర్వినియోగం చేసి తమ భూమిని తన బంధువులు పలిశెట్టి కొండలరావు, పలి శెట్టి దుర్గప్రసాద్ పేర్లపై తప్పుడు రీతిలో రిజిస్ట్రేషన్ చేయించు కున్నాడు. ఆన్‌లైన్ రికార్డుల్లో తాము సొంతంగా సాగు చేస్తున్న 0.37 సెంట్ల భూమిని తమకు ఉన్న సర్వే నెంబర్ల నుంచి తొలగించాడు. దీనిపై రెవెన్యూ అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సమస్యను పరిష్కరించాలని కోరాడు.

కడపకు చెందిన సాంబశివయ్య గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. చిన్నాచౌకు గ్రామంలో సర్వే నంబర్ 98/1లో ఉన్న 0.5 సెంట్ల ప్రభుత్వ భూమిని ప్రభుత్వ ఉద్యోగులు కబ్జా చేశారు. ప్రొద్దుటూరులో గవర్నమెంట్ హాస్పిటల్‌లో నర్సుగా పనిచేస్తున్న సుగు ణమ్మ, మైదుకూరు పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఆమె కుమారుడు ఇద్దరు కలిసి భూమిని ఆక్రమించి అక్కడ కట్టడాలు ప్రారంభించారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించు కోలేదు. వారిపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరాడు.

ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం కవులూరు గ్రామానికి చెందిన సరస్వతి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తమ తల్లిపేరుపై య.1.26 సెంట్లు భూమి ఉంది. తాము ఐదుగురు సంతానం. తమ తల్లిదండ్రులు మరణా నంతరం తమ అన్నయ్యలు భూమి తమకు చెందకుండా మోసం చేసి స్వాధీనం చేసుకున్నారు. గతంలో పసుపు కుంకుమ కింద 40 సెంట్ల భూమి ఇచ్చారు. ఆ భూమిని తమ అనుమతి లేకుండా అమ్మేశారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్క రించాలని కోరారు.

సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం సానేవారిపల్లె గ్రామానికి చెందిన శ్రీరాములు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలోని సర్వే నంబర్లు 291-1, 290-2, 290-3లో ఉన్న భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తు న్నాను. అయితే రాములు, శ్రీను, రవణమ్మ, లోక లక్ష్మీనారాయణ అనే వ్యక్తులు కలిసి తనపై దాడి చేసి భూమిని బలవంతంగా ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారు. దీనిపై పలుమార్లు అధికారు లకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. భూమి సంబంధించిన హక్కులు పత్రాలు తమ వద్ద ఉన్నాయి. కావునా తమయందు దయవుంచి వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

వైఎస్ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం కనపల్లె గ్రామానికి చెందిన సుబ్బరాయుడు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం. 392లో 10 సెంట్ల స్థలం ఉంది. దీంట్లో 5 సెంట్ల స్థలం దూళ్ళ రామిరెడ్డి, శివారెడ్డిలు కబ్జా చేశారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించు కోలేదు. వారి ఆక్రమణలో ఉన్న తమ స్థలానికి హద్దులు నిర్ధారించి తగిన చర్యలు తీసుకుని తన భూమిని తమకు అప్పగించాలని కోరాడు.

ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెంకి చెందిన సత్యనారా యణ, భారతి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో రిజిస్ట్రార్ కార్యాలయం ద్వారా 448 చ.గ. స్థలాన్ని సక్రమంగా కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాం. తాము ఎన్ఆర్ఐలు కావడం వల్ల విదేశాల్లో ఉన్న సమయంలో జంగ నారాయణరెడ్డి తన అనుచరులతో కలిసి ఆ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించి తమ పేరుతో ఉన్న ఆస్తిని ఆయన పేరుపై వచ్చేలా రికార్డులు మార్పించుకున్నాడు. తమ సొంత స్థలంలోకి వెళ్లేందుకు కూడా అడ్డంకులు సృష్టిస్తున్నారు. సమ స్యను పరిష్కరించాలని కోరారు.

# తుపానుపై ప్రజలకు ముందస్తు సమాచారం అందించండి



## ప్రత్యేక అధికారులతో జరిగిన సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం, (చైతన్యరథం): మొంథా తుపాను ముప్పు ముంచుకొస్తున్న నేపథ్యంలో శ్రీకాకుళం, మన్యం, కోనసీమ జిల్లాల అధికారులతో సోమవారం ఫోనుల్లో మాట్లాడారు. చేపట్టాల్సిన చర్యలపై ఆయన పలు సూచనలు జారీ చేశారు. "తుపానుపై అధికారులు అప్రమత్తం గా ఉండాలి. ఎటువంటి పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొ నేందుకు ముందస్తు ప్రణాళికతో సిద్ధం కావాలి. అన్నిమండల, డివిజన్ కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలకు ఎప్ప టికప్పుడు ముందస్తు సమాచారం అందేలా చూడాలి. రోడ్లపై చెట్లు కూలితే వెంటనే తొలగించేలా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పునరావాస శిబిరాల సమాచారం ఎప్పటికప్పుడు ప్రజలకు అందించాలన్నారు. తాగునీటి సరఫరా పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి భోజనం ఇతర ఆహారం పానీయాలు అందించాలని ఆదేశించారు. ప్రాణ , ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. జిల్లాలకు నియమించిన ప్రత్యేక అధికారులతో ఎప్పటికప్పుడు ఫోన్లో మాట్లాడి తుఫాన్ ప్రభావ పరిస్థితులను మంత్రి పర్యవేక్షిస్తున్నారు. రక్షిత తాగు నీరు, పాలు, ఔషధాలు సమకూర్చాలి. గాలుల తీవ్రతకు విద్యు త్ స్తం భాలు పడిపోతే వెం టనే పునరుద్ధరిం చాలి మొంథా తుపాను ప్రభవావం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ప్రమత్తం చేస్తోం దని అన్నారు. వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలి. యంత్రాంగం సిద్ధంగా ఉన్నందున ప్రజలు ఆదోళన చెందవద్దు అన్నారు. గాలుల తీవ్రతకు విద్యు త్ స్తం భాలు పడిపోతే వెం టనే పునరుద్ధరించాలి దేశించారు. అదేవిధంగా రైతులు శాస్త్ర వేత్తల సూచనుల, మార్గదర్శికాలు పాటించాలని అన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృం దాలు సన్న ద్ధం గా ఉన్నాయని ప్రజలకు కావాల్సిన వసతులను పునరావాస కేంద్రాల్లో ఏర్పా టు చేశామని అన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని సూచించారు.



# తుపానుపై అపోహలు సృష్టించొద్దు

## సోషల్ మీడియాకు ఉయ్యూరు మునిసిపల్ చైర్మన్ పిలుపు

ఉయ్యూరు, (చైతన్యరథం): మెంథా తుఫాను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని చర్యలు చేపట్టామని ఉయ్యూరు మున్సిపల్ చైర్మన్ వల్లభ నేని సత్యనారాయణ వెల్లడించారు. ఉయ్యూరు మున్సిపల్ కార్యాలయంలో టౌన్ అధికారులు, ఉయ్యూరు మండల అధికారులతో చైర్మన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ మున్సిపల్ కమిషనర్ రామారావు తోపాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. తుఫాన్ ను ఎదుర్కొనేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం సంభవించకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. మంచినీటి సరఫరాకు ఎలాంటి అవాంతరం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశించారు. ప్రజలు వదంతులు నమ్మవద్దని అధికారులు సూచించిన సూచనలను అనుసరించి మాత్రమే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. తుపాను పట్ల ఎవరు సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేయవద్దని చైర్మన్ కోరారు.

# నెల్లూరులో ముందస్తు జాగ్రత్త చర్యలు



నెల్లూరు, (చైతన్యరథం): మొంథా తుఫాన్ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని నెల్లూరు సిటీ 47వ డివిజన్‌లో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు, టీడీడీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో, 47వ డివిజన్ టిడిపి ఇన్‌చార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ సారథ్యంలో సోమవారం చెట్లు, కొమ్మలను తొలగించే కార్యక్రమం జరిగింది. విద్యుత్ విభాగం ఏఈ రమణ పర్యవేక్షణలో, విరిగిన చెట్లు, వాలిన స్తంభాలు, వేలాడే వైర్లను సరిచేయడం, విద్యుత్ సరఫరా నిరంతరంగా కొనసాగించే చర్యలు చేపట్టారు. వాలిన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు సురక్షితంగా ఉండేలా పనులు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది విజిల్ రెడ్డి (లైన్ ఇన్స్పెక్టర్), షరీఫ్, శివ, జమాల్, శ్రీనివాసులు, పెంచలయ్య, శరత్, రమణ, అంకయ్య, అశోక్, నిరంజన్ పాల్గొన్నారు. మున్సిపల్ సిబ్బంది శానిటరీ సూపర్వైజర్ ఆశీర్వాదం, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి, సానిటరీ సెక్రటరీ మోసెస్ పర్యవేక్షణలో విద్యుత్ శాఖ వారు తొలగించిన చెట్లు కొమ్మలను తక్షణమే అడ్డు తొలగించారు. మేస్త్రీలు విజయ్, శేఖర్, బి.మోసెస్ సహకరించారు. పొలిటికల్ టీం సభ్యుడు, నెల్లూరు సిటీ మైనార్టీ సెక్రటరీ మహాభాష, టీడీపీ నాయకులు నీలకంఠం, మునికృష్ణ తదితరులు ఫీల్డ్‌లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.

# పునరావాస ఏర్పాట్లలో సహకరించండి



ఉయ్యూరు, (చైతన్యరథం): మెంథా తుఫాను నేపథ్యంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున, ప్రమాదాలు నివారించే చర్యలలో భాగంగా మీరు వివిధ సందర్భాల్లో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను, హోర్డింగులను తొలగించాలని ఉయ్యూరు సీఐ ప్రజలకు పిలుపునిచ్చారు. బలహీనమైన నిర్మాణాల్లో నివాసం ఉంటున్న వారు ప్రభుత్వ శాఖల సూచనలకు అనుగుణంగా తక్షణమే అక్కడి నుండి ఖాళీ చేయాలని సూచించారు. వారంతా ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు చేరుకోవాలని కోరారు. అలాగే పునరావస ఏర్పాట్లులోఉన్న ప్రభుత్వ శాఖల వారికి సహకరించాలని కోరారు.

# ఆపత్కాలంలో ప్రజలకు అండగా ఉండాలి

## అధికారులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపు

గుంటూరు, (చైతన్యరథం): తుఫాన్ దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అదే విధంగా పునరావాస కేంద్రాల గురించి ప్రజలకు సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. ఈ విపత్కర సమయంలో ఈ పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవలందించాలని కోరారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గంలో మొంథా తుఫాను ప్రభావం పై ముందస్తు చర్యలు, ప్రజలకు కల్పించవలసిన పునరావాస కేంద్రాలు, వరద ప్రభావిత ప్రాంతాల పరిస్థితులపై నోడల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, విద్యుత్ శాఖ, తహసీల్దార్, ట్రాఫిక్ పోలీసులు తదితర శాఖాధికారులతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... గుంటూరు పశ్చిమ నియోజకవర్గ డివిజన్‌ల వారీగా పునరావాస కేంద్రాలను సిద్ధం చేసి, వాటిలో అవసరమైన సదుపాయాలు సక్రమంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. తుఫాను ప్రభావాన్ని తగ్గించేందుకు మున్సిపల్, పోలీస్, ట్రాఫిక్, ఫైర్, విద్యుత్ శాఖలతో సమన్వయం కలిగి ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశించారు. ప్రజల భద్రత కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు సహాయం అందించేందుకు ఎన్డీయే కూటమి నేతలు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని గళ్ళా మాధవి కోరారు. ట్రాఫిక్ సమస్యలపై కూడా ఆమె ప్రత్యేక దృష్టి సారించి, తుపాను సమయంలో నగరంలో ట్రాఫిక్ జామ్‌లు రాకుండా, చిన్న వాహనాలు నిర్లక్ష్యంగా నడపకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాల సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం రాకుండా కమాండ్ కంట్రోల్ రూమ్ పర్యవేక్షణను బలోపేతం చేయాలని, ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు.





# మొంథా ముప్పుపై అంతటా అప్రమత్తం

## అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వెల్లడి




అనపర్తి, (చైతన్యరథం): తుఫాన్ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అనపర్తి శాసనసభ్యుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. పూర్తి సన్నద్ధతతో ఉండాలని అధికారులను ఆదేశించారు. అనపర్తి ఎంపీడీఓ కార్యాలయంలో మొంథా తుఫాన్ పభావం అధికంగా ఉంటుందన్న వాతావరణం శాఖ హెచ్చరికల నేపథ్యంలో తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చేసిన ఏర్పాట్లు గురించి అనపర్తి నియోజకవర్గం మండలం స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సలహాలు,సూచనలు చేశారు.

ఈ సందర్భంగా అనపర్తి శాసనసభ్యుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దూసుకొస్తున్న మొంథా తుపాను తీవ్రత దృశ్య రాష్ట్ర ప్రభుత్వం చాలా అప్రమత్తంగా ఉండి, ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటునానమన్నారు. దానిలో భాగంగానే తుఫాను ప్రభావం మొదలవుతుందనేది అంచనా ఉన్న నేపథ్యంలో సోమవారం అనపర్తి నియోజకవర్గంలో నాలుగు మండలాల కు సంబంధించి అధికారులు ఏ విధంగా అప్రమత్తం అయ్యారు, ఏ విధంగా ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉన్నారనే దానిపైన సమీక్ష నిర్వహించారు.

అనపర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ సమీక్ష నిర్వహించుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నాలుగు మండల అధికారులు ఒక టీం గా ఏర్పడి ప్రభుత్వ సూచనలు మేరకు్ల కలెక్టర్ మార్గ నిర్దేశాలకు అందరూఅప్రమత్తంగా ఉన్నామన్నామన్నారు. కొన్ని కొన్ని సూచనలు సలహాలను వారికి కూడా చేశారు. తప్పనిసరిగా ఈ నాలుగు రోజులు అధికారులతో పాటు కూటమి నాయకులంతా ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతరం పర్యవేక్షణ చేసి ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు నియోజకవర్గంలో తలెత్తకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నామన్నామన్నారు. ముఖ్యంగా ఏదైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటువంటి పకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వాటి విషయంలో సహాయక చర్యలు చేపట్టడంలో గాని, ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడంలో గాని ఆయన ముందుండే చెయ్యి. 1996లో కోనసీమలో ఏర్పడినటువంటి వరదలు నాటి నుంచి విశాఖపట్నంలో గాని, తర్వాత ఏర్పడిన ప్రకృతి వైపరీత్యాల విషయంలో వారు తీసుకున్న శ్రద్ధ గాని వారు చేపట్టిన సహాయక చర్యలు గాని తీసుకున్న జాగ్రత్తలు గానీ ఇవన్నీ అందరికీ తెలిసినవే, పక్క రాష్ట్రాలకు సమస్యలు వచ్చినప్పుడు కూడా ఇక్కడ ఆంధ్రప్రదేశ్ నుంచి టీమ్స్ ను పంపించి సహాయక చర్యలు చేపట్టిన సందర్భాలు ప్రజలందరికీ తెలుసన్నారు. అటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు దీనిని బాధ్యతగా తీసుకొని బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని, అధికారులు కూడా సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు. తప్పనిసరిగా ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఎంపీడీఓ లు, తహసీల్దార్ లు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ముప్పు తప్పే వరకూ కనిపెట్టుకుని ఉండాలి

## అధికారులకు పార్టీ శ్రేణులకు పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పిలుపు



పెనమలూరు, (చైతన్యరథం): మొంథా తుఫాన్ ప్రభావంపై కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో పెనమలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అధికారులు ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు ఇచ్చారు. తుఫాన్ ప్రభావం వల్ల 100 నుండి 120 కిమీ వేగంగా గాలులు వీస్తాయని, వర్షపాతం కూడా అధికంగా ఉంటుందని వాతావరణశాఖ అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుని, వర్షపాతం ఎక్కడ ఉంటుందో అక్కడి నుండి వర్షపునీరు ప్రధానడ్రైన్లకు వెళ్లేలా, ప్రధాన రహదారులపై చెట్లు విరిగి ప్రయాణ సౌకర్యాలు దెబ్బతినేలా ఉంటాయని, కరెంటు వైర్లు తెగిపడి విద్యుత్ అంతరాయం, కరెంటు తీగల వల్ల ప్రాణ నష్టం వంటి అంశాల పట్ల యుద్ధ ప్రాతిపదికన మెరుగుపరిచేలా నీటి పారుదల శాఖ, వ్యవసాయ శాఖ, ఉపాధి హామీ శాఖలతో రెవెన్యూ అధికారులు విద్యుత్ అధికారులు, పోలీసుశాఖ సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ స్పష్టం చేశారు. ఉయ్యూరు మండలం అన్ని గ్రామాల్లో క్షేత్ర స్థాయి పరిశీలన ద్వారా తుఫాను ప్రభావం వలన నష్టపోతాయనుకున్న గృహాలలో ప్రజలను ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించి కావలసిన భోజనం ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్, రోడ్ల వెంబడి రాజకీయ పార్టీల హోర్డింగ్స్, ఇతర తాత్కాలిక రేకుల నిర్మాణాలు , కూరగాయల షాపుల నిర్వాహకులకు తుఫాను ప్రభావం తెలియచేసి ప్రయాణికుల ప్రాణాలకు నష్టం జరగకుండా నిర్మాణాలు తొలగించేలా చూడాలని చెప్పారు. వైద్య అధికారులు కూడా గ్రామంలో నర్సింగ్, ఆశావర్కర్లు, సిబ్బంది తో నిరంతర పరిశీలన చేస్తూ గర్భిణులకు, ఇతర సాధారణ వ్యాధులకు కావలసిన అంశాలలో ప్రజలకు ఉండేలా సిద్ధంగా ఉండాలనీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్ స్పష్టం చేశారు గ్రామ స్థాయి అధికారులు సిబ్బంది గ్రామాల్లో 72 గంటల పాటు క్షేత్ర స్థాయిలో ఉండాలన్నారు. మండల స్థాయి అధికారులు కూడా మండల ప్రధాన కేంద్రంలో ఉంటూ ఇతర శాఖల అధికారుల సమన్వయంతో ఎక్కడైనా ప్రజలు నాయకులు ప్రజాప్రతినిధులు కోరిన సహాయాన్ని అందించేలా కృషి చేయాలని, వర్షపాతం వలన గ్రామాల్లో గతంలో ఎటువంటి ఇబ్బందులు జరిగాయో రైతుల ద్వారా తెలుసుకుని ముందస్తు ప్రణాళికల ద్వారా నష్ట నివారణకు కృషి చేయాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గడచిన రోజు నుండే ముంతా తుఫాన్ ప్రభావంపై సమీక్షలు నిర్వహించి పూర్తి స్థాయిలో నష్ట నివారణకు ఆదేశాలు ఇచ్చారని, సమష్టి కృషి ద్వారా ప్రజలకు భరోసా కల్పిస్తూ అండగా ఉండమని అధికారులను ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# విపత్తు సమయంలో సమన్వయంతో పని చేయండి



## సమావేశంలో నిడదవోలు టీడీపీ ఇన్చార్జి శేషారావు పిలుపు

నిడదవోలు, (చైతన్యరథం): ముంచుకొస్తున్న మొంథా తుఫాను కారణంగా నిడదవోలు నియోజకవర్గం కూటమి నాయకులతో నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం వేలివెన్ను గ్రామంలో రైతు సంఘ భవనంలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్, మాజీ శాసనసభ్యుడు, నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు సమావేశమయ్యారు. గ్రామాలు పట్టణంలో తుఫాన్ కారణంగా ఎటువంటి విపత్కర పరిస్థితి తలెత్తిన వెంటనే అధికారి యాంత్రంగంతో సమన్వయం చేసుకుని సమస్యను పరిష్కరించాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనిచేయాలని కూటమి నాయకులు,కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి పట్టణ, మండల, గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జనానికి ఇబ్బందులు లేకుండా చూడండి

## తుపాను దృష్ట్యా అధికారులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు దిశానిర్దేశం



చిలకలూరిపేట (చైతన్యరథం): " 'మొంథా' వాయుగుండం తీవ్రత దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎదురయ్యే సమస్యల్ని ముందే గ్రహించి పరిష్కరించాలని, వ్యవసాయ, రెవెన్యూ, విద్యుత్ విభాగాల సమన్వయంతో పనిచేసి, ప్రజాజీవనానికి ఇబ్బంది లేకుండా చూడాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అధికారులకు సూచించారు.

**ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి**

రాష్ట్రంపై వాయుగుండం ప్రభావం అధికంగా ఉండే అవకాశాలున్నందున కూటమిప్రభుత్వం ఇప్పటికే సమగ్ర చర్యలు చేపట్టిందని, తుపాను ఎఫెక్ట్ అధికంగా ఉండే జిల్లాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేకాధికారులను నియమించి, ఆర్టీజీఎస్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంతో పాటు పల్నాడు జిల్లాపై తుపాను ప్రభావాన్ని అంచనా వేస్తూ, అధికారులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించి, భోజన.. వసతి ఏర్పాట్లు చేయాలని, ముందు జాగ్రత్తగా ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా మూసివేయాలని ఆయన సూచించారు. నియోజకవర్గంలోని వాగులు పొంగి రాకపోకలకు అంతరాయం ఏర్పడి ప్రమాదాలకు అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు ప్రయాణాలకు దూరంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. తుపాను ధాటికి నేలకొరిగే ఉద్యాన, వాణిజ్య పంటల నష్టపరిహార అంచనాలపై వ్యవసాయ సిబ్బంది వేగంగా స్పందించాలని ప్రత్తిపాటి ఆదేశించారు. రైతులకు సకాలంలో ప్రభుత్వ పరిహారం అందిస్తే, వారికి మేలు కలుగుతుందన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, గాలికి నేలకొరికే అవకాశమున్న స్తంభాలను వెంటనే తొలగించి, కొత్తవి ఏర్పాటు చేయాలని, విద్యుత్ తీగలకు సమీపంగా ఉండే చెట్లను, కొమ్మలను తొలగించాలని ఆయన సూచించారు. పట్టణ శివారు ప్రాంతాల్లో నీరు నిలవకుండా, వర్షపు నీరు ఎప్పటికప్పుడు వెళ్లిపోయేలా మున్సిపల్ సిబ్బంది డ్రైనేజ్ లను శుభ్రం చేయాలన్నారు. ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలని, తుఫాను తీవ్రత తగ్గి, వాతావరణం చక్కబడే వరకు ఇళ్లలోనే ఉండాలని ప్రత్తిపాటి సూచించారు.

# ముంచుకొస్తున్న ముప్పు మొంథా

## అంతా అప్రమత్తంగా ఉండాలని గొల్ల నరసింహా యాదవ్ పిలుపు



తిరుపతి, (చైతన్యరథం): మొంథా తుఫాన్ వేగంగా దూసుకొస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆంధ్ర ప్రదేశ్ యాదవ సంక్షేమ, అభివృద్ధి సంస్థ చైర్మన్, తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ వాయుగుండం క్రమంగా బలపడి, అక్టోబర్ 28 రాత్రి మచిలీపట్నం, కాకినాడ మధ్య తీరాన్ని తాకే అవకాశం ఉందని తెలిపారు. తీర ప్రాంత ప్రజలు, మత్స్యకారులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం హై అలర్ట్‌లో ఉందని, సహాయ బృందాలు సిద్ధంగా ఉన్నాయని ఆయన వెల్లడించారు. రానున్న 48 గంటల్లో భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అవసరం లేకుండా ప్రయాణాలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఇంతలో, చంద్రగిరి నియోజకవర్గంలో స్వర్ణముఖి నదిలో ఈతకు వెళ్లి మృతి చెందిన నలుగురు బాలుర ఘటనపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, మృతదేహాల శోధనలో అహర్నిశలు శ్రమించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తూ, తుఫాన్ నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ సూచనలను ఖచ్చితంగా పాటించాలని నరసింహ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

# మైనారిటీల సర్వతోముఖాభివృద్ధికి రోడ్ మ్యాప్

**సంక్షేమ, అభివృద్ధి ఫలాల అమలుకు త్వరలో నూతన కమిటీ**

**కూటమి ప్రభుత్వంలోనే మైనారిటీల ఆర్థిక ప్రగతి**

**అర్హులైన మైనారిటీలందరికీ విరివిగా రుణాలు**

**మైనారిటీ శాఖ సమావేశంలో అసెంబ్లీ మైనారిటీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్**



గుంటూరు, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో మైనారిటీల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామని, సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో దీని కోసం రోడ్ మ్యాప్ రూపొందిస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. సోమవారం స్థానిక అసెంబ్లీలో మైనారిటీ శాఖ, లీడ్ బ్యాంక్ అధికారులతో నసీర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మైనారిటీలకు అమలవుతున్న సంక్షేమ ఫలాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. మైనారిటీలకు అందాల్సిన పథకాల అమలుకు త్వరలో అధికారులతో నూతన కమిటీని ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇమామ్ లు, మౌజన్లకు గౌరవ వేతనం నిధులు అందించామని తెలిపారు. రాష్ట్రంలో ఎంత మంది ఇమామ్ లు, మౌజన్లు ఉన్నారని, వీరి అర్హతకు ప్రామాణికమేమిటని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో మైనారిటీ జూనియర్, డిగ్రీ కాలేజీల్లో విద్యార్థులు, లెక్చరర్ల సంఖ్యపై ఆరా తీశారు. ఎక్కడెక్కడ సిబ్బంది అవసరమో గుర్తించి వివరాలు అందజేయాలని సూచించారు. 2014-19 మధ్య కాలంలో మైనారిటీలకు ఎంత వరకు రుణాలిచ్చారు ? ఆ తర్వాత ఎంత మంజూరు చేశారో నివేదిక సమర్పించాలని లీడ్ బ్యాంక్ అధికారులను కోరారు. మైనారిటీలకు విరివిగా రుణాలివ్వాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. అనంతరం బీఆర్ అంబేద్కర్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ స్కీమ్ కు 2014-19 మధ్య కేటాయించిన నిధులు, అనంతరం మంజూరైన వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. తెలంగాణలో మైనారిటీలకు అమలవుతున్న పథకాలు వివరాలు ఇవ్వాలన్నారు. కేంద్ర నుంచి మైనారిటీలకు వచ్చే పథకాలపై ఆరా తీస్తూనే.. ఆయా పథకాలను రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న విధానంపై ఆరా తీశారు. సీడ్ యాప్ ద్వారా నమోదైన నిరుద్యోగుల్లో ఎంత మందికి ఇప్పటి వరకు శిక్షణ కల్పించిన వివరాలు తెలియజేయాలన్నారు. వక్ఫ్ బోర్డు సమస్యలతోపాటు మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అందించిన రుణాలపై నివేదిక ఇవ్వాలని సూచించారు. బీసీ -ఈల సర్టిఫికెట్ల జారీలో అర్హతకు ఎలాంటి ప్రమాణాలు పాటిస్తున్నారో తెలియజేయాలన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మైనారిటీల సంఖ్య ఎంత ఉంది, రాష్ట్రంలో ఇప్పటి వరకు మైనారిటీలకు ఎంత ఖర్చు చేశారనే విషయాలపై ఆరా తీశారు. హజ్ యాత్రికులకు అర్హత, అకామిడేషన్ వంటి వివరాలు సమర్పించాలని కోరారు.

# సాగర్ మూడవ జోన్‌కు కూటమి హయాంలో సాగునీటి విప్లవం



**నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు**

గన్నవరం (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 3వ జోన్‌కు ఆగస్టులోనే సాగర్ వరద జలాలు రావటం సాగునీటి విప్లవమని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం సాగర్ వరద జలాలను పూర్తిస్థాయిలో విడుదల చేసిన నేపథ్యంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ పరిధిలోని బాపులపాడు మేజర్ చివరి ఆయకట్టుకు చేరుకున్న నేపథ్యంలో ఈరోజు ఉదయం బాపులపాడు మండలం సింగన్నగూడెం గ్రామంలో బాపులపాడు మేజర్ 14వ కిలోమీటర్ దిగువున కోమటికుంట చెరువు, తుమ్మలకుంట చెరువుకు విడుదలవుతున్న సాగర్ జలాలను నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మల్లవల్లి నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి రాంబాబు, నూజివీడు ఎన్.ఎస్.పి. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. సీతారావమ్మ, రంగన్నగూడెం ఉప సర్పంచ్ బెజవాడ వెంకటకృష్ణారావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... గన్నవరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు విశేష కృషి వలన నియోజకవర్గంలోని చిట్ట చివరి ప్రాంతమైన బాపులపాడు మేజర్ కు సాగర్ వరద జలాలు పూర్తిస్థాయిలో వచ్చాయని ఈ నీటిని వృధా కాకుండా ఆయకట్టు దారులు సద్వినియోగం చేసుకొని చెరువులను నింపుకొని భూగర్భ జలాలను పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు. ఇప్పటివరకు నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ లో 250 పై చిలుకు చెరువులను సాగర్ వరద జలాలతో నింపడం జరిగిందని బాపులపాడు డిస్ట్రిబ్యూటరీ కమిటీ పరిధిలో ఎగువన ఉన్న 15 చెరువులను సాగర్ వరద జలాలతో నింపడం జరిగిందని ఇంకా ఆయకట్టు లోని రేమల్లె, వేలేరు నీటి సంఘాల పరిధిలో చెరువులు నింపవలసి ఉందని కాలువ ఎగువ బాగాన ఉన్న సాగునీటి సంఘాల ప్రతినిధులు, రైతులు యూటీల దగ్గర నీటి వృధాని అరికట్టి వరద జలాలు చివర ప్రాంతానికి చేరుకోవటానికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆయకట్టులో రాబోయే రెండు రోజుల్లో మొంతా తుఫాన్ తో అధిక వర్షాలు పడే అవకాశం ఉన్నందున నీటి సంఘాల అధ్యక్షులు, ఆయకట్టుదారులు అప్రమత్తంగా ఉండి చెరువులకు, కాలువలకు గండ్లు పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రంగన్నగూడెం నీటి సంఘం ఉపాధ్యక్షులు బత్తుల సాంబశివరావు, నీటి సంఘాల ప్రతినిధులు అక్కినేని ధర్మరాజు, మరీదు వీరాంజనేయులు, అక్కినేని కృష్ణాజీ, చలమాల శేషయ్య, తమ్మిశెట్టి రంగారావు, అక్కినేని సత్య ప్రసాద్, ఎన్.ఎస్.పి. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధప్రాతిపదికన కండలేరు స్పిల్‌వే దిగువ మరమ్మతులు

**వరద నేపథ్యంలో జాగ్రత్తలు, ఆరు ప్రొక్లెయిన్లతో వాగుల్లో పూడిక, చెట్లు తొలగింపు, ఎలాంటి పరిస్థితులను అయినా ఎదుర్కొంటాం, ప్రజలకు అందుబాటులో అధికారులు, టీడీపీ కేడర్, పొదలకూరు మండలం పర్వతాపురంలో పనులను స్వయంగా పర్యవేక్షించిన సర్వే పల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెల్లడి**



సర్వేపల్లి, (చైతన్యరథం): పొదలకూరు మండలం పులికల్లు పంచాయతీ పరిధిలోని పర్వతాపురం వద్ద వాగులో పూడికతీత పనులను సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పరిశీలించారు. కండలేరు జలాశయానికి వరద ముప్పు ఉన్న నేపథ్యంలో అధికారులు, టీడీపీ నాయకులు ప్రజల భద్రత కోసం ఎప్పటికప్పుడు పరిశీలనలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. మోంథా తుఫాన్ ప్రభావంతో కండలేరు జలాశయానికి ఇన్‌ఫ్లో పెరిగే అవకాశం ఉందని, ఇప్పటికే జలాశయం నిండుకుండలా మారిందని ఆయన పేర్కొన్నారు. వరద ప్రవాహం మరింత పెరిగితే స్పిల్ వే గేట్లు తెరవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, ఆ సమయంలో నీరు పర్వతాపురం, పులికల్లు, అంకుపల్లి, వావింటపర్తి మీదుగా కండలేరు వాగులో కలుస్తుందని వివరించారు. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో రెండు రోజుల క్రితమే స్పిల్ వేను పరిశీలించి కలెక్టర్ హిమాన్ష్ శుక్లాకు పరిస్థితిని వివరించామని, వెంటనే స్పందించిన కలెక్టర్ ఆరు ప్రొక్లెయిన్లను నియమించి వాగుల్లో పూడిక, చెట్లు తొలగించే పనులు ప్రారంభించారని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని ఆయన అభినందించారు. గత వైసీపీ పాలనలో ఈ సమస్యలను ఎవరూ పట్టించుకోలేదని, ఇరిగేషన్ శాఖను మూతవేసినట్లే ప్రవర్తించారని సోమిరెడ్డి విమర్శించారు. 50 వేల క్యూసెక్కుల వరదనీరు దిగువకు వదిలితే గ్రామాలకు ముప్పు పొంచి ఉందని, అలాంటి పరిస్థితులు రాకుండా ఉండేందుకు స్పిల్ వే నుంచి కండలేరు వాగు వరకు నీటి ప్రవాహం సాఫీగా సాగేందుకు రూ. 95 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. ఆ నిధులు మంజూరైతే వాగులను వెడల్పు చేయడం, అవసరమైన నిర్మాణాలు చేపట్టడం వంటి పనులు యుద్ధప్రాతిపదికన చేస్తామని ఆయన చెప్పారు. వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ప్రజాప్రయోజనాలను కూటమి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజల ప్రాణాలతో ముడిపడిన అంశాన్ని కూడా గత ప్రభుత్వం పట్టించుకోలేదని తీవ్ర విమర్శలు చేసిన ఆయన, తుఫాన్ నేపథ్యంలో అధికారులు, పార్టీ నాయకులు, టీడీపీ కేడర్



ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యవేక్షణలో అన్ని జిల్లాల అధికారులను అలర్ట్ చేస్తున్నారని, ప్రతి జిల్లాకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని పర్యవేక్షణ కోసం నియమించినట్లు వివరించారు. ప్రజల కోసం ఎప్పుడూ సిద్ధంగా ఉండాలనే ఉద్దేశంతో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నివాసంలో ఫంక్షన్ ఉన్నా, దానిని వదిలేసి తన నియోజకవర్గంలోనే పర్యటిస్తున్నానని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వెల్లడించారు.

# సంక్షోభాన్ని సమర్ధవంతంగా ఎదుర్కొంటాం

**తుపానుపై సమీక్షా సమావేశంలో నెల్లూరు రూరల్ టీడీపీ నేత గిరిధర్‌రెడ్డి**




నెల్లూరు రూరల్, (చైతన్యరథం): నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నెల్లూరు రూరల్ మండలం అధ్యక్షుడు బూడిద విజయకుమార్ అధ్యక్షతన మొంథా తుఫాన్ కు తీసుకోవలసిన జాగ్రత్త చర్యలు మరియు రైతులకు యూరియా పంపిణీ పై వివిధ శాఖల అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలూ టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. నియోజకవర్గంలో నెల్లూరు రూరల్ మండలంలో మొంథా తుఫాన్ పై అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఎటువంటి సమస్య ఉన్న ఎప్పుడూ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం అందుబాటులో ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతు పక్షపాత ప్రభుత్వంగా ఉంటూ, ఎక్కడ కూడా యూరియా కొరత లేకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతి రైతుకు యూరియాను అందచేస్తున్నారన్నారు. ప్రతి రైతుకు యూరియా అందించడమే నెల్లూరు రూరల్ శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఏకైక లక్ష్యమన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దన్నారు. ప్రతి రైతుకు సరిపడా యూరియా అందుబాటులో ఉందన్నారు. కార్యక్రమంలో నెల్లూరు రూరల్ మండల ముఖ్యనాయకులు, నెల్లూరు రూరల్ ఎమ్మార్వో, ఎం.డి.ఓ., డి.టి., మండల అగ్రికల్చర్ ఆఫీసర్, ఎలక్ట్రికల్ ఎ.డి., ఎ.ఇ.లు, ఇరిగేషన్ ఏ.ఈ., పంచాయతీ రాజ్ ఎ.ఇ., ఆర్.బ్ల్యూ.ఎస్. ఎ.ఇ., వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.



ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయంలో 52 మంది లబ్ధిదారులకు 60 లక్షల 99 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు

# జైత్రయాత్రగా ముఖ్యమంత్రి చంద్రబాబు యుఏఈ పర్యటన



అమరావతి, (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు యుఏఈ పర్యటన, మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన జైత్రయాత్రలా సాగిందని. రాష్ట్రం అభివృద్ధి చెందకూడదని వైసీపీ ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా రాష్ట్రాభివృద్దే అజెండా ప్రజల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా చంద్రబాబు నేతృత్వంలోని తమ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తెలిపారు అమరావతిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓవైపు ముఖ్యమంత్రి యుఏఈ లో పెట్టుబడి వేట కొనసాగిస్తుంటే మరోవైపు ఆస్ట్రేలియాలో రాష్ట్రానికి పెట్టుబడుల జాతర తీసుకువచ్చేందుకు చంద్రబాబు లోకేష్ శ్రమిస్తున్నారని ఆయన తెలిపారు. వీరు పడుతున్న శ్రమ వలనే నేడు విశాఖకు 15 బిలియన్ డాలర్లతో ఏఐ సిటీ ఏర్పాటుకు గూగుల్ ముందుకొచ్చిందని ఆయన తెలిపారు. వైసీపీ చేయలేని అభివృద్ధి, తీసుకురాలేనన్ని పెట్టుబడులు, పరిశ్రమలను ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని తమ కూటమి ప్రభుత్వం తీసుకువస్తుందని ఆయన తెలిపారు. ప్రజల ఆశయాల సాధన కోసం, ఉద్యోగ సృష్టి కోసం, రాష్ట్ర ప్రగతి కోసం కూటమి ప్రభుత్వం ప్రతీ రోజూ కృషి చేస్తోందని. కానీ ప్రజలకు మంచి జరగడం జగన్ కు ఇష్టం లేకనే చంద్రబాబుపై తమ ఓటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తూ, బురద జల్లడమే పనిగా పెట్టుకున్నాడని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనువైన వాతావరణాన్ని వివరించి ప్రముఖ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారని, దుబాయ్, అబుదాబీ వంటి దేశాల్లో పర్యటించి రాష్ట్రంలో రియల్ ఎస్టేట్, హౌసింగ్ రంగాల్లో పెట్టుబడి అవకాశాలపై అనేక కంపెనీల ప్రతినిధులతో చర్చించారని ఆయన తెలిపారు షరఫ్ గ్రూప్, ట్రాన్స్ వరల్డ్ గ్రూప్, బుర్జీల్ హెూల్డింగ్స్, మస్టార్, అగియా, లులూ, ఏడిఎన్‌ఓసీ వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులతో లాజిస్టిక్స్, ఆరోగ్యరంగం, షిప్ బిల్డింగ్, మైనింగ్ రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై మాట్లాడారని ఆయన తెలిపారు. ఏపీలో దేశంలోనే అతిపెద్ద 1,054 కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతం ఉందని, పోర్టులు, రహదారులు, ఎయిర్ కనెక్టివిటీ తో పాటు సబ్బీ కేబుల్ లాండింగ్ స్టేషన్లో ఉన్న రాష్ట్రం కావడం వల్ల పెట్టుబడులకు ఇది అత్యంత అనుకూలమైన గమ్యం అవుతుందని వివరించి ఆహ్వానించారని ఆయన తెలిపారు అమరావతి విశాఖపట్నం తిరుపతి వంటి నరాలు సాంకేతిక ఇన్నోవేషన్ పరిశ్రమల కేంద్రాలుగా ఎదుగుతాయని గ్రీన్ ఎనర్జీ గ్రీన్ హైడ్రోజన్ డేటా సెంటర్లు ఎలక్ట్రానిక్స్ ఐటి రంగాలలో పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వం సపోర్ట్ ఇస్తుందని పారిశ్రామికవేత్త లకు వివరించారని ఆయన తెలిపారు ప్రపంచ పెట్టుబడిదారులు రాష్ట్రం అందించే స్థిరమైన పాలన పారి దర్శక విధానాలపై విశ్వాసం ఉంచుతున్నారని చెప్పారు రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటుకు భూమి నీరు విద్యుత్తు నైపుణ్య కలిగిన మానవ వనరులు సమృద్ధిగా ఉన్న అని ప్రజెంటేషన్ ఇచ్చారని ఆయన తెలిపారు విశాఖలో నవంబర్ 14,15 న జరగబోయే సిఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని యూఏఈ లోని పారిశ్రామికవేత్తలను ప్రభుత్వ పరిధిలో ఆహ్వానించారని ఆయన తెలిపారు.



# నాడు పరదాల్లో పాలన.. నేడు ప్రజల వద్దకు ప్రభుత్వం!



**ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**

కదిరి, (చైతన్యరథం): కదిరి పట్టణం ఆర్డీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రారంభించిన ప్రజా పరిష్కార వేదికకు విశేష స్పందన లభిస్తుంది. ప్రజాదర్బార్‌కు నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. గత ప్రభుత్వంలో సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన వారిని బారికేడ్లతో నిలువరించి అనేక ఇబ్బందులకు గురిచేశారని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. నేడు ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరిని నేరుగా కలిసి విజ్ఞప్తులను స్వీకరించడంతో పాటు ఆయా సమస్యల పరిష్కారానికి సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తున్నామని చెప్పారు. కలెక్టర్ శ్యాం ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ నిర్వహించిన కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవో వివిఎస్ శర్మ, కదిరి ఎమ్మార్వో, అన్ని డిపార్ట్మెంట్లకు చెందిన అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అమడగూరులో వైసీపీకి ఎదురుదెబ్బ

పుట్టపర్తి, (చైతన్యరథం): అమడగూరు మండలం చినగాని పల్లి పంచాయతీ ఆకులవాండ్లపల్లికి చెందిన 20 కుటుంబాలు వైసీపీని వీడి పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సమక్షంలో టీడీపీలోకి చేరాయి. వారికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివృద్ధి కోసం పనిచేస్తున్న తీరు, స్థానికంగా ఎమ్మెల్యే సింధూర రెడ్డి పని తీరు మెచ్చి టీడీపీలో చేరామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.



రొళ్ల మండలం రత్నగిరిలో. 7.50.లక్షల ఎంపీ నిధులతో బస్ షెల్టర్ నిర్మాణానికి భూమి పూజ చేసి రాజ్యాంగ సృష్టికర్త, డాక్టర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బీకే పార్థసారథి



పుట్టపర్తి పట్టణంలోని మెయిన్ రోడ్డులో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు, విద్యుత్ తీగల క్రమబద్ధీకరణ పనులను పరిశీలించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

# ఘనంగా డాక్టర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రాం విగ్రహాల ఆవిష్కరణ

## పెద్ద ఎత్తున పాల్గొన్న ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు

మడకశిం, (చైతన్యరథం): రొళ్ళ మండలం రత్నగిరి గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన, మడకశిర పట్టణం బేగార్లపల్లిలో డాక్టర్ బీఆర్ అంబేద్కం, బాబూ జగజీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో రాష్ట్రంలోని 14 మంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.వారిలో మడకశిర ఎమ్మెల్యే టీటీడీ పాలక మండలి సభ్యులు ఎమ్మెస్ రాజు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, చిత్తూరు పార్లమెంట్ సభ్యుడు దగ్గుమళ్ల ప్రసాద్ రావు, హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బీకే పార్థసారథి, నందిగామ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, రైల్వే కోడూరు విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్, పామూరు ఎమ్మెల్యే అసెంబ్లీ ఎస్సీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ కుమార్‌రాజా, శ్రీకాకుళం ఎమ్మెల్సీ గ్రీష్మ, పార్వతిపురం ఎమ్మెల్యే భువనేలా విజయ్ చంద్ర, పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్, చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, నంది కొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పాల్గొన్నారు. బడుగు బలహీనవర్గాలు, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే హరిత విప్లవం సాక్షిగా సుదీర్ఘంగా పార్లమెంట్ సభ్యులుగా హెూం మంత్రిగా పనిచేసి పాకిస్తాన్ పై యుద్ధంలో భారత్ విజయం సాధించడానికి కీలక పాత్ర పోషించిన బాబూ జగజీవన్ రామ్ అడుగుజాడల్లో వారి ఆశయాలను కొనసాగించే విధంగా తెలుగుదేశం పార్టీని ఏర్పాటు జరిగిందని వక్తలు పేర్కొన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాలకు అవకాశాలు కల్పిస్తే వారి అడుగుజాడల్లోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవకాశాలు కల్పించినందుకు ఇంతమంది ప్రజాప్రతినిధులుగా సభ వేదికపై కూర్చోవడం జరిగిందని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి గూగుల్ సంస్థను తెస్తే గూగుల్ సంస్థ వల్ల రాష్ట్రానికి మేలు జరుగుతుందని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని సంతోషపడకుండా జగన్మోహన్ రెడ్డి విమర్శిస్తున్నారని ధ్వజమెత్తారు. గూగుల్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడం గోలీలాట ఆడడం అనుకున్నావా జగన్ అని నిలదీశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనే వ్యక్తి భారతదేశంలో పుట్టి ఉండి ఉండకపోయుంటే ఈ దేశంలో పవిత్రమైన భారత రాజ్యాంగం తయారేయ్యేది కాదన్నారు. కులాలు మతాలు ప్రాంతాలకతీతంగా సమాన హక్కుల్ని కల్పించిన మహెూన్నతుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. అన్ని గ్రంథాలకు కలిసి మొక్కాల్సిన ఏకైక గ్రంథం భారత రాజ్యాంగం అన్నారు. అందరి తలరాతలు మార్చింది భారత రాజ్యాంగమన్నారు. వివక్షను అణిచివేసి నవ సమాజం కోసం చిన్నప్పటి నుంచి పోరాట పటిమను ఉగ్గుపాలతో అవపాశమ పట్టి దళిత ధీరుడు జగ్జీవన్‌రావమ్ అన్నారు. స్వతంత్రం కోసం పోరాటం చేసి ఇప్పటికి ప్రపంచంలో ఆయన రికార్డును బద్దలు కొట్టే బ్రతికున్నంత కాలం కేంద్రమంత్రి పార్లమెంట్ సభ్యులు బాబు జగజీవన్ రామ్ రికార్డును ప్రపంచంలో ఎవరు అధిగమించలేరన్నారు. ఆ ఇద్దరి మహెూన్నత నేతల విగ్రహాలను దళిత సమాజం అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయాలన్నారు. వారి చరిత్రను భావితరాలకు తెలియాలంటే విగ్రహాలు ఆవిష్కరించాలన్నారు. మహిళల కోసం బీసీల కోసం అణగారిన వర్గాల కోసం పరితపించిన వ్యక్తి మనందరి హక్కులను భారత రాజ్యాంగంలో పొందపరచిన వ్యక్తి ఇంతమంది శాసనసభ్యులయం ఎంపీలయం శాసనమండలి సభ్యులయ్యామంటే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భిక్ష ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రజలు ఆశీస్సులు ఇచ్చి మాకు అర్హత కలిగించిన దేవుడు అంబేద్కర్ అయితే మాకు అవకాశం కల్పించిన దేవుడు చంద్రబాబు నాయుడుఅన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆయన స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కొనియాడారు. పార్టీ పెట్టిన తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అనేక రుగ్మతలు తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థ, కాల్మొక్కుతా, నీబాంచన్ వంటి నీచ సంస్కృతినీ, చెప్పులు చేత్తో పట్టుకొని దొరల ముందు పోయే సంస్కృతిని కూకటివేళ్లతో సహా పెకిలించింది అన్న నందమూరి తారక రామారావు గారని అన్నారు. డాక్టర్ సుధాకర్ అడిగిన పాపానికి రోడ్డుమీద కొట్టి చంపింది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎమ్మెల్సీ అనంత బాబు దళిత డ్రైవర్ను చంపి డోర్ డెలివరీ చేస్తే పార్టీ నుండి ఎటువంటి చర్య తీసుకోకుండా ఇప్పటికే ఎమ్మెల్సీగా కొని సాగిస్తున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ దళిత సంక్షేమం బీసీల సంక్షేమం అంబేద్కర్, జగజీవన్ రామ్ ఆశయాలు గాని లేదా జ్యోతిరావు పూలే ఆశయాలతో పనిచేసే పార్టీ తెలుగుదేశం పార్టీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒక్కలిక కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మున్సిపల్ చైర్మన్, మండల కన్వీనర్లు సింగల్ విండో అధ్యక్షులు అన్ని అనుబంధ కమిటీ నాయకులు డైరెక్టర్లు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





సీక్రెట్‌గా వీడియోలు తీసిన ప్రియుడు..

## మరో ప్రియుడితో కలిసి హత్య చేసిన ప్రియురాలు

ఢిల్లీకి చెందిన 32 ఏళ్ల రమేష్ కేశ్ మీనా అనుమానాస్పద మృతి కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. రమేష్ ఫైర్ యాక్సిడెంట్ కారణంగా చనిపో లేదని పోలీసుల దర్యాప్తులో తేలింది. ప్రియురాలే పక్కా ప్లాన్‌తో అతడ్ని మర్డర్ చేయించినట్లు వెల్లడైంది. రమేష్ దగ్గర ఉన్న తన ప్రైవేట్ వీడియోల కోసమే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు పరిశీలిస్తే తిమార్‌పూర్‌లోని గాంధీ విహార్‌కు చెందిన రమేష్ యూపీ ఎస్సీకి ప్రిపేర్ అవుతున్నాడు. కొన్ని నెలల క్రితం అతడికి 21 ఏళ్ల అమ్రితతో పరిచయం అయింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. గాంధీ విహార్‌లో ఓ ఫ్లాట్ అద్దెకు తీసుకుని సహజీవనం మొదలెట్టారు. ఇద్దరూ ఏకాంతంగా గడిపిన దృశ్యాలను రమేష్ సీక్రెట్‌గా వీడియోలు తీశాడు. వాటిని హార్డ్ డిస్క్‌లో దాచి పెట్టాడు. ఈ విషయం అమ్రిత కు తెలిసింది. రమేష్‌ను నిలదీసింది. వీడియోలు డిలీట్ చేయాలని కోరింది. అతడు ఇందుకు ఒప్పుకోలేదు. అమ్రిత ఎంత బతిమాలినా కూడా రమేష్ మనసు కరగలేదు. దీంతో ఈ విషయాన్ని అమిత్ర తన మాజీ ప్రియుడు సుమిత్ కశ్యప్‌కు చెప్పింది. అమ్రిత చెప్పింది విని సుమిత్ కోపం కట్టలు తెంచుకుంది. ఇద్దరూ కలిసి రమేష్‌ను మర్డర్ చేయాలని డిసైడ్ అయ్యారు. ఇందుకోసం పక్కాప్లాన్ వేశారు. సుమిత్ తన స్నేహితుడు సందీప్ కుమార్ సాయం తీసుకు న్నాడు. అక్టోబర్ 5 రాత్రి సుమిత్, సందీప్.. రమేష్ ఫ్లాట్‌కు వెళ్లారు. అతడ్ని కొట్టి, గొంతు నులిమి చంపేశారు. తర్వాత మృతదేహంపై నూనె, నెయ్యి, వైన్ పోశా రు. సుమిత్ గ్యాస్ సిలిండర్ ఆన్ చేసి రమేష్ తల దగ్గర పెట్టాడు. సిగరెట్లు కాల్చే లైటర్ అంటించి డెడ్ బాడీకి కొద్దిదూరంలో పెట్టాడు. రమేష్‌కు సంబంధించిన రెండు ల్యాప్‌ట్యాప్‌లు, హార్డ్ డిస్క్ లు తీసుకుని ఇద్దరూ అక్కడినుంచి బయటకు వచ్చేశారు. గంట తర్వాత సిలిండర్ నుంచి లీక్ అయిన గ్యాస్ ఆ లైటర్‌ను తాకగానే బ్లాస్ట్ జరిగింది. ఇల్లు మొత్తం కాలిపో యింది. పోలీసులు మొదట దీన్ని అగ్నిప్రమాదం అనుకు న్నారు. అయితే రమేష్ తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేయటంతో అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 18వ తేదీన అమ్రితను అరెస్ట్ చేసి విచారించారు. అసలు విషయం బయటపడింది. మిగిలిన ఇద్దరు నిందితులను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు.

# రెండో దశ 12 రాష్ట్రాలు, యూటీలు

- ఎస్ఐఆర్‌పై ఈసీ కీలక ప్రకటన

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఎన్నికల జాబితాలలో సవరణలను చేపట్టనున్నట్టు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ ప్రకటించారు. సోమవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆ వివరాలను సీఈసీ వెల్లడించారు. రెండో విడతలో 9 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉంటాయని చెప్పారు. వీటిలో పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, మధ్య ప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి.వివిధ రాష్ట్రాల్లోని ఓటర్ల జాబితాను నవీకరించడం, ధృవీకరించడం, అనర్హులైన ఓటర్లను తొలగించడం, నిజమైన ఓటర్లను మాత్రమే జాబితాలో ఉంచడానికి ఎన్నికల కమిషన్ ఈ ప్రక్రియ చేపడుతోంది. ఎన్నికల జాబితా క్వాలిటీపై ప్రతి ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు లేవనెత్తుతున్నందున ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టడం అవసరమైందని సీఈసీ చెప్పారు. 1951 నుంచి 2004 వరకూ 8 సార్లు




ఎస్ఐఆర్ నిర్వహిం చామని,చివరిసారిగా 21 ఏళ్ల క్రితం 2002–2004 మధ్య చేపట్టామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల బిహార్‌లో తొలి విడత ఎస్ఐఆర్ పూర్తి చేసినట్టు చెప్పారు. ఎస్ఐఆర్ ఫేజ్–2 షెడ్యూల్‌ను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 28 నుంచి నవంబర్ 3 వరకూ ప్రింటింగ్/ ట్రైనింగ్ ఉంటుంది. నవంబర్ 4 నుంచి డిసెంబర్ 4 వరకూ హౌస్ టు హౌస్ ఎన్యూమరేషన్ ఫేజ్ ఉంటుంది. హియరింగ్/వెరిఫికేషన్ ప్రక్రి య డిసెంబర్ 9 నుంచి 2026 జనవరి 31 వరకూ జరుగుతుంది. 2026 ఫిబ్రవరి 7న తుది ఎన్నికల జాబితా విడుదలవుతుంది.

### తొమ్మిది రాష్ట్రాలతో పాటు యూటీలు

రెండో విడత ఎస్ఐఆర్ జరుగనున్న రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, తమిళనాడు, గోవా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, గుజరాత్, కేరళ, రాజస్థాన్ ఉన్నాయి. కేంద్రపాలిత ప్రాంతాల్లో అండమాన్ నికోబార్ ఐలాండ్స్, లక్షద్వీప్, పుదుచ్చేరి ఉన్నాయి.

# తదుపరి సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు కొత్త ప్రధాన నాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియామకం కానున్నారు. ఆయన పేరును సీజేఐ భూషణ్ రామకృష్ణ గవాయ్ కేంద్రా నికి సిఫారసు చేశారు. జస్టిస్ సూర్యకాంత్ పేరును ఒక లేఖలో కేంద్ర న్యాయశాఖ మంత్రికి ఆయన తెలియజేశారు. గవాయ్ వారసుడి ఎన్నిక ప్రక్రియను కేంద్ర ఇటీవల ప్రారంభించిన నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. నిబంధనల ప్రకారం సుప్రీంకోర్టు సీనియర్ జడ్జిని సీజేఐ పదవికి ఎంపిక చేస్తారు. ప్రస్తుతం అత్యున్నత న్యాయస్థానంలో జస్టిస్ కాంత్ సీనియర్ మోస్ట్ న్యాయమూర్తిగా ఉన్నారు. గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో దేశ 53వ సీజేఐగా జస్టిస్ కాంత్ బాధ్యతలు చేపడతారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో ఉంటారు.



### జస్టిస్ సూర్యకాంత్ ఎవరు?

హర్యానాలోని హిస్సార్‌లో 1962 ఫిబ్రవరి 10న జస్టిస్ సూర్యకాంత్ జన్మించారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. 370వ అధికరణ రద్దు, భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, అవినీతి, పర్యావరణం, లింగ సమానత్వం వంటి కీలక తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో ఆయన ఉన్నారు. ఎన్నికల జవాబుదారీతనంపై తన నిబద్ధతను చాటుకుంటూ బీహార్ ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది వివరాలను వెల్లడించాలని ఇటీవల ఎన్నికల కమిషన్‌ను ఆయన ఆదేశించారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్‌తో సహా బార్ అసోసియేషన్లలో మూడింట ఒక వంతు సీట్లు మహిళలకు రిజర్వ్ చేయాలని చారిత్రక ఆదేశాలు సైతం ఇచ్చారు. 2022లో ప్రధాని నరేంద్ర మోదీ పంజాబ్ పర్యటనలో భద్రతా లోపాలపై దర్యాప్తునకు ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించిన ధర్మాసనంలోనూ ఉన్నారు. రక్షణ బలగాలకు ఓఆర్ఓపీ స్కీమ్‌ను సైతం ఆయన ధ్రువీకరించారు. పెగాసస్ స్పైవేర్ కేసు విచారణ ధర్మాసనంలోనూ జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు.

# లాయర్‌పై కోర్టు ధిక్కారణ చర్యలకు సుప్రీం నిరాకరణ

న్యూఢిల్లీ: భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై ఇటీవల షూ విసిరేందుకు ప్రయత్నించిన లాయర్‌పై కోర్టు ధిక్కార చర్యలు చేపట్టేందుకు అనుమతించేది లేదని సుప్రీంకోర్టు సోమవారం నాడు పేర్కొంది. ఈ విషయంపై సీజేఐ ఎలాంటి కేసు నమోదు చేయలేదని, లాయర్‌పై చర్యలు తీసుకోవదానికి సీజేఐ విముఖత చూపించా రని తెలిపింది. లాయర్‌పై కోర్టు ధిక్కారణ చర్యలు తీసుకోవాలని కోరుతూ సుప్రీంకోర్టు బార్ అసోసి యేషన్ ఇటీవల పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చితో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. కోర్టు ధిక్కార



నోటీసు జారీ చేయడం వల్ల సీజేఐపై షూ విసిరిన లాయర్‌కు అనవసర ప్రాధాన్యత ఇచ్చినట్టు అవుతుందని, ఈ ఘటన దానంతటదే సద్దుమణుగుతుందని సుప్రీంకోర్టు ధర్మాసనం అభిప్రాయ పడింది. విష్ణుమూర్తి విగ్రహానికి సంబంధించిన ఒక కేసులో సీజేఐ వ్యాఖ్యలకు నిరసనగా రాకేష్ కిషోర్ అనే అడ్వకేట్ అక్టోబర్ 6న ఆయనపై షూ విసిరే దుకు ప్రయత్నించారు. భద్రతా సిబ్బంది అతన్ని అడ్డుకుని బయటకు పంపారు. సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదంటూ రాకేష్ కిషోర్ నినాదాలు చేశారు. కోర్టులో నినాదాలు చేయడం, షూ విసిరడం కోర్టు ధిక్కారణ కిందకు వస్తుందని, అయితే దీనిపై చట్టం ప్రకారం ముందు కు వెళ్లడం అనేది సంబంధిత న్యాయమూర్తిపైే ఆధారపడి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలను పరిశీలిస్తామని కూడా తెలిపింది.

# డిజిటల్ ఆరెస్ట్ మోసాలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన

- సీబీఐ దర్యాప్తు అవకాశం

ఢిల్లీ: దేశవ్యాప్తంగా పెరుగుతున్న 'డిజిటల్ అరెస్ట్' మోసాలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మోసాల్లో డిజిటల్ కేటుగాళ్లు.. తమను తాము పోలీసు, సీబీఐ, ఈడీ అధికారులుగా ప్రదర్శిం చుకుని తప్పుడు కోర్టు ఆదేశాలు చూపించి అమాయ కుల నుంచి డబ్బు దోచేస్తున్నారు. ఈ సైబర్ క్రైమ్‌లు 'సిస్టమ్‌లో ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి' అని సుప్రీంకోర్టు హెచ్చరించింది. సుమోటోగా కేసును విచారణకు తీసుకున్న జస్టిస్ సూర్యకాంత్, జయమల్య బాగ్చీలతో కూడిన బెంచ్, అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. ఈ మోసాలకు సంబంధించి తమ పరిధిలో నమోదైన ఎఫ్ఐఆర్‌ల వివరాలు, దర్యాప్తు పురోగతి, ఫిర్యాదుల సంఖ్య వంటి సమాచారాన్ని అందించాలని కోర్టు రాష్ట్రాల్నీ, యూటీలను ఆదేశించింది. నవంబర్ 3న మరోసారి విచార ణ జరుపుతామని చెప్పింది. ఈ అంశం మీద సీబీఐ దర్యాప్తు చేపట్టాలా,



లేదా? అనే అంశంపై కోర్టు నిర్ణయాన్ని వెలువరించనుం ది. ఈ క్రైమ్‌లు పాన్-ఇండి యా స్థాయిలో, అంతర్జాతీయ లింకులతో (మయన్మార్, థాయ్‌లాండ్ నుంచి) జరుగుతున్నాయని గుర్తించి, అన్ని కేసులను సీబీఐకు అప్పగించే అవకాశం ఉందని సూచించింది. సీబీఐకు ఈ కేసులను డీల్ చేయడానికి అదనపు వనరులు, సైబర్ ఎక్స్‌పర్టులు అవసరమా? అని కూడా కోర్టు ప్రశ్నించింది. సీబీఐ ప్రతినిధి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కొన్ని కేసులపై ఇప్పటికే దర్యాప్తు జరుగుతోందని కోర్టుకు తెలిపారు. ఈ మోసాలు ప్రత్యేకించి సీనియర్ సిటిజన్స్‌ను లక్ష్యంగా చేసుకుంటున్నాయి. ఉదాహరణకు హర్యానా అంబాలాలో ఒక వృద్ధ దంపతుల నుంచి రూ.1.05 కోట్లు మోసం చేసిన కేసు (సెప్టెంబర్ 2025) ఆధారంగా కోర్టు స్పందించింది.

### వీధికుక్కల అంశంపై సంచలన వ్యాఖ్యలు

ఢిల్లీ: వీధికుక్కల అంశంపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. వీధి కుక్కల ఉన్మాదం భారత ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో దెబ్బ తీసిందని వ్యాఖ్యానించింది. వీధి కుక్కలు మానవులపై చేసే క్రూరత్వం గురించి ఏమంటారు..? అని పిటిషనర్లను ధర్మాసనం ప్రశ్నించింది. కుక్కల దాడులు పెరగడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొంది. ఇలాంటి సంఘటనలు నిరంతరం జరుగుతున్నాయని విచారం వ్యక్తం చేసింది. మన దేశాన్ని విదేశీయులు కించపరిచేలా మాట్లాడటానికి కుక్కల బెడద కూడా కారణమని వ్యాఖ్యలు చేసింది. సుప్రీం నియమాలను అమలుచేసే చర్యలపై అఫిడవిట్లు సమర్పించని.. రాష్ట్రాల సీఎస్‌లకు సుప్రీంకోర్టు సమన్లు జారీ చేస్తున్నట్లు జస్టిస్ విక్రమ్‌నాథ్ తెలిపారు. పశ్చిమబెంగాల్, తెలంగాణ మినహా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల చీఫ్ సెక్రటరీలకు సుప్రీంకోర్టు సమన్లు జారీ చేసింది. కేంద్రపాలిత ప్రాంతాలు తమ ఆదేశాల.. అమలు వివరాలను అఫిడవిట్ రూపంలో సమర్పించాలని ఆదేశించారు. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేశారు. అఫిడవిట్లను ఎందుకు సమర్పించలేదో వివరణ ఇవ్వాలని సీఎస్‌లను ఆదేశించింది.

# భారత్‌పై విషం చిమ్మిన యూనస్

- వివాదం రేపిన గిఫ్ట్

ఢాకా: ఈశాన్య భారత రాష్ట్రాలపై పదేపదే విషం కక్కే బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్ మరోసారి వివాదం రేపారు. వక్రీకరించిన బంగ్లా మ్యాప్‌ను పాక్ సైనిక ఉన్నతాధికారికి బహూకరించారు. ఈ మ్యాప్‌లో భారత భూభాగానికి చెందిన అస్సోం, తదిర ఈశాన్య ప్రాంతాలను బంగ్లాదేశ్‌లో భాగంగా చిత్రీకరించారు. యూనస్ బంగ్లా తాత్కాలిక పగ్గాలు చేపట్టినప్పటి నుంచి పాక్‌కు చేరువవుతూ చైనాకు వంతపాడుతున్నారు. ఈ క్రమంలోనే పాకిస్థాన్ జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ చైర్‌పర్సన్ జనరల్ సాహిర్ షంషాద్ మీర్జా ఇటీవల బంగ్లాలో పర్యటించారు. యూనస్-మీర్జా భేటీ సందర్భంగా Art of Triumph: Bangladesh new dawn అనే పుస్తకాన్ని మీర్జాకు యూనస్ బహూకరించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను యూనస్ ట్వీట్ చేశారు. ఈ బుక్ కవర్ పేజీపై వక్రీకరించిన బంగ్లా మ్యాప్ ఉంది. భారత్‌కు చెందిన ఏడు ఈశాన్య రాష్ట్రాలు ఇందులో చోటుచేసుకున్నాయి 2024 సంవత్సరం జూలైలో బంగ్లాదేశ్‌లో జరిగిన విద్యార్థి ఉద్యమంపై ఈ బుక్ రాశారు. నాటి విద్యార్థుల హింసాత్మక నిరసనలతోనే షేక్ హసీనా సర్కార్ కూలిపోయింది. భారతదేశ ఈశాన్య ప్రాంతంలోని ఏడు రాష్ట్రాలను సెవెన్ సిస్టర్స్ అని అంటారు. ఇటీవల చైనాలో పర్యటించిన యూనస్ ఈ ప్రాంతంలో తామే సముద్ర రక్షకులమని పేర్కొన్నారు. తమ ప్రాంతంలో చైనా ప్రభావాన్ని విస్తరించాలని, బంగ్లాదేశ్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని కూడా వ్యాఖ్యానించారు. దీనిపై భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చికెన్ నెక్ కారిడార్ అనేది బంగ్లా, భూటాన్, భారత్, మయన్మార్, శ్రీలంక, థాయిలాండ్‌తో బిమ్స్‌టెక్ కూటమిలోని దేశాలకు కనెక్టివిటీ హబ్ అని తెలిపారు. నేపాల్, భూటాన్, మయన్మార్, భారత్ మీదుగా బంగ్లా వస్తువులను చేరవేసే ట్రాన్స్‌షిప్‌మెంట్ ఒప్పందాన్ని కూడా భారత్ రద్దు చేసింది. ఈ నేపథ్యంలో ఏడు ఈశాన్య రాష్ట్రాలున్న బంగ్లా మ్యాప్‌ను పాక్ సైనికాధికారికి యూనస్ బహూకరించడం మరోసారి వివాదాస్పదమైంది. దీనిపై భారత్ ఇంకా స్పందించాల్సి ఉంది.







## దక్షిణ చైనా సముద్రంలో కూలిన అమెరికా విమానం, హెలికాప్టర్

దక్షిణ చైనా సముద్రంలో అమెరికా నావికాదళానికి చెందిన రెండు వైమానిక వాహనాలు గంటల వ్యవధిలో కుప్పకూలిపోయాయి. ఈ వరుస ప్రమాదాలు యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించాయి. అక్టోబర్ 26, 2025 సాయంత్రం 2:45 గంటలకు మొదటగా MH-60R సీహాక్ హెలికాప్టర్ దక్షిణ చైనా సముద్రంలో కూలిపోయింది. తర్వాత గం. 3:15కు ఎఫ్ఏ-18ఎఫ్ సూపర్ హార్నెట్ ఫైటర్ జెట్ సముద్రంలో కుప్పకూలింది. ప్రమాదానికి గురైన, నావికా విమానం, హెలికాప్టర్ రెండూ యూఎస్ఎస్ నిమిట్జ్ షిప్ నుండి ఆపరేట్ చేస్తున్నవి కావడం విశేషం. ఇవి 'బ్యాటిల్ క్యాట్స్' (హెచ్ఎస్ ఎం-73), 'ఫైటింగ్ రెడ్‌కాక్స్' (వీఎఫ్ఏ-22) స్క్వాడ్రన్‌లకు చెంది నవి. అయితే, ప్రమాద సమయంలో హెలికాప్టర్‌లో ఉన్న ముగ్గురు సిబ్బంది, ఫైటర్ జెట్‌లో ఉన్న ఇద్దరు పైలెట్లను సురక్షితంగా కాపాడగలిగారు. పైలెట్లు సముద్రంలోకి దూకి ప్రాణాలు కాపాడుకున్నారని, సాధారణ ఆపరేషన్ల సమయంలో జరిగిన ఈ ఘటనలపై విచారణ జరుగుతోందని అమెరికా పసిఫిక్ ఫ్లీట్ అధికారులు ప్రకటించారు. అయితే, ప్రమాదాలకు కారణాలు ఇంకా తెలియ రాలేదు. దక్షిణ చైనా సముద్రం.. చైనా, ఇతర దేశాల మధ్య వివాదాలకు కారణమైన ప్రాంతం. అమెరికా ఇక్కడ స్వేచ్ఛా వాతావరణాన్ని కల్పించేందుకు ఆపరేషన్లు నిర్వహిస్తోంది.

## చైనా-అమెరికా రాజీ

### 100% టారిఫ్ ముప్పు లేనట్టే..

చైనా-అమెరికా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుతున్నాయి. మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లో జరిగిన రెండు రోజుల చర్చల తర్వాత, ఇరు దేశాల మధ్య ట్రేడ్ పరిస్థితులు సానుకూలంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ చర్చల్లో చైనా, అమెరికా కొత్త వాణిజ్య ఒప్పందంపై ప్రాథమిక ఏకాభిప్రాయానికి వచ్చాయి. చైనా మంత్రి లిఫెంగ్, అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్, వాణిజ్య ప్రతినిధి జేమీసన్ గ్రీర్ నేతృత్వంలోని బృందం మధ్య జరిగిన చర్చలు ఫలప్రదమయ్యాయని ఇరు దేశాలు ప్రకటించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య అక్టోబర్ 30న దక్షిణ కొరియాలో జరగనున్న సమావేశానికి ముందు జరిగిన ఈ చర్చలు ఇరువురి నేతల మధ్య సానుకూల వాతావరణాన్ని కల్పించాయి.

## రష్యాలో భారత్ యూరియా కర్మాగారం



భారతదేశంలో యూరియా కొరతను నివారించడానికి భారతీయ ఎరువుల తయారీ కంపెనీలు వినూత్నంగా ఆలోచించాయి. ముడిసరకు అధికంగా లభించే రష్యాలోనే ఏకంగా కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాయి. యూరియా సరఫరాపై చైనా ఆంక్షలు విధించడంతో గుణపాఠం నేర్చుకున్న కంపెనీలు రష్యాలో తొలిసారిగా సొంతంగా కర్మాగారాన్ని నిర్మించనున్నాయి. యూరియా కర్మాగారంపై పుతిన్ పర్యటనలో ప్రకటించే అవకాశం ఉంది.

## చైనా వెళ్లే వారికి గుడ్ న్యూస్.. ఐదేళ్ల తర్వాత ఫ్లైట్

భారత్ నుంచి చైనా వెళ్లే వారికి ఓ గుడ్ న్యూస్ వచ్చింది. ఐదేళ్ల తర్వాత ఈ రెండు దేశాల మధ్య నేరుగా విమాన సర్వీసులు తిరిగి ప్రారంభమయ్యాయి. ఇండిగోకు చెందిన ఓ ఫ్లైట్ 176 మంది ప్రయాణికులతో ఆదివారం పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతా ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నుంచి చైనాలోని గ్వాంగ్జౌకు వెళ్లింది. ఈ పరిణామం భారత విమానయాన రంగంలోఒక చారిత్రక మైలురాయి అని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) అభివర్ణించింది. 2020 మార్చి వరకు రెండు దేశాల మధ్య నేరుగా విమానాలు నడిచాయి. ఆ తర్వాత కోవిడ్ వ్యాప్తితో ఇరు దేశాల మధ్య విమాన సర్వీసులు పూర్తిగా ఆగిపోయాయి. గల్వాన్ ఘర్షణల పరిణామాలు, ఇతర నియంత్రణ సమస్యల కారణంగా సర్వీసుల పునరుద్ధరణలో జాప్యం జరిగింది. నేరుగా విమాన సర్వీసులను తిరిగి ప్రారంభించేందుకు కొంత కాలంగా ఇరుదేశాలు పలు దఫాలుగా చర్చలు జరిపాయి. సుదీర్ఘ చర్చల అనంతరం ఈ విమాన సేవలను పునరుద్ధరించేందుకు ఇరుదేశాలు అంగీకరించాయి. ఇదే విషయాన్ని భారత విదేశాంగ శాఖ తెలిపింది. ఈ క్రమంలోనే ఆదివారం తొలి విమానం చైనాకు టేకాఫ్ తీసుకుంది. దీంతో ప్రయాణ, వాణిజ్య సంబంధాలు తిరిగి సాధారణ స్థితికి చేరుకోవడంలో ఇదొక సానుకూల ముందడుగుగా నిపుణులు భావిస్తున్నారు. చైనాలోని ప్రధాన వాణిజ్య కేంద్రమైన గ్వాంగ్జౌ నగరానికి భారత్ నుంచి వ్యాపారులు, వాణిజ్య వేత్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో వెళుతుంటారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ, కోల్‌కతా నుంచి గ్వాంగ్జౌకు నేరుగా విమానాలు నడపనుండటం ఎంతో కీలకం కానుంది. అలానే ఎగుమతిదారులకు రవాణా సౌకర్యాలు సులభతరం కానున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. దీంతో విద్యార్థులకు ఉపశమనం కలగనుంది.


# రష్యా అణు క్షిపణి ప్రత్యేకతలు ఇవే



మాస్కో: ప్రపంచంలోనే తొలిసారిగా.. అణు శక్తితో దూసుకెళ్లే క్రూయిజ్ క్షిపణిని రష్యా పరీక్షించింది! ప్రపంచంలో ఏ మూలనున్న లక్ష్యాన్నైనా ఛేదించే (అన్‌లిమిటెడ్ రేంజ్) సత్తా ఉన్న ఆ క్షిపణి పేరు.. '9ఎం730 బురే వెస్నిక్'. ఈ క్షిపణిని లాంచ్ చేయడానికి సంప్రదాయ ఇంజిన్‌నే వాడతారు. అనంతరం అందులోని చిన్న అణు రియాక్టర్ ఉత్తేజితమై.. దానికి 'దాదాపు అనంత దూరం' ప్రయాణించే శక్తినిస్తుంది! దీని తుది పరీక్షను ఆదివారం విజయవంతంగా నిర్వహించినట్టు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారు. "ప్రపంచంలో మరెవరి వద్దా లేని అద్భుతమైన సృష్టి ఇది" అని ఆయన సగర్వంగా పేర్కొన్నారు. ఈ క్షిపణిని రష్యా సాయుధ దళాల అమ్ములపొదిలో చేర్చేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని సైనికాధికారులను ఆదేశించారు. పరీక్షల్లో భాగంగా అక్టోబరు 21న బూరెవెస్నిక్‌ను ప్రయోగించగా.. అది 15 గంటలపాటు 14 వేల కిలోమీటర్లకుపైగా దూరం ప్రయాణించిందని రష్యా మిలటరీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ వెలెరీ గెరాసిమోవ్ తెలిపారు. 14 వేల కిలోమీటర్లు దాని గరిష్ఠ పరిధి కాదని.. బూరెవెస్నిక్ సాంకేతిక సామర్థ్యాలు ఎంత గొప్పవంటే ప్రపంచంలో ఎంత దూరంలో, ఎంత సురక్షిత ప్రదేశంలో ఉన్న లక్ష్యాన్నైనా అది గురితప్పకుండా ఛేదించగలదని ఆయన వివరించారు. రష్యా వద్ద ఇప్పటివరకూ ఉన్న క్రూయిజ్ క్షిపణుల్లో అత్యధిక రేంజ్ కలిగినది.. కేహెచ్-102 క్రూయిజ్ మిస్సైల్. దాని పరిధి 4500 కిలోమీటర్లు అంటే.. బురేవెస్నిక్ సత్తా ఏమిటో అర్థం చేసుకోవచ్చు. 50 నుంచి 100 మీటర్ల ఎత్తులో ప్రయాణించే ఈ క్రూయిజ్ క్షిపణిని గుర్తించి, అడ్డుకోవడం అత్యంత అధునాతనమైన క్షిపణి నిరోధక రక్షణ వ్యవస్థలకు సైతం చాలా కష్టమని వివరించారు.

**పరీక్షల్లో ప్రమాదాలు..**

ఈ క్షిపణిని అభివృద్ధి చేసి, పరీక్షించే క్రమంలో రష్యన్ శాస్త్రవేత్తలకు పలు సాంకేతిక సవాళ్లు ఎదురయ్యాయి. 2016 నుంచి ఈ క్షిపణిని పదిసార్లకు పైగా పరీక్షించారు. 2019 ఆగస్టులో నెనోక్సా వద్ద నిర్వహించిన రికవరీ ఆపరేషన్ (అంటే క్షిపణి పరీక్ష అనంతరం దాని భాగాలను సేకరించే) సమయంలో పేలుడు సంభవించి ఏడుగురు శాస్త్రజ్ఞులు చనిపోయారు. సెవరోడ్విన్స్క్ ప్రాంతంలో రేడియేషన్ స్థాయిలు పెరిగాయి. ఆ తర్వాత 2021, 2022, 2023లో దీన్ని పలుమార్లు పరీక్షించారు. ఇప్పటికే రష్యా వద్ద ఉన్న పొసెయిడాన్ అణు టార్పెడోతో ఇది కూడా కలిస్తే.. ఆ దేశ సెకండ్ స్ట్రైక్ క్యాపబిలిటీస్ పెరుగుతాయని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. రష్యా భూభాగంలోని ఏ బేస్ నుంచి ప్రయోగించినా అది అమెరికాలోని ఏ లక్ష్యాన్నైనా చేరుకోగలదని 'ద ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ (ఐఐఎస్ఎస్)' తెలిపింది.



**అజేయమైన ఆయుధం**

అణు ఇంధనంతో నడిచే శక్తి, వార్‌హెడ్ సామర్థ్యాలను కలిగిన ఈ క్షిపణి గురించి పుతిన్ 2018లోనే ప్రపంచానికి తొలిసారి తెలియజేశారు. బూరెవెస్నిక్‌ను ఆయన అజేయమైన ఆయుధంగా అభివర్ణించారు.



# రోహిత్‌కు ఇంపాక్ట్ ప్లేయర్ అవార్డ్

ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్ ముగిసింది. ఆతిథ్య జట్టు ఆస్ట్రేలియా 2-1 తేడాతో సిరీస్‌ను సొంతం చేసుకుంది. అయినప్పటికీ భారత స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తిరిగి ఫామ్‌లోకి రావడం అభిమానులకు సంతోషం కలిగించే విషయమే. రోహిత్ శర్మ తొలి వన్డేలో నిరాశపరిచినా.. తర్వాత హాఫ్ సెంచరీ, సెంచరీ సాధించాడు. మరోవైపు విరాట్ కోహ్లీ తొలి రెండు మ్యాచ్‌ల్లో డకౌట్ అయినా.. మూడో వన్డేలో అర్ధ శతకం నమోదు చేశాడు. ఈ క్రమంలో భారత డ్రెస్సింగ్ రూమ్ 'ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డును మేనేజ్‌మెంట్ ప్రకటించింది. మాజీ కెప్టెన్, ఓపెనర్ రోహిత్ శర్మనే ఈ అవార్డు వరించింది. మూడో వన్డేలో సెంచరీ చేసిన అతడికే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు కూడా వచ్చాయి.

ఈ సందర్భంగా రోహిత్‌పై ప్రధాన కోచ్ గంభీర్ ప్రశంసల వర్షం కురిపించాడు. దీనికి సంబంధించిన వీడియో బీసీసీఐ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసింది. 'శుభ్‌మన్ గిల్‌తో కలిసి తొలి వికెట్‌కు రోహిత్ నిర్మించిన భాగస్వామ్యం అత్యంత కీలకమైంది. ఆ తర్వాత విరాట్-రోహిత్ అద్భుతమైన బ్యాటింగ్ చేశారు. రోహిత్ సెంచరీతో మెరిశాడు. చివరి వరకు క్రీజ్‌లో ఉండి మ్యాచ్‌ను ముగించడం పెద్ద విషయం. ఛేజింగ్‌లో మనమెంత దూకుడుగా ఉంటామో మరోసారి చూపించాం. ఇక ఈ మ్యాచ్‌లో మన బౌలింగ్ కూడా బాగుంది. ఆసీస్ తొలి 10 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 63 పరుగులు చేసింది. కానీ సరైన సమయంలో విజృంభించిన మన బౌలర్లు ఆసీస్‌ను కట్టడి చేశారు. హర్షిత్ రాణాను ప్రత్యేకంగా అభినందించాలి. మంచి స్పెల్ వేసి బ్యాటర్లకు చుక్కలు చూపించాడు. ముున్ముందు ఇలాగే కొనసాగాలని సూచిస్తున్నా. నిరంతరం శ్రమిస్తూ న్యాయ్యమైన బౌలింగ్ వేయాలని గంభీర్ అన్నాడు.

కాగా 'ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డును కండీషనింగ్ కోచ్ ఆడ్రియన్ లె రౌక్స్ చేతులమీదుగా రోహిత్ శర్మ అందుకొన్నాడు.

**నా కెరీర్లో ఇదే తొలిసారి: రోహిత్**

తాను ఆడటం ప్రారంభించినప్పటి నుంచి ఎప్పుడూ కూడా నాలుగైదు నెలలు ఓ సిరీస్ కోసం సన్నద్ధం కాలేదని, తొలిసారి ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ కోసమే అలా చేశానని రోహిత్ అన్నాడు. ఈ సిరీస్‌ను సరిగ్గా వినియోగించుకోవాలని భావించా. నా శైలిలోనే ఆడాలని నిర్ణయించుకున్నా. మిగిలిన కెరీర్లో జట్టు కోసం ఏం చేయగలనో ఆలోచించా. అలా చేయాలంటే ముందు నేను బాగా సన్నద్ధం కావాలి. దానికోసం సమయం తీసుకున్నా. ఆ ఫలితం ఇప్పుడీ సిరీస్‌లో కనిపించింది. ఆస్ట్రేలియాలో ఆడటం నాకెంతో ఇష్టం. విరాట్ కోహ్లితో కలిసి అద్భుతమైన భాగస్వామ్యం నిర్మించడం బాగుంది. శుభ్‌మన్ గిల్ ఔటైపోయాడు. శ్రేయస్‌కు గాయమైంది. అతడు బ్యాటింగ్ చేసే అవకాశాలు లేవని తెలుసు. దీంతో విరాట్, నేను వికెట్ ఇవ్వకుండా ముగించాలని భావించాం. ఆస్ట్రేలియా ప్రజల అభిమానం అద్భుతం. మా ఆటను చూసేందుకు పెద్ద సంఖ్యలో మైదానాలకు వచ్చారు" అని బీసీసీఐ వెబ్‌సైట్‌లో రోహిత్ తెలిపాడు.

# వరల్డ్‌కప్‌లో మిగతా మ్యాచ్‌లకు ప్రతీక దూరం



మహిళల వన్డే ప్రపంచకప్ లో భాగంగా బంగ్లాదేశ్‌తో ఆదివారం జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ గాయపడ్డ టీమ్ ఇండియా బ్యాటర్ ప్రతీక రావల్ ఈ టోర్నమెంట్‌లో మిగతా మ్యాచ్‌లకు దూరమైనట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయాన్ని బీసీసీఐ అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. బౌండరీ రోప్స్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న ప్రతీక బంతిని ఆపే క్రమంలో వర్షం కారణంగా ఔట్‌ఫీల్డ్ తడిగా ఉండటంతో జారిపడింది. దీంతో ఆమె కాలికి గాయమైంది. గాయపడిన అనంతరం ప్రతీక నొప్పితో విలవిల్లాడింది. టీమ్ సపోర్టింగ్ స్టాఫ్ సాయంతో ఆమె మైదానాన్ని వీడింది. సెమీ ఫైనల్‌కు ముందు ఇది భారత మహిళల జట్టుకు పెద్ద ఎదురు దెబ్బే అని చెప్పాలి. ఈ నెల 30న ఆస్ట్రేలియాతో సెమీ ఫైనల్‌లో టీమిండియా, తలపడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌కు ప్రతీక అందుబాటులో ఉండే అవకాశాలు కనిపించడం లేదు. ఒక వేళ టీమిండియా ఫైనల్‌కు చేరుకున్నా.. ఆమె ఆడేది అనుమానమే!

ఈ వరల్డ్ కప్ లో ప్రతీక రావల్ ఇప్పటి వరకు బ్యాటింగ్‌తో చక్కగా రాణించింది. న్యూజిలాండ్‌తో జరిగిన గత మ్యాచ్‌లో ఆమె సెంచరీ కూడా సాధించింది. అలాగే ఒక క్యాలెండర్ ఇయర్ లో 1000 పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా నిలిచింది. ఇలాఉంటే వికెట్ కీపర్ రిచాఘోష్ కూడా గాయంతో బాధపడుతోంది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆమె చేతి వేలికి గాయమైంది. దీంతో ఆమె బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆడలేదు. ఆమె స్థానంలో ఉమా ఛెత్రీ.. వికెట్ కీపర్‌గా వ్యవహరించింది. అయితే సెమీఫైనల్లో రిచాఘోష్ ఆడే విషయంలో ఇంకా స్పష్టత రాలేదు.

# రోహిత్, కోహ్లి వన్డే వరల్డ్‌కప్‌లో ఆడటం ఖాయం



సీనియర్లు ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ.. 2027 ప్రపంచ కప్‌లో ఆడుతారా.. లేదా అని సందేహాలు అభిమానులను కలవరపరుస్తున్న సమయంలో దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ ఈ అంశంపై స్పందించాడు. చక్కటి ఫిట్‌నెస్, ఫామ్‌తో ఉన్న వీరిద్దరూ ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో అద్భుత ప్రదర్శన చేసి విమర్శకుల నోర్లు మూయించారు. రోహిత్ శర్మ తొలి వన్డేలో నిరాశపరిచినా.. తర్వాతి రెండు మ్యాచ్‌ల్లో హాఫ్ సెంచరీ, సెంచరీతో అదరగొట్టాడు. మరోవైపు విరాట్ కోహ్లీ తొలి రెండు మ్యాచ్‌ల్లో డకౌట్‌గా వెనుదిరిగినా.. మూడో వన్డేలో హాఫ్ సెంచరీ చేసి మెరిశాడు.

ఈ నేపథ్యంలో సునీల్ గవాస్కర్ స్పందిస్తూ.. 'రోహిత్, విరాట్ వన్డే సిరీస్‌కు అందుబాటులో ఉన్నారని తెలియగానే 2027 ప్రపంచ కప్ కోసం వారు ఉండాలనుకుంటున్నారనేది స్పష్టమైందన్నాడు. వాళ్లు ఫామ్‌లో ఉన్నా లేకపోయినా.. పరుగులు చేసినా చేయకపోయినా.. వారి సామర్థ్యం, అనుభవాన్ని బట్టి వరల్డ్ కప్ తుది జట్టులో రో-కో కచ్చితంగా ఉంటారు. ఇప్పుడు మూడో వన్డేలో వారి ప్రదర్శన చూసిన తర్వాత వారి పేర్లను నేరుగా తుది జట్టులో రాసుకోవచ్చు అని గావస్కర్ వ్యాఖ్యానించాడు. గత వారం వన్డే సిరీస్‌లో వరుసగా రెండు డకౌట్ల తర్వాత విరాట్ కోహ్లీ అజేయంగా 74 పరుగులు చేశాడు. రోహిత్ శర్మ అద్భుతమైన శతకంతో సిరీస్‌ను ముగించాడు. వారి ప్రదర్శన, ఆధిపత్యం ఒక కష్టమైన లక్ష్యాన్ని సులభమైన ముగింపుగా మార్చాయి. దీంతో 2027 ప్రపంచ కప్‌లో వారి ఆడుతారు అనే విషయానికి బలం చేకూర్చింది.

# ఐసీయూలో శ్రేయస్



సిడ్నీ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో మ్యాచ్లో ఫీల్డింగ్ చేస్తుండగా భారత ఆటగాడు శ్రేయస్ అయ్యర్ గాయపడ్డాడు. క్యాచ్ అందుకొనే క్రమంలో బలంగా నేలను తాకాడు. దీంతో అతడి ప్లీహానికి తీవ్ర గాయమైంది. వెంటనే మైదానం వీడిన అతడిని బీసీసీఐ వైద్యబృందం ఆసుపత్రికి తరలించింది. అయితే, తాజాగా అతడిని ఐసీయూలో చేర్చినట్లు వార్తలు వస్తున్నాయి. అంతర్గతంగా రక్తస్రావం కావడంతోనే మేనేజ్మెంట్ ఈ నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. శ్రేయస్ అయ్యర్ ప్లీహానికి గాయమైంది. అతడి పరిస్థితిపై వైద్యబృందం టెస్టులు చేయించింది. ఆ రిపోర్టులు వచ్చాయి. అంతర్గతంగా రక్తస్రావం జరిగినట్లు పరీక్షల్లో తేలింది. దీంతో వెంటనే అతడిని ఐసీయూలో చేర్చాం. కనీసం రెండు రోజుల నుంచి ఏడు రోజులపాటు అతడు అబ్జర్వేషన్లో ఉంటాడు. బ్లీడింగ్ ఆగిపోవడం, ఇన్ఫెక్షన్ కాకుండా ఉంటే అప్పుడు తదుపరి చర్యలు తీసుకుంటాం. టీమ్ వైద్యుడు, ఫిజియో ఎలాంటి రిస్క్ తీసుకోకుండా శ్రేయస్‌ను ఆసుపత్రిలో చేర్చారు. లేకపోతే ప్రాణాల మీదకు వచ్చి ఉండొచ్చు. ప్రస్తుతం అతడి పరిస్థితి కాస్త నిలకడగానే ఉంది. శ్రేయస్ దృఢమైన వ్యక్తి. తప్పకుండా త్వరలోనే కోలుకుని తిరిగి వస్తాడని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. ఎడమ పక్కటెముకల వద్ద ప్లీహానికి తీవ్ర గాయం కావడంతో అతడిని ఆసుపత్రిలో చేర్చినట్లు బీసీసీఐ పేర్కొంది. మరోవైపు తమ కుమారుడిని చూసేందుకు ఆస్ట్రేలియా వీసాలు మంజూరు చేయాలని ఇప్పటికే శ్రేయస్ అయ్యర్ కుటుంబం కోరినట్లు తెలుస్తోంది.



# భారత్‌తో టెస్ట్ సిరీస్‌కు.. దక్షిణాఫ్రికా జట్టు ఇదే

*నవంబర్ నెలలో దక్షిణాఫ్రికా జట్టు భారత పర్యటనకు రాబోతోంది. ఈ పర్యటనలో దక్షిణాఫ్రికా జట్టు టీమిండియాతో రెండు టెస్ట్‌లు, మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడబోతోంది. ఈ నేపథ్యంలో రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం 15 మందితో కూడిన జట్టును దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు తాజాగా ప్రకటించింది. గాయం కారణంగా ఇటీవలి పాకిస్థాన్ సిరీస్‌కు దూరంగా ఉన్న రెగ్యులర్ కెప్టెన్ తెంబా బవుమా తిరిగి వచ్చాడు. భారత్‌తో టెస్ట్ సిరీస్‌లో దక్షిణాఫ్రికా జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. పాక్ సిరీస్‌లో ఆడిన చాలా మంది ఆటగాళ్లు టీమిండియాతో జరిగే టెస్ట్ మ్యాచ్‌ల్లో కూడా ఆడబోతున్నారు.*

*దక్షిణాఫ్రికా టెస్ట్ జట్టు: తెంబా బవుమా (కెప్టెన్), కార్బిన్ బాష్, డెవిల్డ్ బ్రెవిస్, టోని డి జోర్జి, జుబేర్ హంజా, సైమన్ హార్మర్, మార్కో యెన్సెన్, కేశవ్ మహరాజ్, ఐడెన్ మార్క్రమ్, వియాన్ ముల్డర్, సెనురన్ ముత్తుస్వామి, కగిసో రబాడా, ర్యాన్ రికెల్టన్, ట్రిస్టన్ స్టబ్స్, కైల్ వెరినె.*

*దక్షిణాఫ్రికా టెస్టు జట్టు: తెంబా బావుమా (కెప్టెన్), కార్బిన్ బాష్, డెవాల్డ్ బ్రెవిస్, టోనీ డి జోర్జి, జుబేర్ హంజా, సైమన్ హర్మర్, మార్కో యాన్సెన్, కేశవ్ మహరాజ్, ఐడెన్ మార్క్రమ్, వియాన్ ముల్డర్, సెనురన్ ముత్తుసామి, కగిసో రబాడ, ర్యాన్ రికెల్టన్, ట్రిస్టన్ స్టబ్స్, కైల్ వెరిసె.*

***సౌతాఫ్రికా జట్టు భారత్ టూర్ ఇలా..***

***రెండు టెస్టుల సిరీస్***

*తొలి టెస్టు - నవంబర్ 14-18 (కోల్‌కతా), రెండో టెస్టు - నవంబర్ 22-26 (గువాహటి)*

***మూడు వన్డేల సిరీస్***

*తొలి వన్డే - నవంబర్ 30 (రాంచీ), రెండో వన్డే - డిసెంబర్ 3 (రాయ్‌పూర్), మూడో వన్డే - డిసెంబర్ 6 (విశాఖపట్నం)*

***ఐదు టీ20ల సిరీస్***

*తొలి టీ20 డిసెంబర్ 9 (కటక్), రెండో టీ20 - డిసెంబర్ 11 (ముల్లాన్పూర్), మూడో టీ20 - డిసెంబర్ 14 (ధర్మశాల), నాలుగో టీ20 - డిసెంబర్ 17 (లక్నో), ఐదో టీ20 - డిసెంబర్ 19 (అహ్మదాబాద్)*

# ఓటీటీలోకి కాంతార - చాప్టర్ 1

జాతీయ ఉత్తమ నటుడు రిషబ్ శెట్టి నటించిన తాజా చిత్రం 'కాంతార' బాక్సాఫీసు వద్ద ఘన విజయాన్ని అందుకుంది. ఇప్పుడు 'కాంతార చాప్టర్ 1' ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. ఈ నెల 31 నుంచి 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో ఈ మూవీ స్ట్రీమింగ్ కానుంది. సోషల్ మీడియా వేదికగా సదరు సంస్థ అధికారికంగా సోమవారం ప్రకటించింది.

'కాంతార'కు ప్రీక్వెల్‌గా తెరకెక్కి దానిని మించి విజయాన్ని సాధించింది 'కాంతార చాప్టర్ 1. దర్శకుడిగా, నటుడిగా రిషబ్ శెట్టి మరోసారి సత్తా చాటారు. రుక్మిణీ వసంత్, గుల్షన్ దేవయ్య, తదితరులు ఈ ప్రీక్వెల్లో కొత్తగా కనిపించారు. ఈ నెల 2న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా రూ.800 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టడం విశేషం. ఇప్పటి వరకూ అత్యధిక వసూలు చేసిన భారతీయ సినిమాల జాబితాలో 13వ స్థానంలో నిలిచింది. అంతర్జాతీయ ప్రేక్షకులే లక్ష్యంగా ఈ నెల 31న ఇంగ్లీష్లో రిలీజ్ కానుంది.



### వెయ్యి కోట్ల క్లబ్‌లో..

వెయ్యి కోట్ల క్లబ్‌లో చేరడానికి తహతహలాడుతోంది. ఇంతవరకూ 800 కోట్లకు పైగా గ్రాస ను ఈ సినిమా వసూలు చేసింది. త్వరలో ఇంగ్లీష్ వర్షన్ కూడా రిలీజ్ కానుండటంతో ఖచ్చితంగా ఇది వెయ్యి కోట్ల గ్రాస్ వసూలు చేస్తుందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. మరో విశేషం ఏమంటే... హిందీలో తాజాగా 'కాంతార: చాప్టర్ 1' రూ. 200 కోట్ల గ్రాస్‌ను దాటేసింది. దాంతో ఈ సినిమా నెక్స్ట్ టార్గెట్ 'ట్రిపుల్ ఆర్' మూవీ అని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు.

ప్రముఖ దర్శకుడు రాజమౌళి... ఎన్టీఆర్, రామ్ చరణ్‌తో తెరకెక్కించిన 'ట్రిపుల్ ఆర్' మూవీ అప్పట్లో ఘన విజయాన్ని సాధించింది. ఈ సినిమా హిందీ వర్షన్ రూ. 277 కోట్ల గ్రాస్ ను వసూలు చేసింది. అలానే దీనిపైన స్థానంలో ప్రభాస్ నటించిన 'కల్కి 2898 ఎ.డి.' ఉంది. ఈ సినిమా హిందీ వర్షన్ రూ. 295 కోట్లు వసూలు చేసింది. అయితే విడుదలైన మొదటి రోజు నుండే పాజిటివ్ టాక్ తో సాగిపోతున్న 'కాంతార: చాప్టర్ 1' సినిమా టాప్ టెన్ హిందీ డబ్బింగ్ మూవీస్ జాబితాలో ఉన్న 'బాహుబలి': ది బిగినింగ్, 'సాహో', 'సలార్', '2.0' సినిమాలను అధిగమించి ప్రస్తుతం ఆరవ స్థానంలో ఉంది. రేపు ఫుల్ రన్‌లో ఈ సినిమా 'ట్రిపుల్ ఆర్'ను, 'కల్కి'ని క్రాస్ చేసి ముందుకు వెళ్ళినా... దీని ముందు మరో మూడు సినిమాలు ఉంటాయి. బాలీవుడ్ డబ్బింగ్ మూవీస్ లో అగ్రస్థానంలో 'పుష్ప -2' రూ. 836 కోట్లు, 'బాహుబలి 2: ది కన్ క్లూజన్ రూ. 511 కోట్లు, కె.జీ.ఎఫ్. చాప్టర్ 2: రూ. 434.62 కోట్లు వసూలు చేశాయి. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న 'కాంతార: చాప్టర్ 1'తో ఉత్తరాది ప్రేక్షకులు బాగానే కనెక్ట్ అయ్యారు. అందుకే అతి సునాయాసంగా ఈ సినిమా అక్కడ 200కోట్ల మార్క్‌ను దాటేసింది. అన్ని అనుకున్నట్టు జరిగితే... 'కాంతార: చాప్టర్ 1' టాప్ ఫైవ్‌లో చోటు దక్కించుకోవడం పెద్ద కష్టమేమీ కాదు.

# ట్రెండింగ్‌లో టాప్ వన్



మెగాస్టార్ చిరంజీవి 'మీసాల పిల్ల' పాట యూట్యూబ్‌లో ట్రెండింగ్ లో టాప్ ప్లేస్‌లో ఉంది. చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మిస్తున్న ఈ చిత్రం సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకురానుంది. ఇటీవల ఈ సినిమా నుంచి 'మీసాల పిల్ల' పాటను విడుదల చేశారు. భీమ్స్ సంగీతంలో ఈ పాటను ఉదిత్ నారాయణ్, శ్వేతా మోహన్ ఆలపించారు. చాలాకాలం తర్వాత చిరు కోసం ఉదిత్ పాడిన పాట ఇది. ఇప్పుడు ఈ సాంగ్ ఓ రికార్డును సృష్టించింది. విడుదలైన నాటి నుంచి ఇప్పటిదాకా యూట్యూబ్‌లో ట్రెండింగ్‌లో ఉన్నట్లు చిత్రబృందం ఓ పోస్టర్‌తో వెల్లడించింది.

13 రోజుల నుంచి యూట్యూబ్‌లో ట్రెండింగ్‌లో టాప్ వన్‌లో ఉన్నట్లు, 36 మిలియన్ల వ్యూస్ వచ్చినట్లు ప్రకటించింది. భార్యభర్తల మధ్య అలకలు, చిన్నచిన్న అల్లర్ల నేపథ్యంలో సాగే ఈ పాట ఈ సీజన్‌లోనే బిగ్గెస్ట్ హిట్ అని నిర్మాణ సంస్థ ఎక్స్ వేదికగా తెలిపింది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజా షెడ్యూల్‌లో వెంకటేశ్ కూడా జాయిన్ అయ్యారు. చిరు, వెంకీలపై కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు.

# 'స్పిరిట్'లో అదే కీలకం




ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'స్పిరిట్' ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా 'వన్ బ్యాడ్ హ్యాబిట్' అంటూ విడుదల చేసిన గ్లింప్స్ సినిమాపై ఆసక్తిని పెంచడమే కాకుండా అంచనాలు అమాంతం పెంచేసింది. ఈ చిత్రంలో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా నటించనున్నారు. త్వరలోనే ఈ సినిమా సెట్స్ మీదకెళ్లనుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా గురించి ఓ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.

ఇందులో పోలీస్ కథతోపాటు మాఫియా బ్యాక్‌డ్రాప్ కూడా ఉందని తెలిసింది. సెకెండాఫ్‌లో ఇందుకు సంబంధించిన సీన్స్ ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేస్తాయని, ఆ ఎపిసోడ్ సినిమాను మలుపు తిప్పుతుందని అదే కథకు ప్రాణమని చిత్ర బృందం నుంచి సమాచారం. ఇందులో త్రిప్తి డిమ్రి, వివేక్ ఒబెరాయ్, ప్రకాశ్‌రాజ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఇటీవల విడుదల చేసిన వీడియోలో 'స్పిరిట్లో నటించే నటీనటులపై ఒక స్పష్టత వచ్చింది. ప్రభాస్, త్రిప్తి డిగ్రీలతో పాటు, వివేక్ ఒబెరాయ్, ప్రకాశ్‌రాజ్ కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రభాస్ శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. 'యానిమల్‌లో రణ్‌బీర్ పాత్ర తరహాలోనే ప్రభాస్ మరో రెండు కొత్త లుక్స్‌లో అలరించే అవకాశమున్నట్లు సమాచారం. ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

# యువ కథానాయకుడు సచిన్ ఆత్మహత్య




బాలీవుడ్ ఇండస్ట్రీలో విషాదం చోటు చేసుకుంది. యువ కథానాయకుడు సచిన్ చాంద్‌వడే (25) ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన జరిగి కొన్ని రోజులు కాగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మహారాష్ట్ర, ఉందిర్‌ఖేడ్‌లో తన ఇంట్లో ఈ నెల 23న సచిన్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు . అది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో.. తర్వాతి రోజు మరో ఆస్పత్రికి తరలించారు. అయినా ఫలితం దక్కలేదు. చికిత్స పొందుతూ ఈ నెల 24న మృతి చెందినట్టు తెలిసింది.

అయితే సచిన్ సూసైడ్‌కు కారణం ఏంటనేది తెలియాల్సి ఉంది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అయిన సచిన్.. నటనపై ఆసక్తితో చిత్ర పరిశ్రమలోకి వచ్చారు. 'జాంతారా 2' వెబ్‌సిరీస్‌తో గుర్తింపు తెచ్చుకున్నారు. సచిన్ ఆత్మహత్యకు పాల్పడటానికి రెండు రోజుల ముందు.. తన తాజా చిత్రం 'అసురవన్' పోస్టర్ ను సోషల్ మీడియాలో షేర్ చేశారు. స్నేహితులంతా సచిన్‌ను తలుచుకుంటూ చిన్నప్పటి నుంచి అతడి యాక్టివిటీస్, నటన పట్ల ఉన్న ప్రేమ గురించి చెబుతూ కన్నీరుమున్నీరు అవుతున్నారు.

# నేరుగా ఓటీటీలో 'చిరంజీవ'

రాజ్ తరుణ్ హీరోగా అదిరే అభి తెరకెక్కించిన సినిమా 'చిరంజీవ'. కుషిత హీరోయిన్. ఈ చిత్రం నేరుగా ఓటీటీ 'ఆహా'లో ఈ నవంబరు 7న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా చిత్ర బృందం ట్రైలర్‌ను సోమవారం విడుదల చేసింది. మైథలాజికల్ పాయింట్‌తో రూపొందిన ఈ సినిమాలో కామెడీకీ అధిక ప్రాధాన్యం ఉన్నట్టు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. అతీంద్రియ శక్తులు కలిగిన వ్యక్తిగా హీరోని చూపించారు.






# నవంబర్ 21న '12ఎ రైల్వే కాలనీ'

అల్లరి నరేష్ హీరోగా నాని కాసరగడ్డ దర్శకత్వంలో రానున్న చిత్రం '12ఎ రైల్వే కాలనీ'. 'పొలిమేర', 'పొలిమేర 2' రచయిత నుంచి ఈ సినిమా సిద్ధమవుతోంది. నరేష్ సరసన కామాక్షి భాస్కర్ల నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని చిత్రబృందం ప్రకటించింది. నవంబర్ 21న ఈ చిత్రం విడుదల కానున్నట్లు తెలుపుతూ ఓ వీడియోను పంచుకుంది.